ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-7-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 178 పేజీలు: 12 వెల: 6.50

పహల్గాం బాధితులకు 'సిందూర్'తో న్యాయం 9లో
బ్యాంకాక్‌లో కాల్పులు: ఆరుగురి మృతి

# సరికొత్త హంగులతో అమరావతి

## ఉత్తమ విధానాలతో భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తున్నాం


## సింగపూర్, ఎపి మధ్య సహకారం కొనసాగాలి

## 250 ఎకరాల్లో విస్తరించిన బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు పరిశీలించిన సిఎం చంద్రబాబు

## పర్యావరణ హితంగా నివాస సముదాయ నిర్మాణానికి ప్రశంసలు


కాలినడకన బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి:** రెండో రోజు సింగపూర్ పర్యటనలో భాగంగా క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సిఎం బృందం సందర్శించింది. ఎపిలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సిఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల >>2


సోమవారం సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న సిఎం చంద్రబాబు తదితరులు

# మాది పెట్టుబడుల ఫ్రెండ్లీ ప్రభుత్వం

## విశాఖ పెట్టుబడుల సదస్సుకు సింగపూర్ మంత్రికి ఆహ్వానం

## సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం భేటీ

## ఎపిలో హౌసింగ్, సబ్ సీ కేబుల్ రంగంలో పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్

**గుంటూరు,జులై 28,ప్రభాతవార్త ప్రతినిధి :** గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్‌లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవవనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీలాంగ్‌తో >>2



## ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా

# దివ్య దేశ్‌ముఖ్

### ఫిడే మహిళల వరల్డ్‌కప్-25లో 'గ్రాండ్ మాస్టర్' హంపి ఓటమి

### ఇది ఆరంభం మాత్రమే: దివ్య

**న్యూఢిల్లీ:** ఫిడే మహిళల వరల్డ్ కప్-2025, ఫైనల్‌లో భారత్‌కు చెందిన 19 ఏళ్ల అమ్మాయి దివ్య దేశ్‌ముఖ్ సంచలనం సృష్టించింది. తనకంటే సీనియర్, భారత్ గ్రాండ్ మాస్టర్ 38 ఏళ్ల కోనేరు హంపిని చిత్తుగా ఓడించింది. ఫిడే వరల్డ్ కప్ కైవసం చేసుకున్న తొలి భారతీయ మహిళగా రికార్డు నమోదు చేసింది. జార్జియాలోని బతూమీ వేదికగా సోమవారం >>2


సోమవారం హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్‌చే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ప్రధానన్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ 2లో

## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్


## విజయవాడ మెట్రోకు

# గ్రీన్ సిగ్నల్

### రూ.4150 కోట్లతో మెట్రో రైలు కార్పొరేషన్ టెండర్లు

### 30 నెలల్లో పూర్తి చేయాలని టెండర్ షరతు

**రాజంపేట,జూలై28 ప్రభాతవార్త:** ఎట్టకేలకు విజయవాడ మెట్రో రైలుకు గ్రీన్ సిగ్నల్ పడింది. ఎపి మెట్రో రైల్ కార్పొరేషన్ సోమవారం విజయవాడ మెట్రో నిర్మాణానికి అంతర్జాతీయ కాంపిటీటివ్ బిడ్డింగ్‌ను ఆహ్వానించింది. 4150 కోట్ల అంచనా వ్యయంతో ఇపిసి మోడల్లో మెట్రో రైల్ నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టనుంది.32 మెట్రో స్టేషన్లను నిర్మించనున్నారు. ఒకభూగర్భ మెట్రో స్టేషన్ కూడా ఈ పనుల్లో భాగంగా నిర్మిస్తారు. >>2


సోమవారం సింగపూర్‌లో ప్రతిష్టాత్మక టువాస్ పోర్టును సందర్శించిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తదితరులు

## సింగపూర్ మోడల్‌తో

# పోర్టుల అభివృద్ధి

### • పోర్టు ఆధారిత పరిశ్రమలూ కీలకమే • ఎఐ టెక్నాలజీని వినియోగిస్తున్న సింగపూర్ • టువాస్ పోర్టును సందర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ పర్యటనలో భాగంగా సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశం నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక టువాస్ పోర్టును సందర్శించారు. ఆసియాలోనే రెండో అతి పెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టుగా టువాస్ పోర్టును సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తోంది. రాష్ట్రంలో పెద్ద ఎత్తున తీర ప్రాంతం ఉందని.. తీర ప్రాంతం ఆధారంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీంట్లో భాగంగా రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తున్న అతిపెద్ద టువాస్ పోర్టును సిఎం బృందం సందర్శించి అధ్యయనం చేసింది. టువాస్ పోర్టు సందర్శనలో భాగంగా పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథార్టీ రీజనల్ సిఇఒ విన్సెంట్‌తో సిఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పోర్టు నిర్మాణం మొదలుకుని పోర్టు నిర్వహణ, కార్యాకలాపాలు వంటి >>2

# సరోగసీ కేంద్రాల పనితీరుపై నిఘా

### సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించిన మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంతానోత్పత్తి సేవలందిస్తున్న పలు కేంద్రాల(ఫెర్టిలిటీ సెంటర్స్) పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను అందించాలని వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కేంద్రంగా సంతానోత్పత్తి సేవలందిస్తున్న ఒక ఫర్టిలిటీ సెంటర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలువస్తున్న నేపథ్యంలో మంత్రి ఈ ఆదేశాలిచ్చారు. జిల్లా స్థాయిలో ఆసుపత్రుల స్థాపనకు డిఎమ్ హెచ్‌ఓలు (డిస్ట్రిక్ట్ హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్స్ అనుమతులు మంజూరు చేస్తారు) తదనంతరం నిర్వహణ నియమాల మేరకు పనిచేసే విషయాన్ని కూడా డిఎమ్‌హెచ్‌ఓలు పర్యవేక్షించి, నియమాలను ఉల్లంఘించే ఆసుపత్రులపై తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అధికారక సమాచారం మేరకు రాష్ట్రంలో పనిచేస్తున్న సంతానోత్పత్తి కేంద్రాల సంఖ్య , గూగుల్ ద్వారా వెదికినపుడు వచ్చిన ఫెర్టిలిటీ సెంటర్ల సంఖ్యలో వ్యత్యాసమున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో.. రాష్ట్రంలో డిఎమ్‌హెచ్‌ఓలు మొత్తం ఎన్ని కేంద్రాలకు అనుమతులిచ్చారు, అనుమతులు లేకుండా ఎన్ని పనిచేస్తున్నాయి, 202425లో ఆయా జిల్లాల్లో ఎన్ని కేంద్రాలను పరిశీలించారు, లైసెన్స్ లేకుండా పని చేస్తున్న కేంద్రాలు ఎన్ని తేలాయి, ఆయా ఫెర్టిలిటీ సెంటర్ల పనితీరుపై ఎన్ని ఫిర్యా >>2

# ఇంకా పనులు మొదలుకాని బనకచర్ల

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు పనులను ఎపి ప్రభుత్వం ఇంకా చేపట్టలేదు.ఈ విషయాన్ని రాజ్యసభలో కేంద్రం వెల్లడించింది. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ ప్రశ్నకు కేంద్ర జల్‌శక్తి శాఖ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చింది. సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ఎపి ప్రభుత్వం ప్రీఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర జలసంఘానికి అందించినట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టుపై తెలంగాణా ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ లేఖ రాసిందని చెప్పింది. ప్రాజెక్టుపై సంబంధిత అధికారులు పరివాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొంది. ఈ మేరకు రాజ్యసభలో జల్‌శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

## ఆగస్టు 10న సర్పంచ్ 12న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు

### ఖాళీగా ఉన్న స్థానాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,జూలై, 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3 ఎంపిటిసి, 2 జడ్పీటిసి, 2 సర్పంచ్ స్థానాల ఎన్నికలకు సోమవారం నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో రామకుప్పం, >>2

# ఆ ముగ్గురు 'ఎన్‌కౌంటర్'

## ఉగ్ర ముష్కరులను మట్టుబెట్టిన భద్రతా దళాలు

## దాడి సూత్రధారి సులేమాన్ షా కూడా మృతి



**న్యూఢిల్లీ, జూలై 28:** జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంవ్‌లో పర్యాటకులపై జరిగిన ముష్కరదాడికి ప్రతీకారంగా పాక్‌కు గుణపాఠం చెప్పేందుకు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులోచర్చజరుగుతున్న సమయంలోనే ఆదాడికి సూత్రదారులుగా భావిస్తున్న ముగ్గురు ఉగ్రవాదులను మన భద్రతా దళాలు మట్టుబెట్టాయి. విశ్వసనీయమైన సమాచారం అందుకున్న బలగాలు ఒక్కసారిగా భారీ సంఖ్యలో వారిని చుట్టుముట్టి అంతమొందించాయి. పహల్గాంవ్ దాడికి సూత్రధారిగా భావిస్తున్న సులేమాన్‌షా అలియాస్ మూసా ఈ ఎన్‌కౌంటర్‌లో హతం అయ్యాడు. శ్రీనగర్‌కు సమీపంలో దట్టమైన అటవీప్రాంతంలో ముగ్గురు పాకిస్తానీ ఉగ్రవాదులను మట్టుబెట్టారు.

వీరిలో ఇద్దరు పహల్గాం దాడిలోపాల్గొని 26 మంది అమాయక పర్యాటకులను కాల్చివేసినసంఘటలో పాల్గొన్నట్లు గుర్తించారు. సులేమాన్‌షా నిజానికి లష్కరే తాయిబా ఉగ్రవాదిగా ఉన్నాడు. ఏప్రిల్ 22న జరిగిన దాడికి ఆతడే సూత్రధారి అనికూడా అధికారులు నిర్ధారించారు. సోమవారంనాటి కీలక ఆపరేషన్‌కు మన అధికారులు ఆపరేషన్ మహాదేవ్ అని పేరుపెట్టారు. సులేమాన్‌తోపాటు మరో ఇద్దరిపేర్లను కూడా గుర్తించారు. అబూ హంజా, యాసిర్‌లుగా చెపుతున్నారు. యాసిర్‌కూడా పహల్గాంవ్‌దాడిలో పాల్గొన్న ఉగ్రవాదేనని సైన్యం ప్రకటించింది. సెక్యూరిటీ పరంగా ఆర్మీ, సిఆర్‌పిఎఫ్, జమ్ము కాశ్మీర్‌పోలీసులు సంయుక్తంగా ఈఆపరేషన్ నిర్వహించారు. సులేమాన్ గతంలో పాకిస్తాన్ ఆర్మీలో పనిచేసాడు. ఆసమయంలో హాషీమ్ మూసాగా పిలువబడేవాడు. పహల్గాంవ్‌లోని బైసారన్‌లోయలో జరిగిన ముష్కర దాడికి ఆతడుకూడా కీలకమే. వీరు ఒక్కొక్కరిపైనా జమ్ముకాశ్మీర్‌పోలీసులు రూ.20 లక్షల రివార్డు చొప్పున ప్రకటించారు. కాశ్మీర్‌లోని ఆర్మీచినార్‌కార్ప్స్ అధికారికంగా ఈఎన్‌కౌంటర్‌పై ప్రకటన చేసింది. లద్వాస్‌లో ఆపరేషన్ మహాదేవ్ కొనసాగించామని, ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లుతెలిపింది. చనిపోయిన ముగ్గురు కూడా >>2

# మన సైనిక సత్తాకు 'సిందూర్' నిదర్శనం

## లోక్‌సభ చర్చలో రక్షణమంత్రి రాజ్‌నాథ్

## 22 నిముషాల్లోనే ఆపరేషన్ పూర్తి

2లో


సోమవారం గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను రాజ్‌భవన్‌లో కలిసిన మాజీ సిఎం జగన్

# గవర్నర్‌తో జగన్ భేటీ

### సతీ సమేతంగా వెళ్లి అబ్దుల్ నజీర్‌ను పరామర్శించిన మాజీ సిఎం

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను మాజీ ముఖ్యమంత్రి జగన్ సతీసమేతంగా కలిసారు. ఇటీవల అస్వస్థతకుగురైన గవర్నర్‌ను జగన్,భారతీ పరామర్శించినట్లు సమాచారం.తాడేపల్లి నుంచి బయలుదేరి రాజ్‌భవన్‌కు మాజీ సిఎం జగన్, ఆయన సతీమణి చేరుకున్నారు. గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ వారిని మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. జగన్ గవర్నర్ అస్వస్థతకు గురైన అంశంపై పరామర్శించారు.ఆయన త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు.మరో పక్క ఇదే సందర్భంలో రాష్ట్రంలో లిక్కర్ కుంభకోణం పేరిట తమ నేతలు, తాము అధికారంలో ఉన్నప్పటి సమయంలో అధికారులపై కక్షసా >>2

# మరో 48గంటలు వర్ష సూచన

**విజయవాడ,జూలై 28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. సోమవారం పలు ప్రాంతాల్లో మేఘావృతమై సన్నపాటి జల్లులు పడ్డాయి. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృత్తి క్రమంగా తగ్గుముఖం పడుతుంది.ఎగవ నుంచి వరద నీరు వస్తున్నా, బ్యారేజీ కెనాల్స్‌కు నీరు వదులుతున్నారు,బ్యారేజీ గేట్లు కొంత మేరకు ఎత్తి ఉంచారు.ఇక రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో రాగల 48గంటల పాటు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.

మిగతా జిల్లాలో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మరోవైపు ధవళేశ్వరం వద్ద గోదావరి వరద నిలకడగా ఉందని ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 5.57 లక్షల క్యూసెక్కులు ఉందని తెలిపింది. గోదావరి, తుంగభద్ర, కృష్ణా నది వరద ప్రవాహం పూర్తి స్థాయిలో వరద తగ్గేవరకు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.



సోమవారం పార్లమెంటువద్ద డిఎంకె ఎంపి తిరుచిశివ, ఎంఎన్‌ఎం ఎంపి కమల్ హాసన్‌తో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

# ఆ ముగ్గురు 'ఎన్‌కౌంటర్'

>> అత్యంత కీలకమైన కమాండర్ల హోదాలో ఉన్నవారేనని భావిస్తున్నారు. నిఘా వేగుల సమాచారం పరిసరాల్లోని నివాసితులు, గొర్రెల కాపరుల నుంచి సమాచారం సేకరిస్తున్న సైన్యం నెలరోజుల ముందునుంచే గట్టిప్రణాళికతో నడుస్తోంది. హర్వాన్‌లోని ముల్నార్‌ప్రాంతంలో ఈ ఆపరేషన్‌ను ముందుప్రారంభించింది. ఆ తర్వాత ఉగ్రవాదులున్న ప్రాంతాలకు వెళ్లింది. ఆపరేషన్ మహదేవ్‌లో సైన్యం ఉగ్రవాదులు ముగ్గురు గొయ్యిని తవ్వి వాటిపై షామియానాను వేసుకుని అక్కడినుంచే కార్యకలాపాలు సాగిస్తున్నారు. దట్టమైన అటవీప్రాంతంలో ఈ టెంట్ శిబిరాన్ని గుర్తించిన పోలీసులు వెంటనే ఆప్రాంతాన్ని చుట్టుముట్టడంతో ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించారు. శిబిరంలో ఎకె47 రైఫిళ్లు, 17 రైఫిల్ గ్రేనేడ్లు, ఇతర ఆయుధాలు, ఆయుధ సామగ్రిని అక్కడినుంచి స్వాధీనంచేసుకుఆన్నరు. జమ్ముకాశ్మీర్‌లో ఈ ఉగ్రవాదులు భారీ పేలుళ్లకే పథకరచన చేసినట్లు జాయింట్ ఆపరేషన్ అధికారులు పేర్కొంటున్నారు. శ్రీనగర్ సమీపంలోని హర్వాన్, దాచిగమ్ అటవీప్రాంతాల్లో జరిపిన గాలింపు చర్యలతోనే ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించడంతో సైన్యం ఎదురుకాల్పులు జరిపింది. హర్వాన్‌లో ఇప్పటికీ ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని కాశ్మీర్ ఐజిపి వికె బిర్ది చెప్పారు. పహల్గాం దాడికి నిరసనగా ఆపరేషన్ సింధూర్‌పేరిట రక్షణమంత్రిత్వశాఖ మెరుపుదాడులు నిర్వహించి పాక్ ఉగ్రస్థావరాలన్నింటినీ ధ్వంసంచేసిన సంగతి తెలిసిందే. మొత్తం మౌలిక వనరులపై దెబ్బకొట్టి తన సత్తానుచూపించింది.



సోమవారం సింగపూర్‌లో స్పోర్ట్స్ స్కూల్‌లో అధికారులతో సిఎం చంద్రబాబు భేటీ అయిన దృశ్యం

# మెట్రోకు గ్రీన్ సిగ్నల్

>> గన్నవరం నుంచి నెహ్రూ బస్ స్టేషన్‌వరకు ఒక కారిడార్‌గా నిర్మిస్తారు. నెహ్రూ బస్ స్టేషన్ నుంచి పెనమలూరు వరకు మరో కారిడార్‌గా నిర్మిస్తారు. డబుల్ డెక్కర్ నాలుగు వరసల ఫ్లైఓవర్ నిర్మాణంకూడా మెట్రో రైలు నిర్మాణంలో భాగంగా చేపడతారు. ఫస్ట్ పేజ్ కింద ఈ నిర్మాణం పనులను చేపడుతున్నట్లు టెండర్లలో ఎపి మెట్రో రైల్ కార్పొరేషన్ వెల్లడించింది. మొత్తం ప్రాజెక్టును 30 నెలల్లో పూర్తి చేయాలని టెండర్ షరతు విధించింది. 24 నెలల లోపే డబల్ డెక్కర్ నాలుగు వరసల ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు ఎపి మెట్రో రైల్ కార్పొరేషన్ సోమవారం టెండర్లను ఆహ్వానించింది. ఆగస్టు 4 నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది.

# చెవిరెడ్డి బెయిల్ పిటిషన్ కొట్టివేసిన ఎసిబి కోర్టు

## పరారీలో ఉన్న 12మందికి అరెస్ట్ వారెంట్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎంఎల్‌ఎకు విజయవాడ ఎసిబి కోర్టులోచుక్కెదురయింది. మద్యం కేసులో ఆయన వేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడలోని ఎసిబి కోర్టు కొట్టివేసింది. ఇక మద్యం ముడుపుల కేసులో పరారీలో ఉన్న నిందితులపై నాన్‌బెయిల్‌బుల్ అరెస్ట్ వారెంట్లు జారీ అయ్యాయి., పరారీలో ఉన్న 12 మంది అరెస్ట్‌కు వారెంట్ జారీ చేయాలని సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. విచారణ చేపట్టిన న్యాయస్దానం వారి అరెస్ట్ అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో అవినాష్‌రెడ్డి, పురుపోత్తం, అనిరుద్‌రెడ్డి, షేక్ సైఫ్, ఈశ్వర్, కిరణ్‌కుమార్‌రెడ్డి, బొల్లారం శివ, రాజీవ్ ప్రతాప్ సహా పలువురు నిందితులుగా ఉన్నారు.

# జడ్పీటిసి ఎన్నికలు

>> కారంపూడి, విడవలూరు ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి స్థానాలకు కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇక, ఇదే క్రమంలో కొండపూడి, కడియపులంక గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు కూడా జరుగుతాయి. జూలై 30 నుండి ఆగష్టు 1 వరకూ నామినేషన్ల స్వీకరణకు అనుమతిస్తారు. ఆగస్టు 12న ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు జరుగనుండగా, ఆగస్టు 14న ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల ఫలితాలు వస్తాయి. ఆగస్టు 10న సర్పంచ్ ఎన్నికలు .. ఉండగా, అదే రోజున ఫలితాలు విడుదల చేస్తారు.

# గవర్నర్‌తో జగన్ భేటీ

>> ధింపు చర్యలు, శాంతి భద్రతల క్షీణత తదితరంశాలపై జగన్ గవర్నర్ దగ్గర ప్రస్తావించినట్లు చెబుతున్నారు. జగన్ ఇంచుమించు గంటవరకు గవర్నర్‌తో సంభాషించి నట్లు సమాచారం. ఈ అంశంపై వైఎస్సార్సీ అధికారికంగా ప్రకటన చేయలేదు. జగన్ గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగానే కలిసారని, ఆయన ఎటువంటి రాజకీయ ప్రస్తావ నలు తీసుకుని వచ్చివుండరంటున్నారు.

# పనితీరుపై నిఘా

>> దులు వచ్చాయి, వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారు , ఎన్ని కేంద్రాలకు అనుమతులు నిరాకరించారు, నియమాలమేరకు ఈ ఫర్టిలిటీ సెంటర్లు పనిచేసేలా చూడటానికి ఏమి చేపట్టారు అనే అంశంపై సమగ్ర నివేదికను అందించాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు సోమవారం నాడు ఎన్‌టీఆర్‌జిల్లా డిఎమ్‌హెచ్ఒ విజయవాడలో పనిచేస్తున్న యూనివర్సల్ హెల్త్ కేర్ సెంటర్‌పై తమ బృందంతో కలిసి తనిఖీకి వెళ్లగా ఆ కేంద్రం మూసి ఉన్నట్లు డిఎమ్‌హెచ్ఓ డా. సుహాసిని మంత్రి కార్యాలయానికి తెలిపారు. అక్రమాల ఆరోపణలతో అరెస్ట్ అయిన డా.నమ్రత పేరిటనే యూనివర్సల్ ఫర్టిలిటి సెంటర్ మంజూరు అయిందని, తనిఖీ సమయానికి ఈసెంటర్ సిబ్బంది ఎవరు లేకుండా మూసి ఉండటం అనుమానాలకు దారి తీస్తోందని, ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపడతారని డిఎమ్‌హెచ్ఒ డా. సుహాసిని తెలిపారు.

# సాధారణసగటుకంటే 7% ఎక్కువ వర్షపాతం

## వాతావరణశాఖ అంచనా

**న్యూఢిల్లీ,జూలై 28:** దేశంలో రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి సాధారణం కంటే 7 శాతం ఎక్కువగా వర్షపాతం నమోదు అయినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. అయితే కొన్ని రాష్ట్రాల్లో ఎక్కువగా వర్షాలు పడితే, మరికొన్ని రాష్ట్రాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యిందని పేర్కొంది. రుతుపవనాలు మొదలైనప్పటి నుంచి దేశంలో 447.8 మి.మీ వర్షం కురిసిందని చెప్పింది. వాస్తవానికి మన దేశంలో సాధారణ వర్షపాతం 418.9 మి.మీ ఉంటుంది. రాజస్థాన్, లద్దాఖ్, నాగాలాండ్, మణిపూర్, సిక్కింలలో చాలా ఎక్కువగా వర్షాలు పడ్డాయి. సాధారణంగా రాజస్థాన్‌లో 220.4 మి.మీ వర్షపాతం ఉంటుంది. కానీ ఈసారి 92 శాతం అధికంగా 384.7 మి.మీ మేర వర్షపాతం నమోదు అయ్యింది.

సాధారణంగా తక్కువ వర్షపాతం నమోదయ్యే లద్ధాఖ్‌లో ఈసారి 10.7 మి.మీకి బదులుగా 30మి.మీ వర్షపాతం నమోదైంది. అంటే 181 శాతం ఎక్కువ ఇక్కడ వర్షాలు పడ్డాయి. నాగాలాండ్‌లో 514.5 మి.మీ, మణిపూర్‌లో 557.9 మి.మీ వర్షపాతం నమోదైంది. సాధారణంగానూ ఇక్కడ ఇదే రేంజ్‌లో వర్షం పడుతూ ఉంటుంది. అయితే సిక్కింలో 598.4 మి.మీ వర్షం పడింది. ఇది సాధారణం కంటే 78 శాతం ఎక్కువ. అధిక వర్షపాతం (2059 శాతం ఎక్కువగా) వర్షపాతం నమోదైన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మధ్యప్రదేశ్, గుజరాత్, దాద్రా నగర్ హవేలీ, దమన్ దీవులు, ఝార్ఖండ్, అసోంలు ఉన్నాయి. మధ్యప్రదేశ్‌లో 418.4 మి.మీలకు బదులుగా 645.8 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 54 శాతం ఎక్కువ. గుజరాత్‌లో 463.2 మి.మీ వర్షాలుపడ్డాయి. కేంద్రపాలిత ప్రాంతాలైన దాద్రా నగర్ హవేలీ, దమన్ దీవుల్లో 1153.8 మి.మీలకు బదులుగా 1466.1 మి.మీ వర్షం కురిసింది.

# మన సైనిక సత్తాకు 'సిందూర్' నిదర్శనం

**న్యూఢిల్లీ,జూలై 28:** భారత సైన్యం సత్తాకు ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరే షన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసంచేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టుబెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. 2025 మే 10వ తేదీని మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్ 400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకుపడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామంఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామనితెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసాటనికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

ఎలాంటి ఒత్తిడి లేదు, ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తనరాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. విమానాల కూల్చివేతపై ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రువిమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.

# సరికొత్త హంగులతో అమరావతి

>> పాటు సిఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఎపికి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సిఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ఉత్తమ విధానాలు అనుసరిస్తూ భవిష్యత్ నగరాన్ని తీర్చిదిద్దుతున్నట్టు చెప్పారు. అమరావతి కోసం సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు కూడా భాగస్వామి అవుతోందని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా సింగపూర్ ఎపి ప్రభుత్వాల మధ్య కొంత అంతరం వచ్చిందన్న అంశాన్ని సిఎం గుర్తు చేసుకున్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దడంతో పాటు.. ఉన్న గ్యాప్ ను తగ్గించేందుకు ప్రస్తుతం తాను సింగపూర్ వచ్చానని తెలిపారు. భవిష్యత్‌లోనూ సింగపూర్-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమవుతూ.. బిడదారి ఎస్టేటులో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టిన విధానాన్ని సింగపూర్ అధికా రులు చంద్రబాబుకు వివరించారు. చెట్లు తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా... ఇళ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ప్రకృతితో మమేకమయ్యేలా చేపట్టిన ఈ నిర్మాణాల వల్ల పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడంతో పాటు.. ఆహ్లాదాన్ని పంచే విధంగా నిర్మాణాలు చేపట్టామని ఆ దేశ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గృహ సముదాయాల నిర్మాణం ఖర్చు ఏ మేరకు ఉందనే అంశం పైనా చంద్రబాబు వారితో చర్చించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో అందుబాటు ధరల్లో ఉండేలా చూడడంతో పాటు.. నాణ్యమైన నివాస గృహాల నిర్మాణాల చేపట్టామని చంద్రబాబుకు సింగపూర్ అధికారులు చెప్పారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు తీర్చిదిద్దిన తీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. సింగపూర్ ప్రభుత్వం చేపట్టిన ఈ హౌసింగ్ ప్రాజెక్టు అన్ని వసతులతో పర్యావరణ హితంగా అద్భుతంగా నిర్మించారని చంద్రబాబు కితాబిచ్చారు. స్మశాన ప్రాంతాన్ని సుందరమైన పార్క్‌గా సింగపూర్ అర్బన్ రీడెవల్పమెంట్ అథారిటీ మార్చడం ఆకట్టుకుందని చంద్రబాబు అన్నారు.

బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు సందర్శన అనంతరం సింగపూర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ బోర్డు, సింగపూర్ అర్బన్ రీడెవలప్‌మెంట్ అథారిటీ, సింగపూర్ కార్పోరేషన్ ఎంటర్ ప్రైజ్ సహా ప్రపంచ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఎపిలో చేపట్టనున్న అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై ఈ భేటీలో చర్చించారు.

# దివ్య దేశ్‌ముఖ్

>> జరిగిన టై బ్రేకర్‌లో హంపి తొలుత నల్ల పావులతో ఆడగా, దివ్యతో కలిసి డ్రా చేసుకుంది. 15 నిముషాల పాటు సాగిన గేమ్‌లో 81 ఎత్తుల తర్వాత ఇద్దరూ ఎట్టకేలకు డ్రాకు అంగీకరించారు. అనంతరం 15 నిముషాల రెండో ర్యాపిడ్ మ్యాచ్‌లో హంపి తెల్ల పావులతో ఆడగా, దివ్య నల్ల పావులతో ఎత్తులు వేసింది.

అయితే ఈ టై బ్రేక్‌లో హంపి చేసిన తప్పిదాల ఫలితంగా దివ్య చాంపియన్‌గా అవతరించింది. టై బ్రేక్‌లలో 10 నిముషాల చొప్పున రెండు రాపిడ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. ప్రతీ కదలిక తర్వాత 10 సెకన్ల ఇంక్రిమెంట్ ఉంటుంది. స్కోరు సమంగా ఉంటే ప్రతీ కదలిక తర్వాత మూడు సెకన్ల ఇంక్రిమెంట్‌లతో రెండు, ఐదు నిముషాల మ్యాచ్‌లు ఆడతారు. టై కొనసాగితే ప్రతీ కదలిక తర్వాత రెండు సెకన్ల ఇంక్రిమెంట్‌లతో మూడు నిముషాల చొప్పున రెండు బ్లిట్జ్ మ్యాచ్‌లు ఆడాలి. ఈ గెలుపుతో దివ్య గ్రాండ్ మాస్టర్‌గా ప్రమోషన్ పొందడంతో పాటు, క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధించింది. హంపిపై గెలిచిన అనంతరం దివ్య తీవ్ర భావోద్వేగానికి లోనైంది. ,,ఇలా నేను గ్రాండ్ మాస్టర్ అవుతానని అసలు ఊహించ లేదు. ఈ విజయం నాకు ఎంతో విలువైనది. నా విధిరాతలో ఇది ఉంది. ఈ టోర్నమెంట్ ఆరంభానికి ముందు నాకు ఈ హోదా లేదు. ఇంకా నేను సాధించాల్సినవి చాలానే ఉన్నాయి. ఇది కేవలం ఆరంభం మాత్రమ్లే అంటూ దివ్య ఎమోషనల్ అయింది.

# పోర్టుల అభివృద్ధి

>> అంశాలపై టువాస్ పోర్టు అధికారులతో చంద్రబాబు బృందం చర్చించింది. పోర్టు కార్యకలాపాల నిర్వహణలో ఎఐ లాంటి సాంకేతిక అంశాలను ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశంపై ఆరా తీసిన చంద్రబాబు టువాస్ పోర్టులోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సుతో కూడిన ఆటోమేషన్ వ్యవస్థను పరిశీలించారు. అతిపెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది. ఎన్ని విడతల్లో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నారనే అంశాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా రూ. 1.70 లక్షల కోట్ల వ్యయంతో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నట్టు పోర్టు అథార్టీ సిఇఒ విన్సెంట్ చెప్పారు. నాలుగు విడతలుగా పోర్టును నిర్మించాలని తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్దం చేసిందని విన్సెంట్ చెప్పారు.

**ఎపి పోర్టులకు సింగపూర్ సాంకేతికత.**

ఎపిలో ప్రతి 50 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఓ పోర్టు నిర్మించాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుంటోంది. పోర్టుల నిర్మాణం మొదలుకుని ఆయా పోర్టుల్లో ఆపరేషన్స్, కార్గో హ్యాండ్లింగ్ తదితర అంశాల్లో ఆటోమేషన్, ఎఐ టెక్నాలజీని వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లతో ఏపీని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు టువాస్ పోర్టు అనుసరిస్తున్న విధానాలు ఎంత వరకు ఉపకరిస్తాయన్న అంశంపై సిఎం చంద్రబాబు, మంత్రులబృందం అధ్యయనంనిర్వహించింది. ఎపిలోని పోర్టుల ఆధునీకరణలో సింగపూర్ మోడల్‌ను అనుసరించే అంశాన్ని కూడా సిఎం, మంత్రుల బృందం అధ్యయనం చేసింది. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నారా లోకేష్, టిజి భరత్, ఎపి ప్రభుత్వ ఉన్నతాధికారులు పోర్టును సందర్శించారు.

## వారం - వర్జ్యం

29-07-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
పంచమి రా.12.49
ఉత్తరఫల్గుణి రా.7.31
వర్జ్యం : తె.4.45-6.31
దు.ఉ.8.23-9.15, 2) రా.11.51-12.43
శుభసమయం:ఉ.7.30-8.15, సా.6.45-7.15
రాహుకాలం – మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** కొత్త బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**మిథునం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ఆర్థిక పరిస్థితులు ఆశాజనకంగా వుంటాయి.

**కర్కాటకం :** నూతన వస్తు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**సింహం:**రాజకీయ, కళారంగాల వారికి అన్ని విధాలుగా అనుకూలమైన సమయం. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు సన్నిహితుల సాయంతో బయట పడతారు.

**తుల :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:**బాధ్యతలు పెరిగి ఉక్కిరి బిక్కిరి కాగలరు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**ధనుస్సు:** కాంట్రాక్టులు లాభిస్తాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. స్వల్పధనలాభం పొందుతారు.

**మకరం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:**రాజకీయ, కళా, వ్యవసాయ రంగాలలోని వారికి అన్ని విధాలా కలిసి వచ్చే సమయం. వాహనాల పట్ల జాగ్రత్త అవసరం.

**మీనం :** పనులు అనుకున్న విధంగా పూర్తికాగలవు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడలతోనూ పర్యాటకవాణిజ్య రంగాల్లో వృద్ధి సాధ్యమని.. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలకు అత్యధిక ప్రాధానత్య ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అత్యుత్తమ క్రీడాకారుల్ని తయారు చేయటంతో పాటు క్రీడా సదుపాయాలు, పెట్టుబడులను ఆకర్షించేలా ఎపి స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చామని ముఖ్యమం అన్నారు. సోమవారం సింగపూర్ పర్యటనలో రెండో రోజు ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్, మంత్రులు, అధికారులతో కలిసి సింగపూర్ స్పోర్ట్స్ స్కూలును ముఖ్యమంత్రి సందర్శించారు. అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేయటంతో పాటు వినోదం, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రాలుగా స్పోర్ట్స్ స్కూళ్లు ఉండాలని సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓంగ్ కిమ్ సూన్‌తో ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలన్న సంకల్పంతో పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఎపీలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న క్రీడా రిజర్వేషన్లను 2 నుంచి 3శాతానికి పెంచామని, అలాగే ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్, నేషనల్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచామన్నారు. ఒలంపిక్స్‌లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు, రజతం సాధిస్తే రూ.5 కోట్లు, కాంస్య పతకం పొందిన వారికి రూ.3 కోట్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఒలింపిక్, ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించిన వారికి గ్రూప్1 ఉద్యోగాలు ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించేలా అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తామని వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ తరహాలోనే కడప, విజయవాడ, విజయనగరంలో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు.

**12వ యేట నుంచే క్రీడల్లో శిక్షణ..**

ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా సింగపూర్‌ని తీర్చిదిద్దేందుకు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ప్రయత్నిస్తున్నట్టు ఆ సంస్థ ప్రిన్సిపల్ ఓంగ్ కిమ్ సూన్ సిఎం చంద్రబాబుకు వివరించారు. సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ లో హైపెర్ఫార్మన్స్ స్పోర్ట్స్ సిస్టంను అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఇందుకు ఉన్నత ప్రమాణాలు, అత్యున్నత పనితీరు కలిగిన వ్యవస్థలను రూపొందించుకున్నామని అన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ ఇచ్చేలా నిబంధనలు రూపొందించామని చెప్పారు. విద్యార్థులకు 12 ఏళ్లు వచ్చిన తర్వాతే అడ్మిషన్లు ఇచ్చి క్రీడల్లో తర్ఫీదు ఇస్తున్నట్టు.. అలాగే జాతీయ క్రీడా అసోసియేషన్లు, అకాడమీలతో స్పోర్ట్స్ స్కూల్‌ని అనుసంధానించామని ఓంగ్ కిమ్ సూన్ సీఎం చంద్రబాబుకు తెలిపారు.

# హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్

**విజయవాడ, జులై 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. మద్రాసు హైకోర్టు నుండి బదిలీపై రాష్ట్ర హైకోర్టుకు వచ్చిన ఆయనచే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాధ్ రెడ్డి, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు, ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాది పెట్టుబడుల ఫ్రెండ్లీ ప్రభుత్వం

>> ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఎపిలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సిఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఎపికి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సిఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్‌పైఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్‌ను చూసే గతంలో హైదరాబాద్‌లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఎపిలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగాల్లో కలిసి పని చేసేందుకు సింగపూర్ ఆసక్తిఆంధ్రప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఎపితో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు.

# గిన్నిస్ రికార్డుల్లో మెగా పిటిఎం: మంత్రి లోకేష్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** గిన్నిస్ రికార్డుల్లో మెగా పీటీఎంకు స్థానం దక్కిందని మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్ తెలిపారు.53.4 లక్షల పేరెంట్స్, టీచర్స్ పాల్గొన్న అతిపెద్ద పీటీఎంగా రికార్డ్ సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పరోక్షంగా 1.5 కోట్ల మంది హాజరయినట్లు మంత్రి లోకేష్ తన కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. గిన్నిస్ రికార్డ్ సాధనలో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచంలోనే అతిపెద్ద పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించి గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పిందని, ఈ గిన్నిస్ రికార్డు ఉపాధ్యాయులకు అంకితం అని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం మెగా పీటీఎంలో 5.34 మిలియన్ల (53.4 లక్షలు) తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసి) సభ్యులు, ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న వారితో సహా మొత్తం 15.2 మిలియన్ల (1.5 కోట్లు) మంది అతిపెద్ద పేరెంట్‌టీచర్ మీటింగులో భాగమయ్యారు.

జాతీయ విద్యా విధానం ఐదవ వార్షికోత్సవం జూలై 29కి ఒక రోజు ముందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ గిన్నిస్ రికార్డు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రపంచ స్థాయిప్రమాణాలను తీసుకురావడానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ రికార్డు గొప్ప ప్రోత్సాహంగా నిలిచిందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు లీనిబితి శిగిలీని విజయవంతం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. ఈ అరుదైన రికార్డు సాధనలో భాగమైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విద్యా వికాసానికి, సమ్మిళిత విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం, విద్యాశాఖ చేస్తున్న కృషిని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించడం హర్షనీయమన్నారు. మెగా పిటిఎం నుండి సేకరించిన డేటాను నిశితంగా ఆడిట్ చేసిన తర్వాత ఈ రికార్డు అధికారికంగా గిన్నిస్ రికార్డు బృందం ధ్రువీకరించింది. ఇందులో మూడు ఫోటోగ్రాఫ్‌లు, ఒక వీడియో, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సంఖ్య మరియు ప్రతి పాల్గొన్న పాఠశాల నుండి ఇండిపెండెంట్ విట్నెస్ ద్వారా డేటాను ఎల్ఇఎపి యాప్ ద్వారా సేకరించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ నియమించిన 40 మందికి పైగా ఆడిటర్లు ఈ అవార్డును నిర్ధారించడానికి 61000 పాఠశాలల నుండి సేకరించిన డేటాను విశ్లేషించారు. అధికారిక గిన్నిస్ ప్రపంచ రికార్డు ధృవపత్రం ఆగస్టు రెండవ వారంలో అమరావతిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అందజేస్తారు.

## తిరుమల సమాచారం

# భక్తుల మధ్య భగవంతుని బ్రహ్మోత్సవాలు

### సెప్టెంబర్ 24నుండి అక్టోబర్ 2వరకు మాడవీధుల్లో వాహనసేవలు

### సెప్టెంబర్ 24న ముఖ్యమంత్రి పట్టువస్త్రాల సమర్పణ



**తిరుమల,జూలై 28 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల కార్యాచరణను తిరుమల తిరుపతి దేవస్థానం ఖరారు చేసింది. ఈ ఏడాది ఒక బ్రహ్మోత్సవం మాత్రమే నిర్వహిస్తారు. వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనపై అన్నమయ్యభవనంలో ఇప్పటికే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి అధ్యక్షతన ప్రాథమికసమీక్ష నిర్వహించారు. తిరుమలేశుని ఆలయంలో ఈ ఏడాది సెప్టెంబర్ 24వతేదీ నుంచి అక్టోబర్ 2వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారుచేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని బ్రహ్మోత్సవాలను వైభవంగా విజయవంతంగా నిర్వహించే ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ ఏడాది కూడా పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముందని, ఇందుకు అనుగుణంగా పటిష్టంగా ఏర్పాట్లుచేయాలని అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేయడం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు భక్తులు అశేషసంఖ్యలో విచ్చేసే అవకాశం ఉండటంతో విస్తృతంగా ఏర్పాట్లు చేపడతారు. సామాన్య భక్తులకు ఎక్కువగా దర్శన సమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. ప్రొటోకాల్ విఐపిలకు మాత్రమే బ్రేక్ దర్శనాలు మంజూరుచేస్తారు.

**సెప్టెంబర్ 24న సిఎం పట్టువస్త్రాలు:** ఈ ఏడాది సెప్టెంబర్లో మొదలయ్యే తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిరోజు సెప్టెంబర్ 24వతేదీన ధ్వజారోహణరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 24వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహనం, సెప్టెంబర్ 28 గరుడసేవ, 31న స్వర్ణరథం, 1వతేదీ రథోత్సవం, 2న చక్రస్నానం జరుగుతాయి. పోలీసులతో సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రత కల్పించేలా చూడనున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో మాడవీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటుచేసి ,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తారు.



## వేడుకగా ఆండాళ్ తిరువడిపురం శాత్తుమొర

**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా పూజాకైంకర్యాలు జరిగే తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం సాయంత్రం శాస్త్రోక్తంగా ఆండాళ్ తిరువడిపురం శాత్తుమొర నిర్వహించారు. సాయంత్రం సహస్రదీపాలంకారసేవ అనంతరం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి పురుశైవారితోటకు వేంచేపు చేశారు. అక్కడ అర్చకులు నివేదనలు సమర్పించిన అనంతరం స్వామి అమ్మవార్లు బయలుదేరి పొగడచెట్టు వద్దకు రాగానే హారతి ఇచ్చారు. శేషహారతి, పుష్పమాల,శఠారి పొగడచెట్టుకు సమర్పించారు. శఠారికి అభిషేకం నిర్వహించిన తరువాత తిరుచ్చిపై ఉంచారు. అక్కడ నుండి స్వామిఅమ్మవార్లు తిరిగి ఆలయ మాడ వీదుల మీదుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి,అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీనివాసకల్యాణాల నిర్వహణపై సమీక్ష

**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే కల్యాణోత్సవం సేవ తరహాలోనే భక్తులకు వారి వారి ప్రాంతాల్లోనే కల్యాణోత్సవాలు నిర్వహించేందుకు విధివిధానాలు రూపకల్పనపై సమీక్షించారు. సోమవారం సాయంత్రం తిరుపతి టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, కల్యాణోత్సవం ప్రాజెక్టు అధికారులతో సమీక్షించారు. ఇప్పటికే అమెరికాలో సెప్టెంబర్ 1వతేదీ వరకు మూడునెలలు 8 నగరాల్లో విస్తృతంగా శ్రీనివాసకల్యాణాలను తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహిస్తున్న వాటిపై చర్చించారు. శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో భాగంగా వేడుకగా స్వామివారి కల్యాణాలను నిర్వహించేలా విదివిధానాలు రూపకల్పన చేయాలన్నారు. టిటిడి కల్యాణోత్సవం ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

# ఎపి పునర్నిర్మాణం దిశగా 'పి-4'

### ఎవరూ ఎవరినీ బలవంతం చేయడం లేదు: స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సి.కుటుంబరావు

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి దిశానిర్దేశకుడిగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనీయుడని స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సి.కుటుంబరావు అన్నారు. ఉగాది పర్వదినాన పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్ పార్ట్నర్‌షిప్ ప్రోగ్రాం)ను ఘనంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు స్వచ్ఛందంగా అట్టడుగునున్న కుటుంబాలు, వ్యక్తులు, గ్రామాల అభివృద్ధిలో తోడ్పడే అవకా శాన్ని కల్పిస్తోంది. పీ4 పథకం లక్ష్యం సమాజంలో ఎవరైతే బాగా ఆర్థికంగా బలంగా ఎదిగారో, వారు అట్టడుగున ఉన్న బడుగు వర్గాలకు సహాయం అందిస్తే అసమానతలు తొలగుతాయి, సమాజంలో సమానత్వం నెలకొంటుంది. ప్రతి ఒక్కరూ వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ పౌరులుగా జీవించగలుగుతారు. ఈ ఉద్దేశంతో ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించి ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందాల్సిన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించింది. సహాయం చేయగల సామర్థ్యం ఉన్నవారిని మార్గదర్శకులుగా గుర్తించి నమోదు చేసింది. ఈ పథకం పూర్తిగా వాలంటరీ, అంటే స్వచ్ఛందమే. ఎవరూ ఎవరినీ బలవం తంగా ఇందులో చేర్చడం లేదు. ఇటీవల కొన్ని విపక్షాలు, కొంతమంది వ్యక్తులు పీ4 పథకంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. డిఇఒ (జిల్లా విద్యాశాఖ అధికారి) హెడ్ మాస్టర్లు, టీచర్లను మార్గదర్శకులుగా ఎన్రోల్ కావాలని ఫోర్స్ చేస్తున్నారనే ఆరోపణలు అవాస్తవం. ఎటువంటి అధికార ఆదేశాలు విడుదల కాలేదు. ఎవరికి ఇష్టమైతే వారు మాత్రమే ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవచ్చు. ఇలాంటి మంచి కార్యక్రమంలో అవాస్తవాలకు తావు ఇవ్వొద్దు. ఎవరైనా బలవంతం చేస్తే, దయచేసి సంబంధిత అధికారులకు లేదా ప్రభుత్వానికి సమాచారం ఇవ్వగలరు. ఇప్పటికే 50,000 మందికి పైగా మార్గదర్శకులు స్వచ్ఛందంగా నమోదు అయ్యారు. 6లక్షల బంగారు కుటుంబాలు గుర్తించబడ్డాయి. మార్గదర్శకులు కూడా వారిని దత్తత తీసుకుంటున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే 250 కుటుంబాలను దత్తత తీసుకొని పీ4 పథకానికే ఆదర్శంగా నిలిచారు. భారతదేశం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా, ప్రపంచ స్థాయిలో బిలియనర్లు ఎదుగుతున్న దేశంగా గుర్తింపు పొందుతోంది అంతేగాక అధిక శాతం బిలియనర్లు మన దేశస్థులే. అయితే వారితో పాటు అట్టడుగున ఉన్నవారిని ఆర్థికంగా సామాజికంగా మెరుగు పరచాల్సిన బాధ్యత ఆ బిలియనర్ల బాధ్యత. ఇందుకే ప్రభుత్వం వారిని స్వచ్ఛందంగా ఈ పథకంలో భాగంకావాలని కోరుతోంది.

అలాగే పీ4 పథకంలో పాల్గొంటున్న అన్ని ప్రభుత్వాధికారులు కూడా దీన్ని వాలంటరీ ప్రోగ్రామ్‌గా మాత్రమే చూడాలని ఎటువంటి బలవంతం లేకుండా పని చేయాలని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

# సెప్టెంబర్ 22 నుంచి శరన్నవరాత్రి దసరా వేడుకలు

### విజయవాడ కనకదుర్గమ్మగుడిలో భారీగా ఏర్పాట్లు

### సామాన్యభక్తులకు సులభ దర్శనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తాం: ఇఓ

### దుర్గమ్మవారి సేవలో విజయవాడ రైల్వే డిఆర్ఎం



దసరా ఉత్సవ ఆహ్వానపత్రికలను ఆవిష్కరిస్తున్న ఇఓ,ఆలయాభివృద్ధికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి జ్ఞాపిక, విజయవాడ డిఆర్ఎంకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, జూలై 28, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి ఆలయంలో ఈసంవత్సరం సెప్టెంబర్ 22నుండి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలను వైభవోపే తంగా నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. సోమవారం ఈ మేరకు ఆయన ఆలయంలోని మహామండపంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలయ వైదిక కమిటీ సూచనల మేరకు జరిగే ఈ ఉత్సవాల్లో సెప్టెంబర్ 29న మూలానక్షత్రం (శ్రీ అమ్మవారి జన్మనక్షత్రం), అక్టోబర్ 2న విజయదశమితో కలిపి 11 రోజుల పాటు జరగబోయే దసరా ఉత్సవాలను వైభవోపేతంగా జరపడానికి కావాల్సిన ఏర్పాట్లను చేస్తామన్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి త్వరగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం జరుగుతుందన్నారు. దేవదాయ శాఖ మంత్రి, కమీషనర్, ఇతర ఉన్నతాధికారుల సలహాలు, సూచనలను పాటిస్తూ దసరా ఉత్సవాలను వైభవోపేతంగా జరుపుతా మన్నారు. ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాద్ శర్మ మాట్లాడుతూ సెప్టెంబర్ 22న దుర్గమ్మవారు ఆశ్వయుజ పాడ్యమిన శ్రీబాలా త్రిపుర సుందరీ దేవిగా, 23వతేదీన శ్రీగాయత్రి దేవి, 24న శ్రీ అన్నపూర్ణాదేవిగా, 25న శ్రీ కాత్యాయని దేవిగా, 26న శ్రీమహాలక్ష్మి దేవిగా, 27న శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా, 28న శ్రీ మహాచండీ దేవిగా, 29న మూలానక్షత్రంరోజు శ్రీ సరస్వతి దేవిగా, 30న దుర్గాష్టమి రోజున దుర్గాదేవిగా, అక్టోబర్ 1న నవమి తిథినాడు శ్రీ మహిషాసుర మర్దని దేవిగా, అక్టోబర్ 2న శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దుర్గమ్మవారు భక్తులను అనుగ్రహిస్తామన్నారు. అలాగే ప్రతిరోజూ సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్ల నగరోత్సవం, ఏటా మాదిరిగా అర్చక, వేద సభలు నిర్వహిస్తామని, సెప్టెంబర్ 29న శ్రీసరస్వతి మాతగా అనుగ్రహించే దుర్గ మ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలను సమర్పిస్తారన్నారు. అక్టోబర్ 2న విజయదశమి నాడు పవిత్ర కృష్ణానదిలో శ్రీ స్వామి అమ్మవార్లు తెప్పోత్సవంలో విహరిస్తూ భక్తులను అనుగ్రహి స్తారన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, వైదిక కమిటీ సభ్యులు లింగంబొట్ల దుర్గాప్రసాద్, చింతపల్లి ఆంజనేయ ఘనాపాఠి, విఎస్ మహర్షి ఘనా పాఠి, వేదపండితులు, వైదిక కమిటీ సభ్యులు, అర్చకులు శ్రీధర్ శర్మ, ఆలయ ఇఇలు, ఎఇఓలు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**దుర్గమ్మవారి సేవలో విజయవాడ రైల్వే డిఆర్ఎం:** దుర్గమ్మ వారిని విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మోహిత్ సాంకియా సోమవారం దర్శించు కు న్నారు. ఆయనకు ఇఓ వికె శీనానాయక్ దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం,మెమొంటోలు అందిం చారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ ఆలయానికి భక్తుల విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే అభివృద్ధి పనులకు హైదరా బాద్‌కు చెందిన శ్రీ షిరిడి సాయి కన్‌స్ట్రక్షన్స్ పేరిట ఎండి ఎస్ శ్రీనివాస్, భార్య వసంత, కూతురు సహన ఇతర కుటుంబీకులతో కలిసి రు. 2లక్షల చెక్కును ఇఓ వికె శీనా నాయక్‌కు అందించారు. అలాగే మచిలీపట్నంకు చెందిన శ్రీసర్వలలిత, తమ కుటుంబీకులతో కలిసి రు. 2లక్షలు ఆలయాభివృద్ధి పనులకు, రు. 2 లక్షలు నిత్యాన్నదాన పథకానికి విరాళంగా సోమవారం ఇఓకు అందించారు. అదేవిధంగా విజయ వాడకు చెందిన అట్లూరు రామచంద్రరావు, విజయలక్ష్మి దంపతులు తమ పిల్లలు శ్రీరాం సుహాస్, పూజితల పేరిట రు. 1లక్షను విరాళంగా సోమవారం అందించారు. దాతలకు, వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసా దం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Lenin Center, Governerpet, Vijayawada – 520002 (A.P.)

**E-Procurement Tender Notice**

NIT No. 66/MAU61-USIOHB(BG)/2/2025-HB, Dt.28.07.2025

**Name of Work:** APCRDA - "RFP for Engagement of Project Management Consultant (PMC) for "Completion of balance works of multi-storied Quarters of 18 towers of (S+12) Floors Pattern for Hon'ble MLAs & Hon'ble MLCs and All India Services officers, 71 Bungalows of (G+1) floors for Hon'ble Ministers & Hon'ble Judges and 115 Bungalows of (G+1) floors for AIS Principal Secretaries and AIS Secretaries and Completion of balance works in External Infra Development for multi-storied apartment quarters in 14 towers of (S+12) floors pattern buildings for Gazetted Officers Type-I & Type-II and Group-D officials", in Amaravati Govt. Complex Village, Amaravati, Andhra Pradesh including DLP of 2 Years".

The bid can be downloaded on AP e-procurement portal from **30.07.2025** to **14.08.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **14.08.2025** up to **15.00 Hrs**, Technical bid opening **14.08.2025 @16.00Hrs**. For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**.

Sd/-Commissioner, APCRDA, Vijayawada



**నిందితుడైన ఒక వ్యక్తి యొక్క హాజరు కోరుతూ బహిరంగ ప్రకటన**

**(సెక్షన్ 82 Cr.P.C. చూడండి)**

ఇది ఇలా ఉండగా, శ్రీ V. వెంకటేశ్వరరావు పేరు గల నిందితుడైన వ్యక్తి M/s షణ్ముఖ సీడ్స్ మరియు ఎరువులు యొక్క యజమాని అచ్యుతా రెసిడెన్సీ వద్ద రామలింగేశ్వర నగర్, నందిగామ-521185 ఆంధ్రప్రదేశ్ కేస్ CC నం.17618/2018 U/S 138 NI చట్టంలో PS పర్సాద్ నగర్, ఢిల్లీ వద్ద నేరం చేసినట్టు (లేదా చేసినట్టు అనుమానించబడి) నా ఎదుట ఫిర్యాదు చేయబడింది మరియు ఆ నిందితుడు శ్రీ V. వెంకటేశ్వరరావు ఆపై జారీ చేయబడిన అరెస్ట్ యొక్క వారెంట్, అతడు దొరకలేదని మరియు ఇది ఇలా ఉండగా సదరు నిందితుడు శ్రీ V. వెంకటేశ్వరరావు తప్పించుకొని పారిపోయాడని (లేదా సదరు వారెంట్ యొక్క సర్వీస్ తప్పించుకోవటానికి తనంతతానుగా దాక్కున్నాడని) నాకు సంతృప్తి కలిగేటట్టు చూపించినందున సదరు నిందితుడు CC నం.17618/2018 U/S 138 NI చట్టంలో PS పర్సాద్ నగర్, న్యూఢిల్లీ సదరు ఫిర్యాదుపై సమాధానం చెప్పడానికి ఈ కోర్టు ఎదుట 29.08.2025న లేదా ముందు హాజరు కావలసి ఉందని ఇందుమూలముగా బహిరంగ ప్రకటన చేయబడుతోంది.

ఉత్తర్వుచే:
ఆరుషి పర్వాల్
జుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్-05
NI చట్టం, సెంట్రల్ అనుబంధం-01, రూమ్ నం.02,
తీస్ హజారీ కోర్ట్, ఢిల్లీ

DP/9864/CD/2025


# యేడాదికోసారే విఐపిలు వెంకన్న దర్శనానికి రావాలి

### ప్రజాప్రతినిధులు బాధ్యతతో సూచనలు పాటించాలి

### తిరుమలలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి విఐపిలు ఏడాదిలో ఒకసారిమాత్రమే పరిమిత సంఖ్యలో కుటుంబసభ్యులను తీసుకురావాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు. దీనివల్ల సామాన్యభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులందరూ బాధ్యతతో హుందాగా ఈ సూచన పాటించాలని తెలిపారు. సామాన్యభక్తుల దర్శనాలకు టిటిడి పాలకమండలి, అధికారులు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. తిరుమల ఆలయంలో ఆనందనిలయంలో స్వామివారి దర్శనానికి ఉండే స్థలం, సమయం పరిమితంగా ఉండటంతో ఆలయం వెలుపల ఎంతమంచి ఏర్పాట్లు చేసినా భక్తుల రద్దీకారణంగా సామాన్యభక్తులకు అసౌకర్యం కలుగుతుందన్నారు. శ్రీవారికి భక్తులు సమర్పించిన కానుకలను ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలతో బాటు భక్తుల సౌకర్యాల కల్పనకు మాత్రమే వినియోగించాలని వెంకయ్యనాయుడు సూచించారు. ప్రతి ఊరిలో ఓ గుడి, బడి ఉండాలని కోరారు. ప్రతి గ్రామంలో ఓ ఆలయాన్ని ఏర్పాటుచేయడానికి టిటిడిలాంటి ధార్మికసంస్థలు ముందుకురావాలని ఆయన సూచించారు. బడులను ఏర్పాటుచేయడం ప్రభుత్వ కర్తవ్యమన్నారు. టిటిడి అధికారులు సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇచ్చేందుకు సహకరించాలని కోరారు. శ్రీవారిసేవకులతోనూ వెంకయ్య మాట్లాడి వారందిస్తున్న సేవలను ప్రశంసించారు. సోమవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. కుటుంబసభ్యులతో కలసి తొలుత ధ్వజస్తంభం మొక్కారు. అనంతరం ఆనంద నిలయంలోని శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయుకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. వెంకయ్య నాయుడు వెంట ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి ఉన్నారు.

# భగవంతుని సేవగా భావిద్దాం

### భక్తులకు మర్యాదపూర్వక సేవలు చేద్దాం:కల్యాణకట్ట క్షురకుల సంఘం



**తిరుమల,జూలై28ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు తమవంతుగా చేసే సేవలను భగవంతునికి చేసినట్లే అనుభూతి చెందాలని కల్యాణకట్ట క్షురకుల సంఘం నాయకులు తెలిపారు. భక్తిభావంతో,భగవంతునిపై విశ్వాసంతో తలనీలాలు సమర్పించే భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలని, వారికి అవసరమైన సంతృప్తికరంగా సేవలందించాలని కోరారు. వేసవిసెలవుల అనంతరం కూడా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుండటం, తలనీలాలు సమర్పించేందుకు ప్రధాన కల్యాణ కట్టతోబాటు మినీ కల్యాణ కట్టలకు వచ్చే భక్తులకు క్షురకులు తమ వంతుగా సేవాభావంతో సేవచేయాలన్నారు. భక్తులతో మర్యాదపూర్వంగా మెలగడం, వారికి సంతృప్తికర సేవ లందించడం పై క్షురకులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంక్షేమం నాయీబ్రాహ్మణుల ఉన్నతికి దోహదపడుతుందని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణకట్ట క్షురకుల ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు కె.వెంకట సుబ్బయ్య(చిన్ని), అధ్య క్షుడు పిఎం.మురుగన్, ప్రధాన కార్యదర్శులు ఆర్.మునేంద్ర, ఎస్.యువరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మునికుమారు, వైబాలకృష్ణ సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శ్రావణమాసం సోమవారం రోజు పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కన్నడ నటుడు శివరాజ్‌కుమార్, సినీనిర్మాత గోపీచంద్, తెలంగాణ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, శ్రీధర్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విద్యార్థులకు సృజనాత్మకత 'సద్గమయ' విశ్లేషణాత్మక శిక్షణ




**తిరుమల,జూలై 28ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మం గురించి విద్యార్థులకు తెలియ జెప్పేందుకు తిరుమలతిరుపతిదేవస్థానం, హిందూ ధర్మప్రచారపరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తున్న "సద్గమయ"శిక్షణ కార్యక్రమం సోమవారం మొదలైంది. తిరుపతి,తిరుమలలోని టిటిడికి చెందిన ఏడు పాఠశాల్లో నాలుగురోజుల పాటు అనేక అంశాలపై శిక్షణ నిస్తారు. టిటిడి పాఠశాలల్లోని విద్యార్థులకు మానవీయ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. తిరు పతిలోని ఎస్‌జిఎస్ ఉన్నతపాఠశాల, ఎస్వీ ఉన్నతపాఠశాల, కోదండరామస్వామి ఉన్నతపాఠశాల, ఎస్వీ ఓరియంటల్ ఉన్నతపాఠశాల, పద్మా వతి బాలికల ఉన్నతపాఠశాల, ఎస్‌కెఎస్ ఉన్నత పాఠశాల, తిరుమలలోని ఎస్వీ ఉన్నత పాఠశాలలో 8,9,10తరగతుల విద్యార్థులకు ఎంపిక చేయబడిన శిక్షకులచే శిక్షణ మొదలైంది. చివరి రోజు 31న విద్యార్థులకు సంబంధిత అంశాలపై పుస్తకప్రసాదాన్ని అందిస్తారు.

## విజయవాడ పాత బస్‌స్టేషన్ స్థలం

# లూలూ మాల్‌కు కేటాయింపు

### ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని పాత ఆర్‌టిసి బస్‌స్టేషన్ యుఎఇకి చెందిన సంస్థ లూలూకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. విశాఖపట్నం బీచ్ రోడ్‌లోనూ హార్బర్ పార్కుకు చెందిన 13.74 ఎకరాల స్థలాన్ని మాల్ కోసం ఆ సంస్థకు అప్పగించింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదలయ్యాయి. పరిశ్రమలశాఖ ముఖ్యకార్యదర్శి ఎన్ యువరాజ్ పేరిట ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. విజయవాడ పాతబస్టాండ్‌కు చెందిన 4.15 ఎకరాల భూమిని 65 యేళ్ల లీజు ప్రాతిపదికన ఇస్తున్నట్లు మరో 33 యేళ్ల లీజు గడువు పెంచుకోవడానికి అవకాశం ఇస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. నిర్మాణ ప్రాంతం 2.32 లక్షల చదరపు అడుగులుగా, మూడంతస్తుల షాపింగ్ మాల్ నిర్మించడానికి అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. 200 వాహనాల పార్కింగ్ ఏరియా, 120 రిటైల్ షాపులు నిర్మించడానికి అనుమతినిచ్చారు. ఈ నిర్మాణంలో 1.34 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని ఇతరులకు లీజుకు ఇచ్చేందుకు అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం లూలూ సంస్థ రూ.156 కోట్లు పెట్టుబడి పెట్టనుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విశాఖపట్నం బీచ్‌రోడ్‌లో షాపింగ్‌మాల్ నిర్మాణం కోసం 13.74ఎకరాలను 99 ఏళ్ల లీజుకు కేటాయించినట్లుపేర్కొన్నారు. ఇందులో 13.50 లక్షల చదరపు అడుగుల్లో మెగా షాపింగ్ మాల్, మిగిలిన స్థలంలో లూలూ సూపర్ మార్కెట్, ఫ్యాషన్స్, ఫ్యామిలీ ఎం టర్‌టైన్మెంట్ సెంటర్ వంటివి ఏర్పాటు చేస్తారని తెలిపారు. నిర్మాణం పూర్తయిన అనంతరం, ప్రారంభించిన మొదటి మూడేళ్లలీజు నుంచి మినహాయింపు కల్పించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఇంద్రకీలాద్రి వైదిక కమిటీలో అదనపు సిబ్బంది నియామకం

**ఇంద్రకీలాద్రి, జూలై 28, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో ప్రస్తుతం వున్న వైదిక కమిటీతో పాటు మరో ఇద్దరిని అదనంగా నియమిస్తు ఇఓ వికె శీనా నాయక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వేదపండితులు ఎం షణ్ముకేశ అవధాని, అర్చకులుగా వి శ్రీధర్ శర్మ లను నియమాకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై దేవస్థానానికి సంబంధించిన అన్ని వైదిక కార్యక్రమములు,ముహూర్త నిర్ణయములు, ఇఓ కోరిన మీదట ఆగమసలహాలు, సూచనలు ఇస్తూ సిబ్బంది సమన్వయంతో వైదిక కార్యక్రమాలను ద్విగ్విజయంగా జరపాలని ఇఓ కోరారు.

# ఎస్వీయులో ఉద్యోగుల ముష్టి యుద్ధం

### తీవ్ర గాయాలతో రుయాసుపత్రిలో చికిత్స

### ఆర్థిక లావాదేవీలతోనే ఒకరిపై ఒకరు దాడి



**తిరుపతి విద్య, జూలై 28 ప్రభాతవార్త:** ఎస్వీయూలో ఉద్యోగుల గొడవ రణరంగాన్ని తలపించింది. వర్సిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు సోమవారం పరిపాలనా భవ నం ఎదుట ముష్టియుద్ధాన్ని తలపిం చేలా ఒకరిపై ఒకరు దాడులకు దిగారు. తీవ్ర గాయాలపాలైన ఉద్యోగులు రక్త స్రావంతో రుయా సుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలలోకి వెలితే ఎస్వీయూ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్లుగా విధులు నిర్వహి స్తున్న సుబ్రమణ్యం,శ్రీనివాసరావుల మధ్య గతకొంత కాలంగా ఆర్థిక లావా దేవీల విషయంలోగొడవులు జరుగుతుండేవని తోటిఉద్యోగులు చెబుతున్నారు. ఇందులో భాగంగా సుబ్రమణ్యం అనే ఉద్యో గికి తోటి ఉద్యోగి శ్రీనివాసరావు రూ.2 లక్షలు వరకు అప్పు ఉన్నాడని,గత రెండేళ్లుగా చెల్లించకుండా దాటవేత దోరణితో వ్యవహరిస్తున్నాడని తెలిసింది. దీంతో పలు మార్లు సదరు ఉద్యోగి పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆర్థిక లావాదేవీలతోపాటు ప్రమోషన్ విషయంలో తనకే రావాలి అడ్డు తగలవద్దు అంటూ ఇద్దరి మధ్య తరచూ వాగ్వాదం నెలకొనేదని తెలిసింది. దీంతో సోమవారం వర్సిటీ ఆవరణలో తారస పడిన ఇద్దరు మాటా మాటా పెరిగి ఉద్యోగుల మధ్య ఆర్థిక లావాదేవీల కారణంతో పాటు ప్రమోషన్‌కు అడ్డువస్తున్నారనే కోపంతో ఇరువురు రాళ్లతో ఒకరిపై ఒకరు దాడికి దిగారు. తోటి ఉద్యోగులు అక్కడికి చేరుకుని ఇద్దరినీ విడదీసే ప్రయత్నం చేశారు. ఎస్వీయూ పరిపాలనా భవనం ఎదుట ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఉద్యోగులు తీవ్రగాయాలతో స్థానిక రుయాసుపత్రిలో చేరారు. శ్రీనివాసరావుకు తలపైగాయం కావడంతో వైద్యులు చికిత్స చేస్తున్నారు. అలాగే మరో ఉద్యోగి సుబ్రమణ్యంకు సైతం బలమైన గాయాలు తగలడంతో ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారు. దీంతో ఇరువురు ఎస్వీయూ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.


**మొరార్జీ దేశాయి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా**
భారత ప్రభుత్వ ఆయూష్ మంత్రిత్వ శాఖ
68 అశోక్ రోడ్, న్యూఢిల్లీ-110001, ఫోన్: 011-23730418, 23721472, 23351099
ఇ-మెయిల్: dir-mdniy@nic.in వెబ్‌సైట్: www.yogamdniy.nic.in

**ప్రవేశ ప్రకటన 2025-26**
**డిప్లమా ఇన్ యోగాసైన్స్ (D.Y.Sc.) గ్రాడ్యుయేట్స్ కొరకు**

భారత ప్రభుత్వ ఆయూష్ మంత్రిత్వ శాఖ అధీనంలోని మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా, 2025-26 విద్యా సంవత్సరానికి ఒక సంవత్సర కాలపరిమితి (02 సెమిస్టర్‌లు) యొక్క ఒక రెగ్యులర్, నాన్-రెసిడెన్షియల్ కోర్స్ గ్రాడ్యుయేట్‌ల కొరకు డిప్లమా ఇన్ యోగా సైన్స్ (D.Y.Sc.) కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

**అర్హత:** గుర్తింపు గల యూనివర్సిటీ నుండి కనీసం 50% మార్క్‌ల అగ్రిగేట్‌తో గ్రాడ్యుయేట్. SC/ST/OBC అభ్యర్థులకు ఏమైనా 45%.

**వయో పరిమితి:** ఈ కోర్స్‌లో ప్రవేశం చేపట్టడానికి వయోపరిమితి లేదు. ఏదైనా అభ్యర్థి మెడికల్‌గా అర్హుడై ఉండవలెను. ప్రభుత్వ ఉద్యోగి ఈ కోర్స్‌కు దరఖాస్తు పెట్టాలంటే అతని దరఖాస్తును ప్రోపర్ ఛానల్ ద్వారా పంపించవలెను.

**సీట్ల యొక్క సంఖ్య:** 75 (UR:33 OBC (NCL): 18, SC: 10, ST: 06, EWS: 08) అదనంగా ప్రత్యేక కేటగిరీల కొరకు 22 సీట్లు రిజర్వ్ అయి ఉన్నాయి. అనగా విదేశీ విద్యార్థులకు (09) వికలాంగత ఉన్న వ్యక్తులకు (PWD) 03, అండమాన్, నికోబార్ దీవులు, లక్షద్వీప్ విద్యార్థులకు (02) ఈశాన్య రాష్ట్రాలు (02), క్రీడలు/NCC/NSS (02), యుద్ధ అమరులు/మాజీ సైనికులపై ఆధారపడిన వారికి (02), J&K, లడఖ్ UT (01) MDNIY ఉద్యోగుల పిల్లలకు (01) భారత ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ వర్తిస్తుంది.

**ఎంపిక:** అఖిల భారత స్థాయిలో ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించబడిన ప్రాతిపదికపై ఎంపిక నిర్ధారించబడుతుంది. 10.08.2025న ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించబడుతుంది. UR/EWS/స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల కొరకు 40% లేదా ఆపై మార్క్‌లు పొందినవారు మరియు ఎంట్రన్స్ పరీక్షలో 35% లేదా ఆపై మార్కులు పొందిన SC/ST/OBC/PWD వారి కొరకు ప్రతిభ పై అడ్మిషన్ పరిగణించబడుతుంది.

సంస్థ యొక్క వెబ్‌సైట్ www.yogamdniy.nic.in నుండి అడ్మిషన్ బ్రోచర్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును మరియు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం నింపవచ్చును.

ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం దాఖలు యొక్క చివరి తేది: 04.08.2025 (సా.5.00 గం. వరకు) తదుపరి వివరాలకు సంస్థ యొక్క వెబ్‌సైట్ వీక్షించవచ్చును లేదా MDNIY యొక్క కార్యాలయం సంప్రదించవచ్చును. (ఫోన్: 011-23730418, 23721472, 23351099).

CBC 17213/12/0001/2526 డైరెక్టర్

వార్త

చాలా మంది తమ అంతరాత్మలోకి వచ్చే గొప్ప ఆలోచనల్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ అవే ఆలోచనలు ఎదుటి వారిలో చూసి అంతగొప్ప ఆలోచన వచ్చినందుకు ఆశ్చర్యపోతారు.

-సోమర్‌సెట్ మామ్

# సుప్రీం తీర్పుతో కనువిప్పు కలిగేనా?

మేధస్సును పంచేవారు మనిషి. మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవర్మణాలకు పాల్పడుతున్నారు. తాజాగా విద్యార్థుల మానసిక ఆరోగ్యం పట్ల దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వారి మానసిక ఆరోగ్యాన్ని కాపాడాలని, ఒత్తిడికిలోనై బలవన్మరణాలకు పాల్పడకుండా నివారించాలని ఆదేశాలు జారీ చేసింది. రాజ్యాంగంలోని అధికరణ 21కల్పించే 'జీవించే హక్కు'లో మానసిక ఆరోగ్యం అంతర్భాగమని స్పష్టంచేసింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగంలోని అధికరణ 32 కింద ఉన్న అధికారాలను ఉపయోగించి విద్యార్థుల ప్రాథమిక హక్కుల అమలు కోసం ఉత్తర్వులు జారీచేస్తున్నట్లు శుక్రవారం సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రకటించింది. ఈ తీర్పును న్యాయస్థానం ప్రకటించిన చట్టంగా పరిగణించి అమలు చేయాలని ఆదేశించింది. ప్రభు త్వం దీనిపై ప్రత్యేక చట్టం కానీ, రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్ జారీ చేసేవరకు ఇవే అమలులో ఉంటాయని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. నీట్ శిక్షణకోసం పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చి విశాఖపట్నంలో హాస్టల్‌లో ఉంటున్న ఒక విద్యార్థిని 2023 జూలై 14 తేదీ రాత్రి మూడో అంతస్తు నుంచి పడిపోయి తీవ్ర గాయాలపాలైంది. ఆమెను సమీపంలోని ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం మరో కార్పొరేట్ ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. దీనిపై అప్పట్లోనే విశాఖపట్నంలో కేసు నమోదైంది. విద్యార్థిని తండ్రి విజ్ఞప్తి మేరకు హాస్టల్, ఆస్పత్రుల నుంచి సిసిటీ ఫుటేజ్‌లను, ఇతర సాక్ష్యాధారాలను సేకరించాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అంతకు ముందే మృతురాలి తండ్రి కోల్‌కతాలోని నేతాజీ నగర్ పోలీసుస్టేషన్‌లో కోచింగ్ ఇన్స్టిట్యూట్, హాస్టల్, ఆస్పత్రులపైన కేసు పెట్టారు. విశాఖపట్నంలో నమోదైన కేసులో పోలీసులు దర్యాప్తు చేపట్టి నలుగురిని నిందితులుగా గుర్తించారు. ఫోర్సెనిక్ నమూనాల విశ్లేషణలో అధికారులు విఫలమయ్యారని అనుమానాస్పద మృతిని ఆత్మహత్యగా ప్రకటించడం చట్టవిరుద్ధమంటూ విద్యార్థిని తండ్రి సెప్టెంబరు 2023లో ఎపి హైకోర్టులో రిట్ వేస్తూ కేసును సిబిఐకి అప్పగించాలని కోరారు. విచారించిన హైకోర్టు మృతురాలి ఫోర్సెనిక్ నమూనాలను ఢిల్లీలోని నిమ్స్‌కు పంపి మరణానికి కారణాలను నిర్ధారించాలని ఆదేశించింది. అయితే ఈ మరణంపై ఎపి, పశ్చిమ బెంగాల్‌లో వేర్వేరుగా ఎఫ్‌ఐఆర్ నమోదైనందున కేసును సిబిఐ విచారణకు ఆదేశించడం తమ పరిధిలో లేదని విచారణ ముగించింది. మృతురాలి తండ్రి ఈ దశలో సుప్రీంకోర్టును ఆశ్రయించగా వెంటనే సిబిఐకి అప్పగించాలని సిబిఐ డైరెక్టర్ దీనిపై తక్షణం కేసు నమోదు చేసి ఎస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో దర్యాప్తు చేయించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ సందర్భంగా న్యాయస్థానం పదిహేను అంశాలతో మార్గదర్శకాలను జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, కోచింగ్ సెంటర్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టళ్లకు వర్తిస్తాయని స్పష్టం చేసింది. అంతేకాదు దీనిపై కేంద్రప్రభుత్వం తొంభై రోజుల్లోపు తీసుకున్న చర్యలు నివేదికను సమర్పించాలని నిర్దేశించింది. పిల్లలు పరీక్షల ఒత్తిడికి లోనుకాకుండా చూడడానికి మానసిక కౌన్సిలర్లకు బాధ్యత అప్పగించాలని, ర్యాగింగ్, లైంగిక దాడులు, వేధింపులపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించి బాధితులకు అండగా నిలబడేందుకు అన్ని విద్యాసంస్థలు పటిష్టమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆ నిబంధనలో స్పష్టం చేసింది. ఇలాంటి విషయాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడితే యాజమాన్యాలదే బాధ్యత అని స్పష్టం చేసింది. జైపూర్, కోటా, సిఖా, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, ముంబాయి నగరాలతోపాటు పోటీ పరీక్షలకు సమాయత్తం కావడానికి శిక్షణకోసంవిద్యార్థులు పెద్దఎత్తున తరలివెళ్లే ప్రాంతాల్లో ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని అలాంటి చోట్ల ప్రత్యేకదృష్టి పెట్టాలని సుప్రీంకోర్టు నిబంధనల్లో పేర్కొన్నది. సుప్రీం కోర్టు ఆదేశాలను పలువురు విద్యావేత్తలు, ప్రజాస్వామ్యవాదులు ఆహ్వానిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపడితే కొంతలో కొంతవరకైనా ఈ ఆత్మహత్యల పరంపర ఆగే అవకాశం ఉంది. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేరుస్తూ కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటివారు దేశ భవిష్యత్‌లో భాగస్వామ్యం కావాల్సిన దివ్వెలు అర్థాంత రంగా ఆకస్మికంగా ఆరిపోతున్నారు. భారత్‌లో 1995- 2019వరకు మధ్యకాలంలో వివిధ కారణాలతో లక్షా డెబ్బైరెండువేల అరవై రెండు మంది బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం (ఎన్‌సి ఆర్‌బి) స్పష్టం చేసింది. ప్రతిష్టాకరమైన ఐఐటిల్లో సీటు వచ్చిందని ఆనందంగా చేరిన విద్యార్థులు కూడా అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. గత నాలుగు రోజుల్లో ఖరగ్‌పూర్ ఐఐటిలో మెరికల్లాంటి ఇద్దరు విద్యార్థులు అర్థాంతరంగా తనువు చాలించారు. ఇప్పటికైనా పాలకులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించి విద్యార్థిలోకాన్ని ఈ బల వంతపు చావుల నుండి బయటపడేసేందుకు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

సమర్థులైనవారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులవుతారు. తక్కినవారు వారిని అనుసరిస్తూ ఉంటారు.



సర్వేపల్లి రాధాకృష్ణన్

ఖూనీ కోరులో కూడా పరిశుద్ధాత్మ మరణించదు. అది అతడి పొరపాటు. దాన్ని వ్యక్తం చేయలేక అతడు అది కప్పి పుచ్చుతాడు.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



### మత్తుపదార్థాల వినియోగాన్ని అరికట్టాలి

ఇటీవల కర్ణాటకలోని ఉడుపి జిల్లాలో పాఠశాలలు, కళాశాలలస్థాయిలో మత్తుపదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయడం చాలా హర్షణీయమైన విషయం. ఈకమిటీలు విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, వారికి ధైర్యం చెప్పడం, అవసరమైన సహాయం అందించడం వంటి కార్యక్రమాల ద్వారా మంచి మార్పుకు దారితీస్తాయి. ఈ రోజు యువత మత్తుపదార్థాల వలలో చిక్కుకునే ప్రమాదం తీవ్రమవుతోంది. దీనికి ప్రధాన కారణం సరైన సమయంలో సరైన దారి చూపే చర్యలు లేకపోవడమే. పాఠశాల స్థాయిలోనే ఈ సమస్యను అర్థంచేసుకునేలా చేయడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్యులు, పోలీసు అధికారులు కలిసి పనిచేసే విధంగా వ్యవస్థను రూపొందించడం చాలా అవసరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్నవాళ్లు కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమీకాదు. ఈ ఒబెసిటికి ప్రధానకారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్రముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతో అవసరం. రోజుకు కనీసం పది నిమిషాల పాటుధ్యానంచేయాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. నీరుఎక్కువగా తాగాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి. పొగతాగడం, మందు వగైరాలకు వెంటనే స్వస్తిపలకాలి. భక్తి, భుక్తి మితంగాఉండాలి. అప్పుడు వృత్తిలో కూడా ఎదగడానికి ఆస్కారం ఎంతో ఉంది.

- ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### మొబైల్ న్యాయవ్యవస్థను ఏర్పాటు చేయాలి

గ్రామాలలో మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధరాకాలుగా కులం, భార్య భర్తల కొట్లాటలు, పొలం గట్టు అల్లర్లు గొడవలతో ప్రజలు ప్రతినిత్యం పంచాయతీ పెద్దమనుషులు కలుస్తున్నారు. కులం పెద్దలని ఊరు, వార్డు పెద్దమనుషలని పంచాయతీలు చేసే న్యాయకులమణి పంచాయతీలకు ఇరువైపులా నుండి డబ్బులు వసూలు చేసి దండుగలు కట్టిస్తున్నారు. రాజ్యాంగంప్రకారం గ్రామీణన్యాయ వ్యవస్థనులేదా మొబైల్ న్యాయవ్యవస్థను ఏర్పాటు చెయ్యాలి.

- సింగు లక్ష్మీనారాయణ, కరీంనగర్

### పి4 రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆర్థిక అసమానతలు తొలగించడం కోసం పి4 అనే కొత్తఅంశాన్ని తీసుకుని రావడం జరిగింది. ఈపథకంలో ఉపాధ్యాయులను వాలంటీర్ గా మార్గదర్శులుగా పి4లో రిజిస్టర్ అవ్వొచ్చు అని ప్రభుత్వం చెప్పడం జరిగింది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధికారులు ఉపాధ్యాయులను మార్గదర్శకులుగా రిజిస్టర్ కావాలని మెసేజులు, సర్క్యులర్లను పంపుతూ బలవంతం చేస్తున్నారు. ఉపాధ్యాయులు తమ ఇష్టపూర్వకంగా రిజిస్టర్ అయితే ఎటువంటి ఇబ్బంది ఉండదని, కానీ ఇప్పటికే అనేక బోధనేతర పనులు, ఉపాధ్యాయుల కొరత ఉన్న సమయంలో పి4 కార్యక్రమంలో బలవతంగా ఉపాధ్యాయులను ప్రభుత్వం రిజిస్టర్‌చేయించడం సరికాదు. ప్రభుత్వం ఉపాధ్యాయులచే చేయిస్తున్న రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### తల్లిదండ్రులను గౌరవించండి

తమ జీవితాంతం పిల్లల కోసం బతికిన తల్లిదండ్రులనుచివరకు వృద్ధాశ్రమంలో, రోడ్లపైనా వదిలేస్తున్నారు కొందరు. తల్లిగా ప్రేమను పంచిన అమ్మ, కష్టపడి సంపాదించి చదువు చెప్పించి బిడ్డల ఉన్నతికి కారణమైన తండ్రి, రోడ్డుపై , వృద్ధాశ్రమంలో జీవిత చరమాంకంలో ఒంటరిగా, అనాథలా కాలం గడపాల్సి వస్తుంది. అదెంత బాధాకరం అనే విషయాన్ని పిల్లలు తెలుసుకోవాలి. రేపు తమ బిడ్డలు కూడా అలాగే చేస్తే అని ఒక్కసారి ఊహించుకుంటే ఇంకెప్పుడు అలాంటి తప్పు చెయ్యరు. పిల్లలు వృద్ధతల్లిదండ్రులకు అండగా ఉంటే, సమాజం మరింత సంతోషకరంగా మారుతుంది. కాబట్టి తల్లిదండ్రులను గౌరవించండి.

-ఎన్. కృష్ణ,హైదరాబాద్

### రైతులకు తోడ్పాటు అందించాలి

భారత దేశం వ్యవసాయ ఆధారితం అని మనకు తెలుసు కోవిడ్ పుణ్యమాని వ్యవసాయ రంగం లోని కార్మికుల సంఖ్య పెరుగుతూఉందని ఇటీవల ఆర్థికగణాంకాలుస్పష్టం చేస్తున్నాయి. ఇవ్వాళ చాలామంది ఆర్థిక వేత్తలు అదే విషయం చెపుతున్నారు. దానికి ప్రధానకారణం నీటిని ఒడిసిపట్టడంతో పాటు కేంద్రంప్రవేశపెడుతున్న ప్రధానమంత్రి కృషిసించాయ్ యోజన లాంటి పథకాల ద్వారా రైతుకు అవసరమైన పరికరాలు అందించడం మూలంగా రైతులకు తోడ్పాటును అందిస్తున్నాయి. పథకాల ద్వారా బహువిధాలుగా వ్యవసాయం విస్తరిస్తుంది.

- భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలే శరణ్యం!

**ఇప్పటివరకు మన ఉభయ తెలుగురాష్ట్రాలలో నామమాత్రం అధికారులు మాత్రమే బదలాయించి మిగతా అధికారాలు అన్ని రాష్ట్రప్రభుత్వాలే తమ వద్ద ఉంచుకున్నాయి. 'ఇంటిముందు పాలన కంటి ముందు ప్రభుత్వం' అనే నినాదంతో స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య కొందరు మాజీ సర్పంచులు స్థానిక ప్రభుత్వాల సాధికారత పట్ల ఉన్న స్వచ్ఛంద సంస్థలు వ్యక్తుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు ప్రారంభించింది. అధికార కేంద్రీకరణ అవసరం కానీ అది అవినీతి వికేంద్రీకరణగా మారకూడదన్నది కూడా సమాఖ్య ఉద్దేశం. వెంటనే రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న పంచాయితీ మండల జిల్లా పరిషత్ అంచెలలోని మూడు స్థాయిలోని స్థానిక ప్రభుత్వాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది. అలాగే వీలైనంత త్వరగా ఎన్నికలు పూర్తిచేసుకుని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనించాలని స్థానిక ప్రభుత్వాలకు పూర్తి అధికారాలు బదలాయించాలని ఈ సమాఖ్య కోరుతుంది. స్థానిక ప్రభుత్వాల సాధికారత వేదిక పార్టీలకు కులాలకు ప్రాంతాలకు పదవులకు అతీతంగా పనిచేస్తుంది.**



బండారు రామ్మోహనరావు

తెలంగాణ 2024 జనవరి 31 నాటికి గ్రామపంచాయతీల సర్పంచులు వార్డు మెంబర్ల పదవీకాలం ముగిసింది. గత 18 నెలలుగా గ్రామ పంచాయతీలలో అధికారుల ఆధ్వర్యంలో పర్సన్ ఇన్చార్జిల పాలన కొనసాగుతుంది. ఇక 2024 జూన్ చివరికి ఎంపీటీసీలు ,జెడ్ పిటిసిలు, మండల అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ల పదవీకాలం కూడా పూర్తయింది. 2025 జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 169 మున్సిపాలిటీలలో సింహభాగం పదవీకాలం కూడా పూర్తయింది. అలాగే గ్రేటర్‌హైదరాబాద్ మినహాయించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మిగతా నగర పాలక సంస్థల పదవీకాలం కూడా 2025 మార్చిలో పూర్తయింది. ప్రస్తుతం తెలంగాణలో స్థానిక ప్రభుత్వాలకు ఎన్నికలు జరగవలసిన అవసరం ఎంతైనా ఉంది. పంచాయతీ ఎన్నికలకు కులగణన సాకుగా చూపిస్తూ మీనమేషాలు లెక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ స్థానికప్రభుత్వాల ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావడం లేదు. పదవీకాలం పూర్తయిన పంచాయతీలు మండల జిల్లా పరిషత్ ఎన్నికలు జరపడానికి రాష్ట్రప్రభుత్వం ఒక షరతు పెట్టింది. రాష్ట్రంలో కులగణన జరిగిన తర్వాత మాత్రమే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కులగణన కోసం కమిషన్ ఏర్పాటుతోపాటు రాష్ట్రవ్యాప్తంగా కులగణన నిర్వహించి కూడా సుమారు 10 నెలలు కావస్తోంది. అధిగమించి చివరకు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్ని పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. అలాగే 2018 పంచాయతీ రాజ్ చట్టానికి ఒకటి రెండు సవరణలు చేసి ఒక ఆర్డినెన్స్ తీసుకురావడానికి కూడా రాష్ట్రప్రభుత్వం ప్రయత్నించింది. ఇప్పటికే ఆర్డినెన్స్ జారీకి అవసరమైన పత్రాలు రాష్ట్ర గవర్నర్‌కి పంపించింది. ఆర్డినెన్స్ విషయంలో గవర్నర్ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో 42శాతం బీసీల రిజర్వేషన్లు అమలులో చేయడం రాష్ట్ర ప్రభుత్వం ముందు మూడు మార్గాలు ఉన్నాయి. విద్యా ఉద్యోగాలతో సహా స్థానిక ప్రభుత్వాలలో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడానికి అవసరమైన కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న మూడో ఆప్షన్ పంచాయతీ నుండి మొదలుకొని జిల్లా పరిషత్ వరకు వచ్చే ఎన్నికల్లో పార్టీ పరంగా 42రిజర్వేషన్ ఇవ్వడం తుది పరిష్కారం. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచుతామన్న కామారెడ్డి డిక్లరేషన్‌పై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. 73,74 వ రాజ్యాంగ సవరణల ప్రకారం ఆయా రాష్ట్రాలకు స్థానిక ప్రభుత్వాల ఎన్నికలు జరపడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్లు ఏర్పాటైనాయి. స్థానిక ప్రభుత్వ పదవీకాలం పూర్తి కాకముందేమూడు నెలల ముందుగా ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల కమిషన్ చట్టబద్ధంగా ప్రారంభించవచ్చు. స్థానిక ప్రభుత్వాల నియోజకవర్గాల పునర్విభజన డిలిమిటేషన్ తోపాటు ఆయా కులాలకు వర్గాలకు రిజర్వేషన్ల ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉన్నందున ఆ ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికల కమిషన్‌కి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేయాలి. 2025 సెప్టెంబర్ 30లోపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీల ఎన్నికలు జరిపించాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గడువు విధించి మొదటి నెలపూర్తయింది. రాష్ట్ర ప్రభుత్వం



కోరిన నెల రోజుల సమయం జూలై 31తో ముగుస్తుంది. అటుపై ఎలక్షన్ కమిషన్ ఎన్నికలు నిర్వహించడానికి అడిగిన గడువు మరో రెండు నెలలు ఉంది. పంచాయతీలు మొదలుకొని నగర కార్పొరేషన్ల వరకు అన్ని స్థాయిల్లో స్థానిక ప్రభుత్వాలు అన్నిటికీ కలిపి ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి బీసీ కులగణన తర్వాత రిజర్వేషన్ల ప్రక్రియ ఎన్నికల నిర్వహణకు అడ్డం వస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఒక వెసులుబాటు కూడా ఉంది. ఇప్పటికే అనేక కొత్త జిల్లాలు రెవిన్యూ డివిజన్లు మండలాలు ఏర్పడి ఉన్నాయి. అలాగే స్థానిక ప్రభుత్వాల రిజర్వేషన్లను రెండవసారి అవే రిజర్వేషన్లు కొనసాగుతాయని అప్పటి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకొని తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రాజకీయ నిర్ణయం తీసుకొని చట్టం చేసి ఒక జీవో జారీ చేసింది. కనుక ప్రస్తుతం రెండవసారి ఈ ఆయా స్థానిక ప్రభుత్వాలు నియోజకవర్గాలకు రిజర్వేషన్లు మళ్లీ కొత్తగా నిర్ణయించాల్సిన అవసరం లేదు. అవే రిజర్వేషన్లు కొనసాగుతాయి. కనుక రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఈవిధమైన ఇబ్బందులేవీ ప్రస్తుతం లేవు. కనుక పంచాయతీ స్థాయి నుంచి జిల్లా పరిషత్ వరకు మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ల వరకు ఈ ఎన్నికలు జరపడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి వెసులుబాటు ఏర్పడింది. ఈ దశలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చేసిన ప్రత్యక్ష ఎన్నికలవిధానాన్ని తీసుకురావాల్సిన చారిత్రక అవసరం ఈనాడు ఏర్పడింది. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే గ్రామపంచాయతీ సర్పంచుల తో పాటే మండల పరిషత్ అధ్యక్షులకి జిల్లా పరిషత్ అధ్యక్షులకు కూడా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తే అప్పుడు ఈ అవిశ్వాస తీర్మానాలకు ఆస్కారం ఉండదు. రాష్ట్ర ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఈ ఆయారాం గయారాం వ్యవస్థ ఉండదు. స్థానిక ప్రభుత్వాలు మరింత పటిష్టం కావడానికి ప్రత్యక్ష ఎన్నికలే ప్రామాణికం అవుతాయి. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయాలని స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య వేదిక కోరుతుంది. స్థానిక ప్రభుత్వాలు పటిష్టంగా ఉంటే గ్రామాలు,పట్టణాలు మరింత అభివృద్ధి చెందుతాయి. 'తుమ్మితే ఊడిపోయే ముక్కు' లాగా స్థానిక ప్రభుత్వాలు ఉన్నంతకాలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటి మీద పెత్తనం చెలాయిస్తాయి. ప్రతిరోజు పరగడుపులాగా స్థానిక ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్లమీద, భిక్ష మీద ఆధారపడి నడిస్తే స్థానిక ప్రభుత్వాలకు స్థానికంగా ఆర్థిక సాధికారత లభించదు. ప్రతిరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎంగిలి మెతుకుల విధిలింపుపై స్థానిక ప్రభుత్వాలు ఆధారపడితే వాటికి స్వాతంత్ర్యం ఉండదు. ప్రస్తుతం దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ కొన్ని రాష్ట్రాలను మినహాయిస్తే ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎమ్మెల్యేల రాజ్యం, ఎంపీల రాజ్యమే నడుస్తుంది. గ్రామాలలో లబ్ధిదారులు ఎంపిక నుంచి మొదలుకొని అంగన్వాడి ఆయాటీచర్ల నియామకం, ఆశావర్గాల నియామకం రేషన్ షాపు డీలర్ల నియామకం వరకు అన్ని స్థాయిలలో ఎమ్మెల్యేల పెత్తనం కొనసాగుతుంది. ఇది మారాలంటే స్థానిక ప్రభుత్వాలకు చట్టబద్ధ అధికారాలు ముఖ్యంగా 73,74 వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు 29అంశాలు అధికారాలు మున్సిపాలిటీలకు కేటాయించవలసిన 18 అంశాలు అధికారాలు పూర్తిగా బదలాయించినప్పుడే స్థానిక ప్రభుత్వాలకు నిజమైన అధికారాలు ఇచ్చినట్టు లెక్క. ఇప్పటివరకు మన ఉభయ తెలుగురాష్ట్రాలలో నామమాత్రం అధికారులు మాత్రమే బదలాయించి మిగతా అధికారాలు అన్ని రాష్ట్రప్రభుత్వాలే తమ వద్ద ఉంచుకున్నాయి. 'ఇంటిముందు పాలన కంటి ముందు ప్రభుత్వం' అనే నినాదంతో స్థానిక ప్రభుత్వాల సాధికారత సమాఖ్య కొందరు మాజీ సర్పంచులు స్థానిక ప్రభుత్వాల సాధికారత పట్ల ఉన్న స్వచ్ఛంద సంస్థలు వ్యక్తుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు ప్రారంభించింది. అధికార కేంద్రీకరణ అవసరం కానీ అది అవినీతి వికేంద్రీకరణగా మారకూడదన్నది కూడా సమాఖ్య ఉద్దేశం. వెంటనే రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న పంచాయితీ మండల జిల్లా పరిషత్ అంచెలలోని మూడు స్థాయిలోని స్థానిక ప్రభుత్వాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తోంది. అలాగే వీలైనంత త్వరగా ఎన్నికలు పూర్తిచేసుకుని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనించాలని స్థానిక ప్రభుత్వాలకు పూర్తి అధికారాలు బదలాయించాలని ఈ సమాఖ్య కోరుతుంది. స్థానిక ప్రభుత్వాల సాధికారత వేదిక పార్టీలకు కులాలకు ప్రాంతాలకు పదవులకు అతీతంగా పనిచేస్తుంది. ●

# పులుల సంఖ్య తగ్గడం జీవ వైవిధ్యానికి ప్రమాదకరం!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

వన్యప్రాణుల్లో రాజసం, ఆహార్యంలో హుందాతనం, అమాయకత్వం, ఠీవి, నడకలో గాంభీర్యం, పరుగులో వాయు వేగం, శరీరంలో శక్తి ఊట, దినచర్యలో చురుకుదనం లాంటి ప్రత్యేక లక్షణాలకు పర్యాయపదంగా పులి జాతి నిలుస్తున్నది. అడవికి రాజు సింహమే అయినప్పటికీ వేగంగా పరుగెత్తడంలో రారాజుగా పులి ముందున్నది. వన్యప్రాణులతో మమేకం అవుతూ, సహజీవనం చేస్తున్న పులి జాతిని అంబరిల్లా స్పీసీస్ లేదా గొడుగు జాతిగా కూడా పిలుస్తారు. అడవుల్లో శాకాహార జంతువులను తన ఆహారం కోసం వేటాడుతూ, ఆ జంతువుల జనాభాను పెరగకుండా చూస్తూ, హరిత వనాలను రక్షించే పరోక్ష విధులను పులులు నిర్వహిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏటా 29జూలై రోజున అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే పాటించడం 2010 నుంచి ఆనవాయితీగా మారింది. పులులను కాపాడుకోవడం, వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025అంతర్జాతీయ పులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం" అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణబాధ్యతలను వివరిం చడం జరుగుతుంది.



ప్రపంచవ్యాప్తంగా కేవలం 13 దేశాల్లోనే పులులు ఉన్నాయి. ఇండియా (3,682 పులుల జనాభా), రష్యా (750), ఇండోనేషియా (400), నేపాల్ (355), థాయిలాండ్ (189), భూటాన్ (151), మలేషియా (150), బంగ్లాదేశ్ (146), మయన్మార్ (22), చైనా (20), వియత్నామ్(05), లావోస్ (02పులులు) అనబడే దేశాల్లోనే పులులు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యధిక పులుల జనాభా భారత్‌లో ఉన్నందున మన 'జాతీయ జంతువు'గా 'రాయల్ టైగర్'ను నిర్ణయించారు. భారత ప్రభుత్వ చొరవతో పులుల జాతిని సంరక్షించడానికి 1973లో 'ప్రాజెక్ట్ టైగర్' 2006లో జాతీయ పులుల సంరక్షణ అథారిటీలను స్థాపించడంతో పాటు 58 టైగర్ రిజర్వులను నిర్వహించడం జరుగుతోంది. భారత్‌లో 2014లో 2,236 పులులు, 2018లో 2,967 పులులు ఉండగా, 2022లో 3,682 పులుల జనాభా ఉన్నది. ప్రపంచ పులుల జనాభాలో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల సంఖ్య వృద్ధిరేటు 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులుల సంఖ్య నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. చర్మం,గోళ్లు, దంతాలు,మాంసం, ఎముకలు, జుట్టు లాంటి అవయవాల కోసం పులులను అక్రమంగా వేటాడి చంపడం జరుగుతోంది. సగటున 15 ఏండ్లు బతికే పులుల బరువు 600 పౌండ్ల వరకు ఉంటుంది. నీటిలో ఈదగలిగే సామర్థ్యం కలిగిన పులులు ఒక పూట 88పౌండ్ల మాంసం తినగలుగు తాయి. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తున్న నవ్య మానవాళి, అవి మానవ ఆవాసాల్లోకి రావడం, సాధు జంతువులపై దాడి చేయడం, మానవులపై సైతం దాడి చేయడంతో నేడు తగిన మూల్యం చెల్లించుకుంటున్నాం. ●

# బీసీ రిజర్వేషన్లు సామాజిక న్యాయదిశగా జరిగేనా?

శ్రీనివాస్ గుండోజు

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒకదాని తరువాత ఒకటిగా అమలు చేసుకుంటూ వెళుతోంది. ఈ క్రమంలోనే బీసీలకు రిజర్వేషన్‌పై ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోంది. అయితే రిజర్వేషన్ల కల్పన అనేది కేంద్రం పరిధిలోనిది కావడంతో ఆలస్యం అవడమో, తిరస్కరణకు గురి కావడమో జరిగే అవకాశాలు ఉన్నందున కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్రంలో బీసీ బిల్లు ఆమోదం జరిగినా జరగకపోయినా రాష్ట్రంలో ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు సాగుతోంది. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలనే ప్రతిపాదన సామాజిక న్యాయం దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించవచ్చు. ఈ లక్ష్యసాధనకోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడం ద్వారా ఈ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేయాలని యోచిస్తోంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, రిజర్వేషన్లు 50 శాతం సీలింగ్‌ను మించకూడదనే నిబంధన ఉంది. ఈ సీలింగ్‌ను దాటడానికి అసాధారణ పరిస్థితులు కలిగి ఉండాలి. ఆధారాలతోకూడిన డేటా అవసరం. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఆర్డినెన్స్ ద్వారా అమలు చేయాలని ప్రతిపాదించినప్పటికీ, ఈ ఆర్డినెన్స్ చట్టబద్ధంగా నిలబడాలంటే సుప్రీంకోర్టు నిర్దేశించిన 'ట్రిపుల్ టెస్ట్' పాటించాల్సిన అవసరం ఉంటుంది. ఈ టెస్ట్‌లో మూడు విధానాలలో ఈ రిజర్వేషన్లు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు భిన్నంగా ఉన్నాయా లేవా అనేది నిర్ధారిస్తారు. ట్రిపుల్ టెస్టులో మొదటిది డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు. బీసీ జనాభా, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయడానికి ఒక స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేయాలి. రెండవది కులాలవారీ గణాంకాలు చేయాల్సి ఉంటుంది. రిజర్వేషన్ కోటాను నిర్ధారించడానికి సమగ్ర డేటా సేకరించాల్సిన అవసరం ఉంటుంది. ఇక మూడవ టెస్టు 50శాతం సీలింగ్ పాటించడం. రిజర్వేషన్ల మొత్తం శాతం 50 శాతాన్ని మించకూడదు, లేదా దీనికి ఆమోదయోగ్యమైన కారణాలు ఉండాలి. ఇవి మొత్తం ట్రిపుల్ టెస్ట్‌లో భాగమైన పరిశీలనలు. ఈ క్రమంలో ఇంకో విషయాన్ని సైతం పరిగణలోకి తీసుకోవాలి. మధ్యప్రదేశ్ కేడర్ ఐఏఎస్ అధికారి తెలంగాణలో ఈ ట్రిపుల్ టెస్ట్ పాసైతేనే 42 శాతం రిజర్వేషన్ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఆర్డినెన్స్ ద్వారా ఈ కోటాను అమలు చేయడం న్యాయపరంగా కష్టమని, పార్ల




మెంట్ ఆమోదం లేకుండా ఇది సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 213(1)(ఎ) ప్రకారం, రాష్ట్రపతి ఆమోదం అవసరమైన బిల్లులపై గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేసే అధికారం లేదని స్పష్టంగా పేర్కొనబడింది. బీసీ రిజర్వేషన్ బిల్లు రాజ్యాంగ సవరణ లేదాకేంద్ర ప్రభుత్వ ఆమోదం అవసరమయ్యే అంశం కాబట్టి, ఆర్డినెన్స్ ద్వారా దీనిని అమలు చేయడం చట్టపరంగా నిలబడకపోవచ్చుననే వాదనలు న్యాయ నిపుణుల నుంచి వెలువడుతున్నాయి. ఈ విషయంలో గవర్నర్ ఆర్డినెన్స్‌ను కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపారని, న్యాయపరమైన సలహాల కోసం ఈచర్య తీసుకున్నారని సమాచారం. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ఆర్డినెన్స్‌పై రాజకీయ విమర్శలు సైతం భారీగానే వెల్లువెత్తుతున్నాయి. కొందరు రాజకీయ నాయకులతో పాటు బీసీ హక్కుల ఉద్యమకారులు సైతం ఈ ఆర్డినెన్స్‌ను 'మోసం' గా అభివర్ణిస్తున్నారు. బీసీ కమిషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, ఆర్డినెన్స్ న్యాయపరంగా నిలబడదని విమర్శించారు. అలాగే, బీఆర్ఎస్ నాయకులు గతంలో తాము 61.19 శాతం రిజర్వేషన్లను ప్రతిపాదించినప్పటికీ, కాంగ్రెస్ నాయకులు హైకోర్టులో కేసులు వేసి దానిని అడ్డుకున్నారని ఆరోపించారు. ఇక బిజెపి రాష్ట్ర నాయకులు సైతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌పై విమర్శలు ఎక్కుపెట్టారు. బీసీ రిజర్వేషన్ల అంశానికి న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని, కాంగ్రెస్ ఇచ్చినహామీని నిలబెట్టుకునే బాధ్యత సైతంకాంగ్రెస్ ప్రభుత్వానిదే అని చేతులు దులుపుకునేలా వ్యాఖ్యలు చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ అమలు కావాలంటే, పార్లమెంట్‌లో చట్టం ఆమోదం పొంది, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సి ఉంటుంది. ఇది రాష్ట్రప్రభుత్వం చేతిలో లేనిఅంశం. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించకపోతే, దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని పీసీసీ చీఫ్ హెచ్చరించారు. అయితే, కేంద్ర మంత్రులు ఈ విషయంలో నిశ్శబ్దంగా ఉన్నారని, బీజేపీ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శలు వస్తున్నాయి. బీసీ రిజర్వేషన్లను నిర్ధారించడానికి కులగణన ఒక కీలకమైన అంశం. తెలంగాణలో ఇటీవల జరిగిన కులగణన సర్వే ఆధారంగా ఈ 42 శాతం కోటాను బీసీలకు ప్రతిపాదించినట్లు ముఖ్యమంత్రితెలిపారు. అయితే, ఈ సర్వే ఎలా జరిగింది, దాని ఆధారంగా రిజర్వేషన్ కోటాను ఎలా నిర్ధారించారనే విషయంపై పారదర్శకత అవసరమని న్యాయ నిపుణులతోపాటు పలు బీసీ నేతలు సైతం అభిప్రాయపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం జనాభా గణనతో పాటు కులగణన చేపడతామని ప్రకటించింది. మొత్తం మీద ఆర్డినెన్స్ ద్వారా 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడం చట్ట పరంగా సంక్లిష్టమైన అంశంగానే భావించాల్సి ఉంటుంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, రాజ్యాంగ నిబంధనలు, పార్లమెంట్ ఆమోదం లేకుండా ఆర్డినెన్స్ న్యాయపరంగా నిలబడకపోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే ఆధారంగా ఈ ప్రతిపాదనను ముందుకు తెచ్చినప్పటికీ, దీనికి కేంద్రప్రభుత్వ ఆమోదం తోపాటు ట్రిపుల్ టెస్ట్ సమగ్ర డేటా సేకరణ అవసరం. బీసీ రిజర్వేషన్ల అమలు సామాజిక న్యాయం దిశగా ఒక ముఖ్యమైన అడుగు అయినప్పటికీ, దీనిని చట్టబద్ధంగా, పారదర్శకంగా అమలు చేయడం అనేది తప్పనిసరి. ●

# విజయవాడ వార్త

## గంబూషియా చేప పిల్లలతో దోమల నివారణ : మునిసిపల్ కమిషనర్

**మంగళగిరి, జులై 28, ప్రభాతవార్త :** గంబూషియా చేప పిల్లలతో దోమల నివారణ సాధ్యమని నగర కమిషనర్ అలీంబాషా అన్నారు. స్వచ్ఛ సంకల్ప ఆంధ్ర ప్రదేశ్ డెంగ్యూ నివారణ, జాతీయ కీటక జనిత రోగ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం గాలిగోపురం ఎదుట గల చీకటి కోనేరులో గంబూషియా చేప పిల్లలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ సునీల్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, మెడికల్ అధికారిణి డాక్టర్ అనూష తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమిషనర్ అలీంబాషా మాట్లాడుతూ నగరంలోని చీకటి కోనేరులో గంబూషియా చేప పిల్లలను వదలడం జరిగిందని, తద్వారా దోమల ద్వారా వచ్చే సీజన్ వ్యాధులను అరికట్టవచ్చున్నారు. గంబూషియా చేప పిల్లలు నీటిలో ఉత్పత్తి అయ్యే దోమల లార్వాను ఆహారంగా తీసుకుంటాయని, దీంతో నీటిలోనే దోమలను నివారించవచ్చు న్నారు. మెడికల్ అండ్ హెల్త్, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 2.20 లక్షల గంబూషియా చేప పిల్లలను నగర పరిధిలోని 48 నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో వదలడం జరిగిందన్నారు.

## వరద ముంపు ప్రాంతాలలో ముందస్తు చర్యలు తీసుకోవాలి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్, జులై 28, ప్రభాతవార్త :** వరద ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. సోమవారం తన పర్యటనలో భాగంగా ఆయన రామలింగేశ్వరనగర్, సాయిరాం కటోఫ్‌సెస్ రోడ్, తారక రామానగర్, రణదీవెనగర్, మెట్లబజార్ ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణానదిలో ప్రవాహం ఎక్కువైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విజయవాడనగరపాలక సంస్థ చేయవల్సిన చర్యలు ఎటువంటివి వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కృష్ణానదిలో నీటి ప్రవాహం ఎక్కువైతే ఏయే ప్రాంతాల నుండి నీరు ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లోకి వస్తాయి. అక్కడ ఇంజనీరింగ్ సిబ్బంది ఏర్పాటు చేసుకోవాల్సిన మోటార్లు, పంప్‌సెట్‌లు, ఆయిల్ ఇంజన్లు, ఎక్కువ సామర్థ్యం గలవి ముందుగానే చేకూర్చుకొని ఉండమని అధికారులను ఆదేశించారు. కృష్ణానదిలో ప్రవాహం ఎక్కువై వరదలుగా మారే అవకాశం ఉన్నప్పుడు ప్రజలకు పునరావాస కేంద్రాలు ఎక్కడనున్నాయో ముందుగానే తెలియపర్చి ఆపద సమయంలో వారికి ఎక్కడికి వెళ్ళాలో తెలియక ఇబ్బంది పడే అవకాశాలు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. దగ్గరలో గల పునరావాస కేంద్రాలు గుర్తించి వాటిలో ప్రజలకు అవసరమయ్యే కనీస సౌకర్యాలు కల్పించేటట్టు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.షమ్ము, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమార్కుల పాలిట ఆయుధం శక్తియాప్

**విజయవాడ క్రైం, జులై 28, ప్రభాతవార్త:** శక్తి హైస్కూళ్ళ లోని విద్యార్థినీ విద్యార్థులతో యాప్ అక్కమార్కుల పాలిట ఆయుధంగా సమావేశాలను నిర్వహించి, వారికి ఆపద మారుతుందని, మహిళల భద్రతకు ప్రభుత్వం సమయాల్లో తీసుకోవాల్సిన జా గ్రత్తలపై (సెల్ఫ్



అత్యంత ప్రాధాన్యతనిస్తోందని సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు పోలీసులు శక్తి యాప్ ఉపయోగాలను మహిళలకు, యువతులకు తెలియచేసి వారి ఫోన్‌లలో శక్తి యాప్‌లన డౌన్ లోడ్ చేయించారు. అదే విధంగా శక్తి బృందాలు పటమట, నిడమానూరు హైస్కూలు, ఎస్ఆర్‌కె కళాశాల, స్టెల్లా కళాశాల, నందిగామ మగాళ్ళు, జెడ్‌పి డిఫెన్స్) గురించి, సోషల్ మీడియా, సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి చిన్న పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాల గురించి, నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ఫోక్సో చట్టం గురించి, డయల్-112, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

## బొల్లినేని వెంకటేశ్వరావుకు ఘన నివాళులు

**తిరువూరు, జులై 28, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో 17న కాలం చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని వెంకటేశ్వరరావుకుఆయన



నివాసంలో విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ క్రమంలో వారి కుమారులు బొల్లినేని ప్రసాద్, బొల్లినేని రాజాలను పరామర్శించారు. ఈ నివాళి కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షులు గద్దె వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు దుబ్బాక వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ షేక్ హుస్సేన్, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ గొల్లమండల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి శ్రీకాంత్‌పై కోర్టు ధిక్కారకేసుకు సిద్ధం

**విజయవాడ, జులై 28, ప్రభాతవార్త :** ఆంధ్రకబడ్డి అసోసియేషన్ అధ్యక్షుడిగా వున్న నాకు తెలీకుండా, స్పోర్ట్స్ నిబంధనలకు విరుద్ధంగా మే 17న కొత్త కార్యవర్గాన్ని నియమించిన సెక్రటరీ యలమంచిలీ శ్రీకాంత్ పై తాము కోర్టు ధిక్కార కేసు నమోదు చేయబోతున్నామని ఆంధ్రకబడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు గౌలుగురి



వెంకట రెడ్డి మీడియాకు తెలిపారు. సోమవారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ మే 17న శ్రీకాంత్ అడ్డదారిలో నియమించిన కొత్త కార్యవర్గ ం చెల్లదంటూ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ప్రదర్శించారు. కోర్టు తీర్పు శ్రీకాంత్‌కు అనుకూలంగా లేదని తెలిసి ఆంధ్ర ప్రొ కబడ్డి పేరిట విజయవాడలో సెలక్షన్స్ పెట్టి హడావుడి చేస్తున్నాడని ఆరోపించారు. శ్రీకాంత్ కోర్టుకు సమర్పించిన తప్పుడు అఫిడవిట్లో సంతకాలు చేసిన 26 మంది పై కూడా కోర్టు ధిక్కార కేసు పెడతామన్నారు.

## కోటక్ మ్యూచువల్‌ఫండ్ కోటక్ యాక్టివ్ మొమెంటం ఫండ్ ప్రారంభం


**విజయవాడ, జులై 28, ప్రభాతవార్త :** కోటక్ యాక్టివ్ మొమంటం ఫండ్ ను మార్కెట్లో ప్రారంభించామని కోటక్ మహీంద్రా అసెట్ మేనేజెమెంట్ కంపెనీ లిమిటెడ్ ఎండి నిలేష్ షా ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీంగా వుండే ఈఫండ్ అంతరంగికంగా అభివృద్ధి చేసిన ప్రత్యేక మోడల్ ఆధారంగా ఆదాయ వృద్ధి చూపుతున్న షేర్లను గుర్తించి వాటిలో పెట్టుబడి పెట్టే లక్ష్యంతో రూపొందించామన్నారు.

## ఫ్రెష్ బస్ ఎలక్ట్రిక్ బస్సుల్లో స్లీపర్ సదుపాయం

**విజయవాడ, జులై 28, ప్రభాతవార్త :** గతమాసం జూన్లో విశాఖపట్నం- విజయవాడ- గుంటూరు మధ్యన సీటింగ్ సౌకర్యంతో ప్రారంభించిన ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టిన తాము ఇపుడు ఎలక్ట్రిక్ వాహనాలను స్లీపర్ సదుపాయంతో ఆవిష్కరించామని ఫ్రెష్‌బస్ ఎలక్ట్రిక్ బస్సు వ్యవస్థాపకులు సిఇఓ సుధాకర్ చిర్రాప్రకటించారు. సుదీర్ఘ ప్రయాణాలకు కాస్త విరామంగా విశాఖ- విజయవాడ- గుంటూరు నకు రాజమండ్రి వద్ద మిడ్‌పాయింట్ ఏర్పాటు చేశామని, అక్కడ ప్రయాణీకులకు రుచికరమైన తాజా ఆహారం, శుభ్రమైన వాష్‌రూం సదుపాయం కలిగిస్తామన్నారు. పరిశుభ్రంగా, నిశ్శబ్దంగా పనిచేసే ఎయిర్‌కండీషనర్డ్ క్యాబిన్లతో విశాలమైన స్లీపర్‌బెర్తులు, ఉచిత స్నాక్స్, పానీయాలు తమ సిబ్బంది అందిస్తారన్నారు.

## కౌలురైతుల పట్ల కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

**ఎ కొండూరు, జులై 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సమగ్రమైన కౌలు చట్టాన్ని తోనం తీసుకురావాలని కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని కౌలు రైతుల సంఘ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ విమర్శించారు. ఎ కొండూరు మండల కేంద్రంలో సచివాలయం వద్ద సోమవారం డేవిడ్ మీడియాతో రావాలని అలాగే గ్రామ సభల్లో కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఆర్‌బిఐ నిబంధనలను దృష్టిలో పెట్టుకుని రూ.2 లక్షల వరకు హామీలేని పంట రుణాలు అందించాలని భూమిలేని ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపచేసి రూ.20వేలు పెట్టుబడి సాయం అందించాలని డేవిడ్ ప్రభుత్వాన్ని డిమాండ్



మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా కౌలు రైతు గుర్తింపు కార్డులు జారీ చేయకపోవడం వల్ల ఈ కౌలు రైతులకు పంటల భీమా పథకం వర్తింపచేసే అవకాశం కూడా లేదని అలాగే భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పంటలు విక్రయించుకోవడానికి అవకాశం లేదని రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం సమగ్ర కౌలు రైతు చట్టాన్ని తక్షణమే తీసుకుని చేశారు. ప్రకృతి విపత్తుల్లో పంట నష్టపోయిన ఇన్‌పుట్ సబ్సిడీ పంటల భీమా పథకాన్ని కౌలు రైతులకు అందించి ఆదుకోవాలని డేవిడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు టి.సంగీతరావు, బి.వెంకటేశ్వరరావు, బాలస్వామి, సిపిఐ మండల కార్యదర్శి ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని సచివాలయం సెక్రటరీకి తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని అందచేశారు.

## పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్‌కు

# 96 ఫిర్యాదులు

**నకరికల్లు, జులై 28 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ కె శ్రీనివాసరావు నిర్వహించిన గ్రీవెన్స్‌కు మొత్_ం



96 ఫిర్యాదులు అందాయి. అత్యధికంగా వాటిలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం, తదితర సమస్యలకు సబంధించి ఆర్జీలు వచ్చాయని ఎస్పీ తెలిపారు. ఆయా సమస్యలకు సంబంధించి తమ పరిధిలో పోలీస్‌అధికారులు తగిన శ్రద్ధ చూపాలన్నారు. తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. దేచవరం గ్రామానికి చెందిన సిరికొండ నాగలక్ష్మికి 2020లో వివాహం జరిగిందని, మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనకు అన్యాయంచేసారని న్యాయం చేయాలని కోరారు. పమిడిపాడు గ్రామానికి చెందిన షేక్ ఆదం వలి తనను అప్పు, వడ్డీ పేరుతో గ్రామానికిచెందిన వ్యక్తి వేధిస్తున్నారని, అడ్డం ఉన్న కారణాంగా అస్సలు కొంత వడ్డీ చెల్లించటం జరిగిందని న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా డ్వాక్రా గ్రూపులకు సంబంధించి జరిగిన మోసాలను బాధితులు ఎస్పీకి తెలిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి : బాపట్ల జిల్లా ఎస్పీ

**బాపట్ల, జులై28, ప్రభాతవార్త:** అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన



కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలని అదేశాలు ఇచ్చారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తితగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 60 మంది అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజ నేయులు, చీరాల డిఎస్పి మోయిన్, రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యబీమాపై వృద్ధుల అనాసక్తి

**విజయవాడ, జులై 28, ప్రభాతవార్త :** ఆరోగ్య బీమా పొందేందుకు వృద్ధులు తగిన శ్రద్ధ చూపట్లేదని, క్యాటరాక్ట్ చికిత్స తర్వాత బీమా లేకపోతే దృశ్యమాన్యత తగ్గుతుందని, బీమా తీసుకుంటే కంటిసంరక్షణ నాణ్యత పెరుగుతుందని లాన్సెట్ అధ్యయన ప్రధాన రచయిత ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల కన్సల్టెంట్ నేత్ర వైద్యులు డా బ్రిజేష్ టక్కర్, మరో అధ్యయన రచయిత డా రాజ్ నారాయణ్‌లు ప్రకటించారు. తమ పిశోదన ఫలితాలపై వారు మాట్లాడుతూ ప్రతి 20 మంది వృద్ధుల్లో ముగ్గురికి మాత్రమే ఆరోగ్యబీమా వుందన్నారు. క్యాటరాక్ట్ చికిత్స మెరుగైన దృశ్య ఫలితాలు బీమా కవరేజ్‌పై ఆధారపడి వుంటాయన్నారు. ప్రైవేటు బీమాతో పోలిస్తే ప్రభుత్వ రంగ బీమా నుండి చికిత్సకు కొద్దిరోజులు వేచివుండాల్సి వస్తుందన్నారు.

## ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలి : కమిషనర్

**విజయవాడ కార్పొరేషన్, జులై 28, ప్రభాతవార్త:** ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి ఎవరు ఫిర్యాదు చేశారో వారి వద్దకు వెళ్ళి సమస్యను అర్థం చేసుకొని ఆ సమస్యకు అర్థవంతమైన పరిష్కారాన్ని చూపించి శాశ్వతంగా సమస్య తలెత్తకుండా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని సంబంధించినవి-11, ఇంజనీరింగ్-7, రెవిన్యూ-2, ఎస్టేట్-2, పిఐయుసిడి-1, హార్టికల్చర్-1 మొత్తం 24 ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్



అధికారులను మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం ప్రధాన కార్యాలయంలో, జోనల్ కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 24 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళికకు ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, డిప్యూటీ కమీషనర్ రెవిన్యూ జి.సృజన, జాయింట్ డైరెక్టర్ అమృత్, డాక్టర్ లత, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి, పి.సత్యన్నారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, బయోలజిస్ట్ కామేశ్వరరావులు పాల్గొన్నారు.

## టిటిడిలో వేద పండితులచే ఉక్త హోమాలు,కుంభారాధనలు

**విజయవాడ, జులై 28, ప్రభాతవార్త:** టిటిడికి అనుబంధంగా ఉన్న విజయవాడ, పున్నమితోట లోని టిటిడి, వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం నుండి అష్టబంధన జీర్ణోద్ధారణ మహా సంప్రోక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి 12 సంవత్సరాలకు



ఒకసారి అష్టబంధన మహా సంప్రోక్షణ చేపట్టడం ఆచారంగా వస్తోంది. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నవగ్రహారాధన, నవగ్రహ మఖం, ప్రధాన హోమం, సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు ఉక్త హోమములు, కుంభారాధనలు అభిమంత్రణములను వేద పండితులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు మల్లిఖార్జునరావు, లలిత, తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణ, శశికిరణ్, ఆనంద్, భక్తులు, న్యాయ వాదులు విజయ్ కుమార్, పడవల ఏడుకొండలు, ప్రసాద్, వేణు, వెంకటేశ్వరరావు, ప్రసాద్‌రెడ్డి, వెన్నా నారాయణరావు, ఆలయ సిబ్బంది, వేదపండితులు పాల్గొన్నారు.

## సాకారం కానున్న వరికపూడిసెల ప్రాజెక్టు

### రూ.14.81 కోట్లు నిధులు మంజూరు

**మాచర్ల, జులై 28 ప్రభాతవార్త:** ఏడు దశాబ్దాల కల వరిపూడిసెల ప్రాజెక్టు కల సాకారం కానుంది. అనేక ఇబ్బందులను దాటుకుని ప్రాజెక్టు నిర్మాణానికి కీలక అడ్డుకట్టగా ఉన్న ఫారెస్టు క్లియరెన్సుకు చెల్లించాల్సిన నగదు రూ.14 కోట్ల 81 లక్షలను ప్రభుత్వం అటవీశాఖ ఖాతాలో జమ చేసింది. దీంతో మూడు నియోజకవర్గాల ప్రజల జీవన ప్రమాణాలతో ముడిపడి ఉన్న వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి వడివడిగా అడుగులు పడనున్నాయి. తాగు, సాగు నీటికి ఇక లోటు ఉండదు. ఈ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత



ఇచ్చిన ఏపీ సీఎం చంద్రబాబు ప్రాజెక్టుకు నిధులు కేటాయించడంలో చొరవ చూపిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ప్రజలు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**విజయపురిసౌత్, జులై 28 ప్రభాతవార్త:** విజయపురి సౌత్‌లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటారు. నేపాల్‌లోని పొక్రాలో నిర్వహించిన హిండో-నేపాల్ ఇంటర్నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో ఏపీఆర్‌డీసీ విద్యార్థులు వివిధ విభాగాల్లో రాణించారు. రన్నింగ్ విభాగంలో జొన్నలగడ్డ నాగరవీంద్ర (200 మీటర్లు), అంజినాయక్ (100 మీటర్లు), హరినాయక్ లాంగ్‌జంప్‌లో బంగారు పథకాలు గెలుపొందారు. అటు విద్యలోను, ఇటు ఆటల్లోనూ రాణించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ షేక్ నయీమ్‌భాను అభినందించారు. తోటి విద్యార్థులు కూడా వీరిని ఆదర్శంగా తీసు కోవాలని, విద్యార్థులు కేవలం చదువుల్లోనే కాక, అన్ని రంగాల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు.



## విజయవంతమైన స్వదేశీబ్రాండ్ తెనాలి డబుల్‌హార్స్

**అమరావతి, జులై 28, ప్రభాతవార్త :** దేశంలో పట్టణ వినియోగదార్లకు ఇన్స్ట్ మార్ట్ వంటి ప్లాట్‌ఫాంలలో నాణ్యమైన ప్రీమియం పప్పులకు బ్రాండ్‌గా డబుల్‌హార్స్ నిలిచిందని డబుల్‌హార్స్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. బెంగుళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రివ్యూ చెబుతూ ఈ మినపప్పును వాడాను, చాలా బాగుందని చెప్పారని, ఇదేరీతిలో చాలామంది తమ అభిప్రాయాలను డబుల్‌హార్స్ బాగుందని చెబుతూ కొనుగోలు చేస్తున్నారన్నారు.

## రాయల్‌స్టాగ్ బూమ్‌బాక్స్ నుండి సజ్‌నామేరా

**విజయవాడ, జులై 28, ప్రభాతవార్త :** బ్రాండ్‌ఫ్లాగ్ సిప్మ్యూజిక్ ఐపి యూనివర్శల్ మ్యూజిక్ గ్రూప్ సహకారంతో తాజా శ్రేణితో వచ్చినట్లు రాయల్‌స్టాగ్ బూమ్‌బాక్స్ ఒరిజినల్స్ ప్రతినిధులు వెల్లడించారు. మెలోడి, హిప్‌హప్‌ల మిశ్రమంగా విలక్షణ ఫార్మట్‌తో పెహలే జైసీ బాత్ నహీ, హుడీ, మొహబ్బత్, ఇంతిహాన్ వంటి ట్రాక్స్‌తో విజయవంతమైన తాము నీతిమోహన్, పాంథర్, రావాటర్ నటించిన ఒరిజినల్ సజనామేరాను ప్రారంభించామన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**తుళ్ళూరు, జులై 28, ప్రభాతవార్త :** దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తుళ్ళూరు మండలం వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం తుళ్ళూరు మండల పరిధిలో చెరువులు, నీటి కుంటల్లో జంభూషియా చేపలను వదిలే కార్యక్రమం నిర్వహించారు. మండలంలో మొత్తం 23నీటి నిల్వకుంటలను గుర్తించగా, వాటిలో తొలిదశగా 9ప్రాంతాల్లో ఈ చేపలను వదిలినట్లు తెలిపారు.ఎ

# జనసేన కార్యకర్తలకు ప్రాధాన్యత ఎక్కడ..?

## నియోజకవర్గంలో కుచించుకుపోతున్న జనసేన పార్టీ
## పార్టీ హైకమాండ్ నియోజకవర్గంపై దృష్టి సారించాలి
## నామినేటెడ్ పదవుల్లో జనసేనకు మొండి చేయి
## జనసేన నాయకులు ధ్వజం

**పొన్నూరు, జూలై 28,ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు, నాయకులకు పొన్నూరు నియోజకవర్గంలో ఎలాంటి గుర్తింపు దక్కడం లేదని జనసేన పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. స్థానికంగా జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి(జనసేన, టిడిపి, బిజెపి) ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా



పనిచేశారన్నారు. జనసేన పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను కనీవినీ ఎరుగని రీతిలో అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని ఏ మండలంలో కూడా జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి ప్రాధాన్యత దక్కపోవడం విచారకరమన్నారు. నియోజకవర్గంలో ఉన్నటు వంటి నామినేటెడ్ పదవులు అయినటువంటి విద్యామండలి, నీటి సంఘాలు, అభివృద్ధి కమిటీలు వ్యవసాయ మార్కెట్‌యార్డు, దేవాలయాలు, సొసైటీల ఛైర్మన్ల విషయంలో కూడా జనసేనకు మొండి చేయి చూపించార న్నారు. నియోజకవర్గంలోని పెదక ాకాని, చేబ్రోలు, పొన్నూరు మండల, పట్టణ పార్టీ అధ్యక్షులతో ఎలాంటి సంప్రదింపులు కూడా జరపకుండా నామినేటెడ్ పదవులపై స్వంత నిర్ణయాలు తీసుకొని తన అనుమాయులకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుంద న్నారు. వడ్రాణం మార్కండేయబాబు రాష్ట్ర కార్యదర్శి, స్టేట్ అర్బన్ పైనాన్స్ డైరెక్టర్ పదువులు పొంది, మళ్ళీ ఆయన పచ్చలతాడిపర్రు సొసైటీకి ఆయనన సతీమణిని ఛైర్మన్‌గా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన అని అన్నారు. పార్టీలో 10సంవత్సరాల నుంచి కష్టపడిన కార్యకర్తలు అడుగుతున్న పొన్నూరు మండలంలోని మునిపల్లె సొసైటీ, చేబ్రోలు మండలంలోని వేజండ్ల సొసైటీ కాకుండా పీఏసి స్వలాభం కోసం పచ్చలతాడిపర్రు సొసైటీకి ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో ఏ ప్రభుత్వ కార్యాలయంలో కూడా ఎలాంటి గుర్తింపు లేకపోవడం విచారకర మన్నారు. జనసేన పార్టీ జిల్లా కార్యాలయం నుంచి అధికారికంగా వచ్చిన ఏ ఆదేశాన్ని పొన్నూరు నియోజకవర్గంలో పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు జరుగుతున్నా యన్నారు. దీని వల్ల నాయకులు, కార్యకర్తలు అసంతృప్తిలో ఉన్నారన్నారు. అంతేకాకుండా జనసేన పార్టీ రోజు రోజుకు కుచించుకు పోతుందన్నారు. నియోజకవర్గంలో ఏకపక్ష నిర్ణయాలతో ముందుకెళ్ళేటట్లయితే జనసేన పార్టీకి తీరని నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా జనసేన పార్టీ అధిష్టానం పొన్నూరు నియోజక వర్గంపై దృష్టి సారించి పార్టీ బలోపేతానికి కృషి చేసేవిధంగా పార్టీని గాడిలో పెట్టాలని, కూటమి ధర్మం ప్రకారం నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రాధాన్యత ఇచ్చేవిధంగా పార్టీ హైకమాండ్ చిత్తశుద్దిని చూపాలని నాయకులు కోరుతున్నారు. సమావేశంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి వల్లంశెట్టి శ్రీధర్, పట్టణ, మండల, చేబ్రోలు, పెదకాకాని మండలాధ్యక్షులు షేక్ కరీముల్లా, నాగిశెట్టి సుబ్బారావు, చందు శ్రీరాములు, వీరెళ్ళ వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మేకల రామయ్య, వెల్లలూరు గ్రామ అధ్యక్షుడు సూదా వసంత్, మండల ఉపాధ్యక్షుడు యక్కటి రామయ్య, సేవా సమితి అధ్యక్షుడు మాదాసు అప్పారావు తదితరులున్నారు.

# మైదవోలు, కొండవీడు, కొత్తపాలెం గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు

## రూ.24లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు,డ్రైన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**యడ్లపాడు, జులై 28, ప్రభాతవార్త :** ప్రముఖ పర్యాటక కేంద్రం కొండవీడుకు ఈ నాలుగేళ్లలో పూర్వవైభవం తీసుకురావాలన్న కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉందని, గత పాలకులు షో చేశారు తప్ప



ప్రజలకు రాష్ట్రానికి చేసిందేమీ లేదని మాజీ మంత్రి శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. ప్రజల గురించి పట్టించుకోని వారిని నమ్మి గతంలో ఎంత నష్టపోయారో, భూముల ధరలు ఎంత కోల్పోయారో ప్రజలు ఇప్పటికైనా తెలుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి తెలుగు దేశం పార్టీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని మైదవోలు, కొండవీడు, కొత్తపాలెం గ్రామాల్లో పర్యటించారు. కొండవీడు, మైదవోలులో 24లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు,డ్రైన్లు ప్రారంభించిన అయన కొత్తపాలెంలో మంచినీటి ప్లాంట్‌ను ప్రారంభించారు.

**చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే వైసీపీవారికి మేలు జరుగుతుంది :** సుదీర్ఘకాలం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే టీడీపీ వారితోపాటు వైసీపీ వారికి కూడా మేలు జరుగుతుందన్న ప్రత్తిపాటి. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చి భూములధరలు పెరిగి అందరికీ మంచి ఆదాయం వస్తుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దూరదృష్టితో అలోచించే చంద్రబాబు నాయకత్వాన్ని సమర్ధిస్తున్నారన్నారు. కొండవీడు సహా మండలంలోని పంచాయితీలన్ని టీడీపీ మిత్రపక్షాలే గెలవాలంటే అందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. ఒక్కసారి అని నమ్మి ఓటు వేసినందుకు గ్రామాల్లో ఒక్క మంచి పని ప్రజలకు ఉపయోగపడే పని చేయలేదన్నారు. కొండవీడు ఉత్సవాలు రాష్ట్ర స్థాయిలో నిర్వహించేలా ప్రభుత్వంతో మాట్లాడుతానని, చంద్రబాబు నాయకత్వంలో కోటను ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతామని స్పష్టంచేశారు.

**మారిన రాజకీయాలకు అనుగుణంగా అందరూ మారాలి :** అదిపత్యం ధోరణి వదిలేసి, అభివృద్ది కోసం పనిచేయాలని, పదిహేను ఏళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే ప్రజల జీవితాలే మారుతాయని, మన బిడ్డల భవిష్యత్ బాగుపడుతుందన్నారు. గతంలో టీడీపి రాష్ట్రానికి ప్రజలకు ఎంతో మేలు చేసిందని, చేసింది చెప్పుకోలేకనే ఓడిపోయామన్నారు. దుర్మార్గపు పార్టీ మరలా అధికారంలోకి రాకుండా ఉండాలంటే నాయకులు వ్యక్తిగత ప్రయోజనాలు పక్కన పెట్టి రాష్ట్ర భవిష్యత్ కోసం పనిచేయాలన్నారు. పేదరికం లేని సమాజం కోసమే చంద్రబాబు పీ.4 పధకాన్ని తీసుకొచ్చారన్నారు. పంతాలు పట్టింపులు లేకుండా మారిన రాజకీయాలకు అనుగుణంగా గ్రామ, మండల నాయకులు కూడా మారాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జువ్వాజి మధన్ మోహన్, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, వీరారెడ్డి, పోతురాజు, వెంకటేశ్వర్లు, సిలారు, రంగారావు, దుర్గారావు, రామారావు గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యు డిగ్రీ 2వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై28, ప్రభాతవార్త:** వర్సిటీల పరిధిలో డిగ్రీ కోర్సుల 2వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సోమవారం తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు విడుదల తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె.రత్న షీల ామణి, డిగ్రీ పరీక్షల తాత్కాలిక కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.వి.కృష్ణారావు, సిఇ శివప్రసాద రావు, నోడల్ ఆఫీసర్ రెడ్డి ప్రకాశరావు, రిజల్ట్ ప్రోగ్రామింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



చేశారు. ఈ పరీక్షలకు 9991 మంది హాజరుకాగా వారిలో 5642మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఫలితాలను ఏఎన్‌యు వెబ్‌సైట్‌లో పొందుపర్చామని వివరించారు. ఈ సందర్భంగా ఏసిఇ ఎ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫలితాలకు సంబందించి రీవాల్యుయేషన్, పర్సనల్ వెరిఫికేషన్‌కు దరకాస్తు చేసుకునే వారు ఆగస్టు 11వ తేదీలోగా రీవాల్యుయేషన్‌కు /పర్సనల్ వెరిఫికేషన్‌కు రూ.1490లు చెల్లించా లన్నారు. ఈ సందర్భంలో

**బియిడి 4వ సెమిస్టర్ ఫలితాలు విడుదల**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో బియిడి కోర్సుకు మే నెలలో జరిగిన 4వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ ఎ.శివప్రసాదరావు విడుదల చేశారు. 6919మంది పరీక్షలు రాయగా వారిలో 6009మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. రీవాల్యుయేషన్‌కు రూ. 1860, పర్సనల్ వెరిఫికేషన్‌కు రూ.2190లు చెల్లించి దరకాస్తులు చేసుకోవాలని సిఇ సూచించారు.

# పిజిఆర్ఎస్‌కు 7అర్జీలు

**పొన్నూరు, జూలై 28,ప్రభాతవార్త:** ప్రతి సోమవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కు వివిధ సమస్యలకు సంబంధించి ఏడు అర్జీలు అందినట్లు తహాశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్



తెలిపారు. వాటిలో రెవెన్యూకు సంబంధించి మూడు అర్జీలు, సర్వేకి సంబంధించి ఒక అర్జీ, ఆర్అండ్‌బికి సంబంధించి రెండు అర్జీలు, హౌసింగ్‌కు సంబంధించి ఒక అర్జీ వచ్చినట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి అర్జీలను సంబంధిత శాఖలకు పంపినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్ చక్కటి వేదిక అని చెప్పారు. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ఇక్కడే ఉండడం వల్ల ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించుకు నేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, ఎఎస్ఓ నల్లాని ప్రసాద్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగదాటి శ్రీనివాస్ తదితరులున్నారు.

# నాదెండ్ల సొసైటీ అధ్యక్షునిగా నల్లమోతు హరిబాబు ప్రమాణ స్వీకారం

**నాదెండ్ల, జులై 28, ప్రభాతవార్త:** నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడిగా నల్లమోతు హరిబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు సొసైటీ సభ్యులకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జోనల్‌మేనేజర్ దగ్గుమల్లి హరగోపాల్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు,



టిడిపి నాయకులు, బండారుపల్లి సత్య నారాయణ, సాయిబాబు, జవ్వాజి మదన్‌మోహన్, వీరారెడ్డి, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, బిజెపి నాయకులు జయరామిరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పాల్గొని హరిబాబును ఎన్నికైన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**యడ్లపాడు, జులై 28, ప్రభాతవార్త :** ద్విచక్ర వాహనం అజాగ్రత్తగా నడపటంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన సంఘటన అదివారం చోటుచేసుకుంది. సంఘటన సంబంధించి ఎస్సై టి శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మేడికొండూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన దువ్వలపూడి ఏసుబాబు(25) ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడని, ఇందులో మిగిలిన ఇద్దరు



వ్యక్తులకు తీవ్రగాయాలయ్యి చికిత్స పొందుతున్నారని, వారికి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలుపుతున్నారని తెలిపారు.

# నివేశనా స్థలాల అర్జీలు అన్‌లైన్ కావటం లేదు పరిశీలించండి

## తహశీల్దార్ విజయశ్రీకి వినతి పత్రం అందజేత

**యడ్లపాడు, జులై 28, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలకు చెందిన వారికి ప్రభుత్వం స్వీకరిస్తున్న నివేశనా



స్థలాల అర్జీలు అన్‌లైన్ కావటం లేదని వాటిని పరిశీలించాలని తహశీల్దార్ విజయశ్రీకి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ గత ప్రభుత్వం నివేశనా స్థలాలకు అర్జీలు అందజేయటం జరిగిందని, అప్పుడు వాటిని వారు అన్‌లైన్ చేసి చివరికి స్థలాలు కేటాయించలేదని, వాటి కారణంగా మరలా అర్జీలు అన్‌లైన్ అవ్వటం లేదని, గత అన్‌లైన్‌లో ఉన్న మా పేర్లు తొలగించి మరలా అన్‌లైన్ అవ్వటానికి అవకాశం కల్పించాలని కోరారు. అర్జీ అందజేసిన వారిలో బి అంజలి, ఎ శిరీషా, జి శివ, షేక్ కరీమూన్, ఎల్ మేరీకుమారి తదితరులు ఉన్నారు.

# వైద్య శిబిరంకు సందర్శించిన తాత్కాలిక రెక్టార్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై28, ప్రభాతవార్త:** వర్సిటీ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గుంటూరులోని మెడెక్స్ కంటి ఆసుపత్రి సహకారంతో సోమవారం ఉచిత కంటి పరిక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తాత్కాలిక రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి ఆరోగ్యం పట్ల విశ్వవిద్యాలయం బాధ్యతగా వ్యవ హరిస్తుందన్నారు. అందులో భాగంగా



వివిధ ఆసుపత్రులకు వెళ్ళి వైద్య సేవలను పొందడం కొంత సమయం, ఆర్థికంగా ఇబ్బందుల ఉండటంతో వాటిని దృష్టిలో పెట్టుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. సుమారు 200మంది విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొని పరీక్షలు చేయించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు అందిచేందుకు వర్సిటీ ప్రణాళికలు సిద్దం చేస్తుందని వివరించారు. ఈ వైద్య శిబిరాన్ని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ బి.యస్.జిమ్మిరాణి, డాక్టర్ రమణమూర్తి, మెడెక్స్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ మాధవిలత, సిబ్బంది పాల్గొన్నారు.

# గాంభూషియా చేపల పంపిణీ

**పొన్నూరు, జూలై 28,ప్రభాతవార్త:** దోమల పుట్టుక నివారణ కోసం గాంభూషియా చేపలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం చెప్పారు. జిల్లాలోని అన్ని సబ్ యూనిట్ కార్యాలయాలకు



గాంభూషియా చేపలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ చేపలను నిలకడగా ఉన్న నీటిలో విడుదల చేయడం ద్వారా దోమ లార్వాలను భుజించడం ద్వారా దోమల యొక్క ఉత్పత్తి తగ్గుతుందన్నారు. ఒక చేప రోజుకు 80నుంచి 300 దోమల లార్వాలను తింటుందన్నారు. తద్వారా పెద్ద దోమలు కాకుండా జైవిక విధానము ద్వారా దోమలను ఉత్పత్తి తగ్గించడానికి అవకాశం కలుగుతుందన్నారు. తద్వారా దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాలైన వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, బోధకాలు, మెదడువాపు, చికా వైరస్ వంటి వ్యాధులు వ్యాప్తిని నిరోధించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, అభివృద్ధి అధికారి మహమ్మద్ జయనుల్లాఖాన్, తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన వేణుబాబు కుటుంబసభ్యులకు రూ.2లక్షల చెక్కునుఅందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల, జులై 28, ప్రభాతవార్త:** నాదెండ్ల గ్రామానికి చెందిన గోరంట్ల వేణుబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాగా వేణుబాబు ఇఫ్కో కంపెనీవారు అందిస్తున్న సంకటహరణ భీమా పధకంలో పాలసీ తీసుకొని ఉన్నారు. కాగా ఆ కంపెనీకి



చెందిన సేల్స్ ఆఫీసర్ లోకేష్. మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతులమీదుగా వేణుబాబు కుటుంసభ్యులకు రూ 2లక్షల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలు పురమిత్ర యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## మునిసిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు

**చిలకలూరిపేట, జులై 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ



సేవలను ప్రజలు మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం పురమిత్ర యాప్‌ను ప్రవేశపెట్టిందని మున్సిపల్ కమీషనర్ శ్రీహరి బాబు తెలిపారు. ఇంటిపన్ను, నీటిపన్ను చెల్లింపులు, మొబైల్ రీచార్జి వంటి 150 రకాల పౌర సేవలను ఈ యాప్‌ద్వారా ఒకేచోట పొందవచ్చు నని కమీషనర్ వివరించా రు. ఈ యాప్ ఉపయోగించడం ద్వారా కార్యాలయాల చుట్టు తిరగవలసిన అవసరం లేకుండా ప్రజలు సులభంగా సేవలు పొంద వచ్చునని అన్నారు. ఇది సమా యాన్ని ఆదా చేయడమే కాకుండా ఖర్చును కూడా తగ్గిస్తుందని కమీషనర్ వివరించారు. ప్రజలందరూ ప్లేస్టోర్ నుండి పురమిత్ర యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఈ సేవలను ఉచితంగా పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వేద, వికాస్ పాఠశాలలలో ఘనంగా ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

**చిలకలూరిపేట, జులై 28, ప్రభాతవార్త:** పట్టణంలోని వేద పాఠశాల, వికాస్ పాఠశాలలలో సోమవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా వేద పాఠశాలలో చదువుతున్న విద్యార్ధిని, విద్యార్దులు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పెర్సి స్వరూప మాట్లాడుతూ ప్రకృతి మీద ఆధారపడే మానవుడు తన భౌతిక అవసరాల కోసం ప్రకృతిని నాశనం చేయడం, తద్వారి మానవ మనుగడకు ప్రశ్నార్ధకంగా చేస్తున్నా డని తెలిపారు. వీటన్నింటికి కారణం మన అవసరాల కోసం విచ్చలవిడిగా వాహనాలు వాడటం, వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు అధికంగా ఉపయోగిం చడం, పారిశ్రామిక రంగంలో వచ్చిన వ్యర్ధ పదార్ధాలు నీటిని, గాలిని, భూమిని కలుషితం చేయడం వల్ల ప్రకృతి నాశనం అవుతుందనే సత్యాన్ని గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్యదీప్తి, ఆపరేషనల్ డైరెక్టర్ జోసెఫ్, ప్రిన్సిపల్ డానియేల్, శ్రీలక్ష్మి, పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదే విధంగా వికాస్ పాఠశాలలో ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా దానికి సంబందించిన సాంస్కృతిక కార్యక్ర మాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు దండా పవన్‌కుమార్, దండా రోజశ్రీ, ప్రిన్సి పల్ శ్యాంబాబులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. డైరెక్టర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ పిల్లలలో చిన్ననాటినుంచే ప్రకృతి పట్ల ప్రేమ, భాద్యతాభావం పెంపొందించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి మనిషి భాధ్యత అని, చిన్న చిన్న చర్యలు కూడా పెద్ద మార్పుకు దారితీస్తాయని వివరించారు.

# విజ్ఞాన్స్‌లో స్పేస్ సైన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం

**పొన్నూరు, జూలై 28, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ ఆర్థిక సౌజన్యంతో స్పేస్ సైన్స అండ్ టెక్నాలజీ సెంటర్ ఆఫ్ ఎక స్లెన్స్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభి వృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాపులు, సెమినార్‌లు, ఇండస్ట్రీ అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితోపాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ




చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్యలు రిబ్బన్ కట్ చేసి సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ-హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్‌ల మధ్య అవగాహనా ఒప్పందం కూడా కుదిరిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ పావులూరి సుబ్బారావుతో వర్సిటీ వీసి పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు అవగాహనా ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. వీసీ నాగభూషణ్ మాట్లాడుతూ ఈ అవగాహనా ఒప్పందం వల్ల ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను సులభతరం చేయవచ్చునన్నారు. ప్రస్తుతం రక్షణ, అంతరిక్ష రంగాలు ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులు, అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామ న్నారు. పరస్పర ఆసక్తికరమైన అత్యాధునిక రంగాల్లో విద్యా, పరిశోధన సహకారం ద్వారా కొత్త ఆవిష్కరణలు, సాంకేతి పురోగతిని ప్రోత్సహిస్తామన్నారు. నాణ్యమైన పరిశోధనా పత్రాలను ప్రచురించడం, జాతీయ, అంతర్జాతీయ పేటెంట్లను పొందేలా కృషి చేస్తామన్నారు. అనంత్ టెక్నాలజీస్ ఛైర్మన్ డాక్టర్ పావులూరి సుబ్బారావు మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహ నా ఒప్పందం కుదుర్చు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను రక్షణ, స్పేస్ టెక్నాలజీల వైపు ప్రోత్సహించడం తోపాటు వారికి ఆయా రంగాల్లో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. విజ్ఞాన్స్ వర్సిటీ ఈసీఈ డిపార్టుమెంట్‌లోని ఇద్దఉ అధ్యాపకులకు రెండు ప్రాజెక్టులను కూడా మంజూరు చేశారు. కార్యక్రమంలో వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి మోసాలను ప్రజలకు తెలియజేయాలి

## వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, జూలై 28,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజలకు తెలియజేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పిలుపునిచ్చారు. చేబ్రోలు మండల పరిధిలోని శేకూరుపాలెం, వడ్లమూడి, నారాకోడూరు, గొడవర్రు, గుండవరం గ్రామాల్లో బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫోస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ



మాట్లాడుతూ అబద్దపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయడం చంద్రబాబునాయుడి నైజమన్నారు. ఎన్నికల సమయంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక్కొక్క ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా పెద్ద ఎత్తున లబ్ది చేకూరుస్తామని కల్లబొల్లి మాటలు చెప్పారన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరచి ఏవే కబుర్లు చెప్తున్నారన్నారు. అబద్దపు హామీలను అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలను గాలికొదిలేశారన్నారు. ఇంటింటికి తిరిగి చంద్రబాబునాయుడి మోసాలను ఎండగడతామన్నారు. హామీలను అమలు చేయని కూటమి ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. ఇప్పటికైనా ప్రజలంతా ఆలోచించాలని, కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళ శ్రీరామిరెడ్డి, ముక్తేశ్వరరావు, కొక్కిలిగడ్డ కిరణ్, భాస్కరరెడ్డి, శేషిరెడ్డి, శంకరరరావు, జయపాల్‌రెడ్డి, అనిల్, వంశీ, సుధాకర్, రాజ్‌కుమార్, తలకాయల మస్తాన్, బాష తదితరులున్నారు.

# దీపికా పదుకొనేతో ది డిఫరెన్స్ ఈజ్‌డైసన్ క్యాంపెయిన్

**విజయవాడ, జూలై 28, ప్రభాతవార్త :** దీపికా పదుకొనే బ్రాండ్ అంబాసిడర్‌గా ది డిఫరెన్స్ ఈజ్ డైసన్ కు క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు డైసన్ సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. అన్ని జుట్టు రకాల వ్యక్తులను సెల్ఫ్- ఎక్స్‌ప్రెషన్ ప్రభావాన్ని ఆస్వాదించ మని, హీట్ డ్యామేజ్ లేకుండా పరిపూర్ణంగా స్టైల్ చేసుకున్న జుట్టునుసాధించమనిఆహ్వానిస్తున్నామన్నారు. వినూత్న సాంకేతికతతో శిరోజాల ఆరోగ్యంను తాము పునరుద్ఘాటిస్తున్నామన్నారు.

# చిలకలూరిపేట ఎంఈఓగా సత్యనారాయణ సింగ్

**చిలకలూరిపేట, జులై 28, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మండల విద్యాశాఖాధికారిగా బి సత్యనారాయణ సింగ్ సోమవారం ఉదయం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో భాద్యతలు స్వీక రించారు. నరసరావుపేట జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి బదిలీపై సత్యనారాయణ సింగ్ ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు చిలకలూరిపేట ఇన్‌చార్జి యంఈఓ గా పనిచేసిన ఎ శ్రీనివాసరావు సత్తెనపల్లి మండలానికే పూర్తి భాద్యతలు చేపట్టనున్నారు.



పదవీ భాద్యతలు స్వీకరించిన యంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో పరిశుభ్రత పాటించకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. పాఠశాలలలో నాణ్యమైన మద్యాహ్న భోజనం విద్యార్దులకు అందించాలని కోరారు. కాగా భాద్యతలు స్వీకరించిన వెంటనే మండలంలోని బొప్పూడి గ్రామంలోని పలు పాఠశాలలను యంఈఓ సత్యనారాయణ సింగ్ ఆకస్మిక తనిఖీలు చేశారు.

# ఆగస్టు 12న వేపకంపల్లి ఎంపీటీసీ ఎన్నిక

**కారంపూడి, జులై 28 ప్రభాతవార్త:** ఖాళీగా ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. కారంపూడి మండలం వేపకంపల్లి ఎంపీటీసీ స్థానం ఖాళీగా ఉండటంతో భర్తీ చేసేందుకు ఆగస్టు 12న ఎన్నికల జరపాలని నోటిఫికేషన్‌లో పేర్కొంది. వేపకంపల్లి ఎంపీటీసీగా గత ఎన్నికల్లో వైసీపీ తరపున కోకా అక్కమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన ఆమెకు మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవి కూడా దక్కింది. ఆ తరువాత కొంతకాలానికి అక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఎంపీటీసీ స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది.

# నేడు మండలంలో బాబు షూరిటీ-మోసం గ్యారెంటి

**పొన్నూరు, జూలై 28,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఈ నెల 29వ తేదీ సాయంత్రం పలు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ తెలిపారు. అందులోభాగంగా సాయంత్రం 5.30గంటలకు కట్టెంపూడి, 6.15 గంటలకు ఆలూరు, 6.45గంటలకు దొప్పలపూడి, 7.15గంటలకు పచ్చలతాడిపర్రు, 7.45 గంటలకు మునిపల్లె గ్రామాల్లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో మండలం లోని పార్టీ నాయకులు, కార్యక్తలు, అభిమానులు, ఎంపిటిసిలు, సర్పంచులు, మాజీ ఎంపీటీసిలు, సర్పంచులు వివిధ విభాగాల నాయకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొంటారన్నారు.

# తహశీల్దార్‌ను కలిసిన కూటమి నేతలు

**ప్రత్తిపాడు, జులై 28, (ప్రభాతవార్త):** శాఖా పరమైన బదిలీలలో భాగంగా నియోజకవర్గ కేంద్రం ప్రత్తిపాడుకు తుళ్లూరు తహసిల్దార్ గా పనిచేసిన జి.సుజాత బదిలీపై వచ్చారు. ఆమెను మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి శివరాంప్రసాద్ ఆధ్వర్యంలో కూటమినేతలు మర్యాదపూర్వకంగా కలిసి



శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ వివిధ సమస్యలపై కార్యాలయమునకు వచ్చే మండల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకాని సురేష్, కుర్రి సుబ్బారెడ్డి, డక్కుమల్ల భాగ్య రావు, వెలివెళ్ళి సుబ్బారావు, డబ్బురి వెంకటేశ్వర్లు, కాట్ర బాపయ్య చౌదరి, గోరిజవోలు శ్రీనివాసరావు, చెన్నుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకంపై కోడెల శివప్రసాదరావు పేరును ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**సత్తెనపల్లి టౌన్,జులై 28,(ప్రభాతవార్త)** సత్తెనపల్లి పట్టణంలో గత మూడు నెలల క్రితం దివంగత నేత సత్తెనపల్లి అభివృద్ధి ప్రదాత మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహాన్ని తాలూకా సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగింది. నలజాల కృష్ణ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ కోడెల శివప్రసాదరావు చౌక్ అనే పేరు కూడా పెట్టడం జరిగింది కానీ ఆ పేరును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు శిలాఫలకాన్ని పగులగొట్టారు నిత్యం రద్దీగా ఉండే తాలూకా సెంటర్లో ఇలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారిని శిక్షించాలని కోడెల అభిమానులు నలజాల కృష్ణ ప్రసాద్,భీమవరం మల్లి,భద్ర బహిన వెంకట్రావు,రైడ్ వెంకట్ రావు,పాపారావ్,ఆవేదన వ్యక్తంచేశారు .తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామ్ దృష్టికి తీసుకెళ్లారుపగల గొట్టిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ ఫిర్యాదుఅందజేశారు.పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తామని తెలిపారు.



## ఘనంగా లయన్స్ క్లబ్ ప్రమాణ స్వీకారం మహోత్సవం

**సత్తెనపల్లి టౌన్, జులై 28, ప్రభాత వార్త :** సత్తెనపల్లి పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార





కార్యక్రమం ఘనంగా నిర్వహించారు గత అధ్యక్షుడు కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి సత్తెనపల్లి మండల ఎంఈఓ ఎ.శ్రీనివాస రావు పాల్గొన్నారు. నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం మరియు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీనియర్ లయన్ కంబాల వెంకటేశ్వర రావు, ఇండక్షన్ మరియు ఇన్స్టలేషన్ ఆఫీసరు వ్యవహరించారు. నూతన అధ్యక్షుని బండ్లమూడి వీరాంజనేయులు, కార్యదర్శి ముద్దా రమేష్, కోశాధికారి బత్తుల రోశయ్య లతో పాటు ఉపాధ్యక్షులు .పెద్దింటి వెంకటేశ్వర్లు, గుర్రం మహేశ్వరరావు, .కె.రాజ శేఖర్,జాయింటు కార్యదర్శి తోట పద్మ,డైరెక్టర్లు యం వెంకటేశ్వర రావు,కర్నాటి వెంకటరెడ్డి, పి.రామకోటయ్య, టి.భావన్నా రాయణ, వై.పి మురళీకృష్ణ, డి.శ్రీనివాస రావు,కె విష్ణు,కొండవీటి రాజు ప్రమాణం స్వీకా చేశారు.అనంతరం నూతన కార్యవర్గం సేవా కార్యక్రమాలలో భాగం షేక్ మస్తాన్ వలి ఆర్థిక సహాయంతో పేదవానికి కుట్టుమిషను, పేద మహిళలకు, వృద్ధులకు చీరెలు, దుప్పట్లు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించారు. కార్యక్రమ వ్యవహార కర్తలు వై.పి.మురళీకృష్ణ, మంచికంటి వెంకటేశ్వర రావు వ్యవహరించారు.తొలుత అబ్దుల్ కలాం చిత్రపటానికి, మెల్విన్ జోన్స్ చిత్రపటానికి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లయన్ సభ్యులు,,పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులు .316 జిల్లా కాబినెట్ లో 2025.. 26సం.పదవులు పొందిన లయన్ కంబాల వెంకటేశ్వర రావు,కోట వెంకటేశ్వర్లు, కె.విష్ణువర్ధణరావు, తోట చిన్న సాంబశివయ్య, పొత్తూరు కోటయ్య లను క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తెనపల్లి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజ్ఞాన్స్ ఫౌండేషన్ డే వేడుకలు

**పొన్నూరు, జూలై 28,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన వేడుకలు, విజ్ఞాన్స్ ఫౌండేషన్



వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు మాతోటే తారతమ్య బేధాలు లేకుండా శుభా కాంక్షలు తెలియజేస్తారని అన్నారు. విద్యార్థుల దరూ జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తే తాను ఇంకా ఎక్కువ సంతోషిస్తా నన్నారు. విద్యార్థులతో తనకున్న అనుబంధం మాటల్లో వర్ణించలేనిదన్నారు. అందుకోసమే ప్రతి సంవత్సరం ఫౌండేషన్ వేడుకలను ఇలా విద్యార్థుల మధ్య జరుపుకోవడానికి ఇష్టపడతా న్నారు. సాధారణ జీవితంలో అలవాటుగా కాకుండా క్రియేటివ్‌గా ఆలోచిస్తేనే విజయం సాధించగలరని విద్యార్థులకు సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలోనే విద్యార్థులు సరైన దిశగా ఎదగగలరనే సిద్ధాంతాన్ని తాను మొదటి నుంచి నమ్ముతున్నాన్నారు. అదే సూత్రాన్ని తాము ప్రతి పాఠశాల, కళాశాలల్లో అమలు చేస్తున్నామన అనరు. తమ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, విజ్ఞాన్ సిబ్బంది కురిపిస్తున్న అభిమానం వల్లనే తాను మరింత ఉత్సాహంగా శ్రమించడానికి కావాల్సినంత శక్తి శక్తిని, మానసిక శక్తిని ఇస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావులూరి సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ సీనియర్ ఎన్ఎస్ఎస్ మేనేజర్ మానిక్ వర్సిటీ వీసీ పి.నాగభూషణ్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ లావు రాణిరుద్రమదేవి, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్, లారి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.మోహనరావు, ఆయా కళాశాలల డీన్స్, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఆన్‌కాల్ డ్రైవర్లకు అవకాశాలు

**రొంపిచర్ల, జూలై 28 ప్రభాతవార్త :** ఏపీఎస్ ఆర్టీసీ నరసరావుపేట డిపోలో ఆన్‌కాల్ డ్రైవర్లుగా అవకాశాలు ఉన్నాయని డిపోమేనేజర్ బి శ్రీనివాసరావు పేర్కొన్నారు. వారు కార్యాలయంలో మాట్లాడుతూ ఇందుకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. డ్రైవర్‌గా విధులు నిర్వహించేందుకు ఎనిమిదవ తరగతి చదవి ఉండాలన్నారు. వారికి హెవీ వెహికల్‌లైసెన్సు ఉండి ఒకటిన్నర సంవత్సరం అనుభవం ఉండాలని పేర్కొన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ నిబంధన ప్రకారం డ్రైవింగ్ చేసిన రోజుకునిమిది వందల రూపాయలు వేతనం ఇవ్వటం జరుగుతుందన్నారు. ఆశక్తి ఉన్న వారు డిపోలో తమ దరఖాస్తులు అందించాలని డిపో మేనేజర్ బి శ్రీనివాసరావు కోరారు.

## ఏఎంరెడ్డి మెమోరియల్ ఫార్మశీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ

**రొంపిచర్ల, జూలై 28 ప్రభాతవార్త :** ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఎంరెడ్డి మెమోరియల్ కళాశాల ఆఫ్‌ఫార్మశీ విద్యార్థుల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీని సోమవారం




నిర్వహించారు. ముఖ్యఅతిధిగా కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి కార్యక్రమంలో పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. హెపటైటీస్ వ్యాధి దాని ప్రభావాలు, నిరోధక మార్గాల గురించి వారు వివరించారు. వాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, అందుకు అవసరమైన టీకాలు, పరిశుభ్రత,అవగాహన కీలమని అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు హెల్త్ క్యాంప్, పోస్టర్ ప్రదర్శనలు,నిర్వహించారు. ప్రిన్సిపాల్ భార్గవ్ భూషణ్‌రావు, అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**నకరికల్లు, జూలై 28 ప్రభాతవార్త :** పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి వైద్యశాలలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం



విజయవంతమైంది. వివరాలను హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 450మందికి పైగా ప్రజలు శిబిరానికి రావటం జరిగిందన్నారు. వివిధ వైద్య విభాగాలకు సంబంధించి ఉచిత వైద్యపరీక్షలు వారికి చేసామని తెలిపారు. అదే విధంగా 10వేల రూపాయాలు విలువ చేసే పరీక్షలతో పాటు అవసరమైన వారికి తమ వైద్యశిబిరంలో మందులు అందించామని పేర్కొన్నారు. క్యాంపులో కొంతమందికి అవసరమైన పేషెంట్లకు ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ప్రైవేట్ ఇన్సూరెన్స్ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన శిబిరంలో గుండె, కిడ్నీ, లివర్, జీర్ణకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలు, ఎముకలు, కీళ్ళ వ్యాధులకు, విష జ్వరాలకు, బిపీ, షుగర్ వంటి ఆరోగ్య ఇబ్బందులకు వైద్య సేవలు అందించామని, సహకారం అందించిన వారికి డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృతఘ్నుతలు తెలిపారు.

## ఆర్వీఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

గుంటూరు విద్య,జూలై 28,ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని,ప్రతి జీవి మనుగడ ప్రకృతి పరిరక్షణపై ఆధారపడి ఉందని ఆర్వీఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు.ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాల కూడళ్ళలో అధ్యాపక బృందంతో కలసి విద్యార్థులు భారీ సంఖ్యలో మొక్కలు నాటారు.ప్రకృతి పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తూ,వాతావరణ,భూకాలుష్య నివారణకు వన్యప్రాణుల సంరక్షణకు విద్యార్థులు వినూత్న ఆలోచనలతో నూతన డిజిటల్ ఆవిష్కరణలను అన్వేషించాలని కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ,ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్,ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,ఎన్ఎస్ఎస్ యూనిట్స్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ఈ.నాగేశ్వరరావు,డాక్టర్ కె.ఉపేంద్ర చౌదరి,డాక్టర్ డి.కొండలరావు,డాక్టర్ ఎం.అనిత,అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఇసుక సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి : బాపట్ల జిల్లా కలెక్టర్

**బాపట్ల, జులై28,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లాలో ఇసుక సరఫరాకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టర్



క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం లో భాగంగా ఐవిఆర్ఎస్ లో ప్రజాభిప్రాయ సేకరణ పై వచ్చిన ప్రతికూలతపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐ విఆర్ఎస్ లో ఇసుక మీ ఇంటి వద్దకు చేర్చడంలో ధరలో మీరు సంతృప్తికరంగా ఉన్నారా అనే విషయంపై వచ్చిన ప్రతికూలత పై ఆయన కమిటీ సభ్యులను ఆరా తీశారు. ఇసుకను ఇంటికి వద్దకు చేర్చుటలో టన్నుకు ఎంత వసూలు చేస్తున్నారో సంబంధిత వివరాలను ఇసుక కొనుగోలు చేసిన వ్యక్తులతో జిల్లా కలెక్టర్ నేరుగా ఫోన్ కాల్ ద్వారా వారి అభిప్రాయమును తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తున్నట్లు వారు జిల్లా కలెక్టర్ వివరించారు. ఇందుకు వారు అసంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో గాజులంక బీచ్ నుండి మాత్రమే ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని, ప్రస్తుతం అక్కడ లారీలు వెళ్ళుటకు ఇబ్బందికర పరిస్థితులు ఉండటం వలన ఇతర ప్రాంతాల నుండి ఇసుకను సరఫరా చేయుటలో ధరలో మార్పు వచ్చిందని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. గాజులలంక బీచ్ నుండి ఇసుక సరఫరాకు దారి మార్గంలో తేమ లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.గాజులంక బీచ్ లో కేవలం 20 వేల టన్నులు మాత్రమే ఇసుక నిల్వ ఉందని, ఈ ఇసుక రాబోవు 2 నెలలకు మాత్రమే సరిపోతుందని అధికారులు కలెక్టర్‌కు విరించారు. ఇసుక కొరతను అధిగమించుటకు ఇతర జిల్లాల నుండి ఇసుకను బాపట్లకు తరలించి నిల్వ చేయుటకు చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రీచ్ ల వద్ద ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన టన్నుల కంటే ఎక్కువ మోతాదులో లారీలలో నింపినట్లైతే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, చేతివాటం ప్రదర్శించకుండా చూడాలని, ఇసుక సరఫరా చేసే లారీలకు ఇసుక రవాణా వాహనం అని బ్యానర్లు ఉంచాలని, లారీలోని ఇసుక వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా పట్టాలు కట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను సరఫరా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

## అంతర్జాతీయ హెపటైటిస్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ

**గుంటూరు తూర్పు, జులై 28, (ప్రభాతవార్త) :** అంతర్జాతీయ హెపటైటిస్ డే సందర్భంగా ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు నందు నర్సింగ్ విద్యార్థులు మరియు డిపార్టుమెంట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ సంయుక్తంగా



సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్వి రమణ అన్నారు. జిజిహెచ్ గుంటూరు నుండి నాజ్ సెంటర్ మీదగా ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి చేతుల మీదగా స్క్రీనింగ్ క్యాంప్‌ని నిర్వహించారు. ఈ క్యాంపు ద్వారా ఇప్పటికీ 500మంది ఆరోగ్య సిబ్బందికి హ్యాఫీ దేస్‌బి వ్యాక్సిన్ అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, హెచ్‌డిఎస్‌సి కో ఛైర్మన్ మొహమ్మద్ నసీర్ సభని ఉద్దేశించి మాట్లాడుతూ జిజిహెచ్ గుంటూరు నందు నేషనల్ వైరల్ హ్యాఫీడేస్ ప్రోగ్రాం అనేది సాగుతూ ఉంది. దీని ద్వారా ఇప్పటికీ 4000మంది హ్యాఫీనెస్ బి వ్యాక్సిన్ 2500మంది హెపటైటిస్ సి వ్యాక్సిన్ తీసుకున్నారని, ఈ సేవలు అందుబాటులో ఉన్నవని ప్రజలు దీని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. హ్యాఫీటైటీస్ బి టీ కాని తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించారు. హెపటైటిస్ రహిత సమాజంగా ఉండాలని పావురాలని ఎగరవేసి వాటికి ఎలాగైతే స్వేచ్ఛనిచ్చాము సమాజంలో కూడా హెపరెడిస్ లేని స్వేచ్ఛ సమాజాన్ని చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ డాక్టర్ నీలిమ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి డాక్టర్ ఏ.కవిత, గా స్ట్రో విభాగం నుండి డాక్టర్ నాగూర్‌బాషా, గ్యాస్ట్రో ఎంట్రాలజీ సిబ్బది, నర్సింగ్ విద్యార్థులు, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ హాస్పిటల్ అడ్మినిస్టేటర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మాచర్ల పట్టణంలో సీపీఐ ఏరియా మహాసభలు

**మాచర్ల, జులై 28 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో ఈ నెల 29న జరిగే సీపీఐ ఏరియా మహాసభలను విజయవంతం చేయాలని మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి కోరారు. స్థానిక సీపీఐ కొమెరా వీరాస్వామి భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టుల ఉద్యమాల ఫలితంగా ఎంతోమంది నిరుపేదలకు ఇళ్లస్థలాలతోపాటు ఇళ్లునిర్మించి కాలనీలు ఏర్పాటు జరిగిందన్నారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాదరావు,



సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబులు హాజరవుతారన్నారు. రైల్వే గేటు నుంచి వందలాది మంది కార్మికులు ప్రజాసంఘాల నాయకులు, అభిమానులతో ర్యాలీ ప్రారంభమై సీపీఐ కార్యాలయం వరకు సాగుతుందన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్డులోని రామాలయంలో మహాసభలనుద్దేశించి ప్రసంగం ఉంటుందన్నారు. మహాసభలను విజయవంతం చేసేందుకు కార్మికులు, అభిమానులు, ప్రజలు పెద్దఎతఉ్తన పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## జిసికెవిఎన్ డిగ్రీ కళాశాల్లో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

**గుంటూరు విద్య,జులై 28,ప్రభాతవార్త :** స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాల్లో కళాశాల జాతీయసేవా విభాగం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్య నారాయణ అధ్యక్షత వహించగా,కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్యదర్శి సూర్యనారాయణ మాట్లాడుతూ సహజ వనరులను,పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవశ్యకతను నొక్కి చెప్పారు.ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకృతిలో మానవుడు తప్ప మిగతా జీవరాశులు ప్రకృతి చెప్పినట్లు ప్రవర్తిస్తున్నాయి.అయితే ప్రకృతికి భిన్నంగా నడిచే మానవుడు చేసే ప్రతికూల చర్యల వలన ఏ పాపం ఎరగని మూగజీవాలు భారీ మూల్యం చెల్లిస్తున్నాయన్నారు.కళాశాల విద్యార్థులకు వా్యసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించి వ్యాసరచనలో గెలుపొందిన 3గురు విద్యార్థులు,వక్తృత్వ పోటీల్లో నలుగురు విద్యార్థులు బహుమతులు పొందారు.అనంతరం కార్యక్రమం విజయవంతమైనట్లుగా ఎన్ఎస్ఎస్ అధికారి ఎ.శ్రీధర్ ముఖ్యభూమిక వహించారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## హౌసింగ్ లబ్ధిదారుల సమస్య పరిష్కరిస్తా : తహశీల్దారు

**మాచర్ల, జులై 28 ప్రభాతవార్త:** మాచర్ల తహశీల్దారు కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక జరిగింది. హౌసింగ్‌లోను లబ్ధిదారులు



ఎదుర్కొంటున్న సమస్యలను డీఈఈ తహశీల్దారు దృష్టికి తీసుకెళ్లారు. లబ్ధిదారులు బేస్‌మెంట్‌లో మట్టి నింపుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని, పరిష్కారం చూపాలని తహశీల్దారుకు లిఖితపూర్వకంగా విన్నవించారు. ఈ విషయంపై తహశీల్దారు కిరణ్‌కుమార్ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఎస్.మరియదాసు, వర్క్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యాడ్ నూతన పాలక మండలిని సన్మానించిన దానబోయిన సుందరావు యాదవ్

**మంగళగిరి, జులై 28, ప్రభాతవార్త:** మంగళగిరి మార్కెట్ యార్డులో ఇటీవల నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, వైస్ చైర్మన్,



డైరెక్టర్లనులను రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. చైర్మన్ జవ్వాది, వైస్ చైర్మన్ లను సుందరావు యాదవ్, నాయకులు శాలువాలతో సత్కరించి, బొకేలు అందజేశారు. అనంతరం చైర్మన్ జవ్వాది మాట్లాడారు. మార్కెట్ యార్డు పరిధిలో రైతుల సమస్యలు పరిష్కరించి రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని, తమపై నమ్మకంతో యార్డు బాధ్యతలు అప్పగించిన, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రైతుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రైతులకు కావలసిన సబ్సిడీని, వ్యవసాయ పరికరాలను వారికి అందే విధంగా కృషి చేస్తూ, డొంక రోడ్లు, లింకు రోడ్లను అభివృద్ధి పరుస్తామన్నారు. రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి సుందర యాదవ్ మాట్లాడుతూ పార్టీలో మండల తెలుగు యువత అధ్యక్షునిగా ప్రారంభమై, వివిధ పార్టీ పదవులను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ అభివృద్ధికి కృషి చేసిన కిరణ్ చంద్ ను యార్డ్ చైర్మన్ గా ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రైతాంగ అవసరాలను తీర్చి, యార్డును అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడానికి కృషి చేయాలన్నారు. మంత్రి లోకేష్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, దేశం నాయకులు దానబోయిన రామారావు, రుద్రు మురళీకృష్ణ, మల్లవరపు వెంకట్, మర్రి యేసుబాబు, కొర్రపాటి రమణ, దానబోయిన శంకర్, కాకర్ల గంగయ్య, పిన్నిబోయిన నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల పట్టణ మాస్టర్ ప్లాన్ ల్యాండ్ యూజ్ మ్యాప్ ప్రదర్శన

**మాచర్ల, జులై 28 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణ సమగ్ర అభివృద్ధి పుర ప్రజల భవిష్యత్తు ప్లాను అవసరాలు, డెవలప్‌మెంట్ నూతనంగా తయారు చేసిన మ్యాప్‌ను పురపాలక సంఘ కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచినట్లు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. ప్రజల పరిశీలనార్థం నోటీసు బోర్డులో ఉంచారు. మాచర్ల పట్టణ పరిధిలోని సర్వే నంబర్లు, భూ వినియోగాలను వివరించే మ్యాప్‌ను పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ ప్లాన్‌ను కార్యాలయ పనివేళల్లో తనిఖీ చేసుకోవచ్చన్నారు. మ్యాప్‌పై ఆసక్తి ఉన్నవారు సూచనలు, అభ్యంతరాలు ఆగస్టు 26వ తేదీలోపు తెలిపాలని సూచించారు.

## ఛలో విజయవాడను జయప్రదం చేయాలి

### విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రాజశేఖర్

**పిడుగురాళ్ల, జులై 18 ప్రభాతవార్త:** విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ ఆధ్వర్యాన ఆగష్టు 7వ తేదీన నిర్వహించనున్న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని



జయప్రదం చేయాలని విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జె రాజశేఖర్ కోరారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులో గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. 2022 పీఆర్సీ ఎరియస్ ఇవ్వాలన్నారు. జీతాలు వ్యత్యాసం లేకుండా సుప్రీంకోర్టు తీర్పు ప్రకార సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ. 46 వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు రూ. కోటి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆగష్టు 7వ విజయవాడ విద్యుత్ సౌధం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నేత ప్రసాదరావు, సీఐటీయూ పిడుగురాళ్ల మండల కార్యదర్శి ప్రసాదరావు, మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు, రామకృష్ణ, బిక్షాలు, రామారావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ"

**తాడేపల్లి,జులై 28,ప్రభాతవార్త :** పట్టణ పరిధిలోని 13వ వార్డులో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ గోరేబాబు



ఆధ్వర్యంలో ఘనంగా బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం.తాడేపల్లి పట్టణంలోని 13వ వార్డు నులకపేట మసీద్ సెంటర్‌లో "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి,తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి లు విచే చ్శారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి సంవత్సరం గడిచినా వాటిని అమలు చేయకుండా ప్రజలను ఎలా మోసం చేస్తున్నారు.ఎన్నికలకు ముందు అధికారం కోసం దొంగ హామీలిచ్చి ఇప్పుడు ఆహామీలు అడిగే వారి మీద ఎలాకక్షపూరిత రాజకీయాలు చేసి కేసులు పెడుతున్నారు,బాబు చెప్పిన సూపర్ సిక్స్ హామీలు ద్వారా ప్రజలకు రావలసిన సంక్షేమాలు ఈ సంవత్సర కాలంలో ఎంత ఎంతమోసపోయారు అనేది వివరించారు.అలాగే పార్టీ బలోపేతం కోసం వార్డు కమిటీలు వేసి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ గోరేబాబు,నులకపేట పార్టీ సీనియర్ నాయకులు,పట్టణ ఉపాధ్యక్షులు జిలగా పెదగాలయ్య,వేల్పుల ఎలీషా,ప్రధాన కార్యదర్శులు చిన్నపోతుల దుర్గారావు,చిట్టిమల స్నేహసంధ్య,పట్టణ మహిళా అధ్యక్షురాలు దర్శి విజయశ్రీ,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,పట్టణ,వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు,స్థానిక మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మునిసిపల్ క్రీడా ప్రాంగణం ఎన్నికల ఓటర్ల జాబితా విడుదల

**గుంటూరు తూర్పు, జులై 28 (ప్రభాతవార్త) :** ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం ఎన్నికల ఓటర్ల జాబితాను సోమవారం విడుదల చేశారు. నిబంధనలు, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తున్నామని ఎన్నికల నిర్వహణ అధికారి డి.శ్రీనివాసరావు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి లేదా ఓటు వేయడానికి స్టేడియంలో శాశ్వత సభ్యత్వం ఉండాలని, ఓటు వేయదలచిన వారు తమ ఓటును తనిఖీ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాలన్నింటిని నిబంధనలు మరియు షెడ్యూలు ప్రకారం నిర్వహిస్తున్నామన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రవీంద్ర నగర్‌లోని స్విమ్మింగ్ వద్ద మరియు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కూడా ఓటర్ల జాబితాలను పబ్లికేషన్ చేశామన్నారు.

## సుపరిపాలన తొలి అడుగులో కూటమి ప్రభుత్వ విజయం

**మంగళగిరి, జులై 28, ప్రభాతవార్త:** సుపరిపాలన తొలి అడుగులో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతం అయిందని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు అన్నారు మంగళగిరి 20వ వార్డు కొప్పురావు కాలనీలోని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వ పథకాలను ఏ విధంగా చేరువయ్యాయో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాలు తాము వినియోగించుకుంటున్నామని చంద్రబాబు ప్రభుత్వం పనితీరు చాలా బాగుందని మహిళలు ఆనందంతో తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సాధికార కమిటీ జిల్లా కమిటీ కన్వీనర్ బట్ట సదానంద శా శివాలయం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మనం చేసే తప్పుల్నే చూపిస్తున్నాం



మైథలాజికల్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్‌గా యముడు అనే చిత్రాన్ని జగన్నాథ పిక్చర్స్ పతాకంపై జగదీష్ ఆమంచి హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు ధర్మో రక్షతి రక్షితః అనేది ఉప శీర్షిక. ఈ చిత్రంలో శ్రావణి శెట్టి హీరోయిన్‌గా నటించారు. ఇది వరకే ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ అన్నీ కూడా సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. తాజాగా యముడు ఆడియో లాంచ్ ఈవెంట్‌ను సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మొదటి పాటను ప్రియాంక, మల్లిక లాంచ్ చేశారు. రెండో పాటను బెక్కెం వేణు గోపాల్ రిలీజ్ చేశారు.

మూడో పాటను కే మ్యూజిక్ సీఈవో ప్రియాంక, యముడు నాలుగో పాటను మల్లిక రిలీజ్ చేశారు. అనంతరం బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది వందల చిత్రాలు వస్తుంటాయి.

అందులో కొంత మందికి మాత్రమే సక్సెస్ వస్తుంది. చిన్న చిత్రాలు ఈ మధ్య వండర్లు క్రియేట్ చేస్తున్నాయి. చిన్న ప్రయత్నాలే పెద్ద విజయాల్ని సాధిస్తున్నాయి. అలా ఈ యముడు చిత్రం పెద్ద విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది. జగదీష్ ఎన్నో కష్టాల్ని ఎదుర్కొని హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా మారి సినిమాను తీశారు. మొదటి చిత్రాన్నే ఇంత ప్రయోగాత్మకంగా తీయడం గొప్ప విషయం అని అన్నారు. జగదీష్ ఆమంచి మాట్లాడుతూ మిడిల్ క్లాస్ ఫ్యామిలీలో పుట్టి సినిమా మీద మక్కువతో ఇండస్ట్రీలోకి వచ్చి ఈ రోజు యముడు సినిమాతో ఇక్కడి వరకు వచ్చాను. ప్రస్తుతం ఎక్కడ చూసినా కుట్రలు, హత్యలు, అక్రమ సంబంధాలకు సంబంధించిన వార్తలే కనిపిస్తున్నాయి. ఆ పాయింట్‌లతోనే ఈ చిత్రాన్ని తీశాం. అందరినీ ఆకట్టుకునేలా మా చిత్రం ఉంటుంది అని అన్నారు. శ్రీ మల్లిక మాట్లాడుతూ మా యముడు సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాను. చాలా డిఫరెంట్ కథతో ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. మా మూవీని అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుతున్నాను అని అన్నారు. శ్రావణి శెట్టి మాట్లాడుతూ మన జీవితంలో జరిగే ఘటనల్నే, చేసే తప్పుల్నే ఇందులో చూపించబోతోన్నారు. ఆకాష్ మాట్లాడుతూ జగదీష్ ఈ చిత్రానికి మెయిన్ పిల్లర్ అన్నారు. భవానీ రాకేష్, స్క్రీన్ ప్లే రైటర్ శివ, కెమెరామెన్ విష్ణు మాట్లాడారు.


# తెర

## నరసింహావతారానికి బ్రహ్మారథం



కేజీఎఫ్, కాంతారా, సలార్ వంటి భారీ హిట్. చిత్రాలను నిర్మించిన హోంబలే సంస్థ, క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి తెరకెక్కించిన యానిమేషన్ చిత్రం మహావతార్ నరసింహ. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తొలి చిత్రం. శుక్ర వారం పలు భాషల్లో విడుదలైంది. యానిమేటెడ్ విజువల్స్‌తో ఎంతో గ్రాండ్‌గా తెరకెక్కించారు. అందరికీ తెలిసిన కథే అయినప్పటికీ.. భారతీయ సంస్కృతికి అద్దం పట్టే పురాణ గాథలను సరికొత్త సాంకేతిక సహాయంతో తెర పైకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. యానిమేషన్ మూవీ కావడంతో పాత్రలతోనూ, ఆ భావోద్వేగాల తోనూ మరింత కనెక్ట్ అయ్యేలా దృష్టి సారించారు. అయితే ఇప్పుడీ చిత్రం విడుదలైన అన్ని భాషల్లో, అన్ని ప్రాంతాల్లో పెను సంచలనమే సృష్టిస్తోంది. ఎలాంటి హంగులు, ఆర్భాటం లేకుండా సైలెంట్‌గా హరిహరవీరమల్లు వంటి భారీ చిత్రానికి పోటీగా థియేటర్లకు వచ్చిన ఈ చిత్రం కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. మొదటి రెండు రోజులు ఎలాంటి హంగామా, చప్పుడు లేకుండా ఉన్న ఈ సినిమాకు మూడో రోజు నుంచి అన్ని భాషల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. చాలామంది చెప్పులు విడిచి థియేటర్లలో సినిమాలు చూస్తుండడం విశేషం. అంతేగాక మూవీ అనంతరం, మధ్యలో కొంత మంది విజిల్స్ వేస్తుండగా చాలామంది ఓ గ్రూపుగా చేరి థియేటర్లలోనే విష్ణు భజనలు, కీర్తనలు పాడుతూ మైమరిచి పోతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలో పబ్లిక్ మౌత్ టాక్ అంతకంతకూ పెరుగుతూ వందల మంది సినిమా చూడడం కోసం క్యూ కడుతున్నారు.
బుక్ మై షోలో అయితే వీరమల్లును మించి టికెట్లు బుక్ అవుతున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా మూవీలో.. వారాహావతారం, భూదేవిని చూపించిన తీరు, ప్రహ్లాదుడిని ఏనుగులతో తొక్కి చంపించేందుకు చేసే ప్రయత్నాలు, హోలిక ఎపిసోడ్, నరసింహావతారంతో కూడిన పతాక సన్నివేశాలు ఈ సినిమాకు హైలెట్‌గా నిలిచాయని ఈ సినిమాను చూసిన ప్రేక్షకులు అభిప్రాయ పడుతున్నారు.
ఆయా సన్నివేశాల్లో విజువల్ గ్రాండ్నెస్ ఆకట్టుకుంటుందని, సాంకేతిక విభాగాల్లో సంగీతం మరో ఎత్తయితే, శ్యామ్ సీఎస్ నేపథ్య సంగీతం ఈ సినిమాకి ప్రాణం పోసిందని వారంటున్నారు. అశ్విన్ కుమార్ స్క్రీన్ ప్లే రచన, దర్శకత్వం మెప్పించేలా ఉందని, తెలిసిన కథే అయినా చాలా ఆసక్తికరంగా చెప్పారని ప్రేక్షకులు తమ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు, కామెంట్లు చేస్తున్నారు. నిర్మాణంగా ఉన్నతంగా తీర్చిదిద్దడంతో పాటు చిన్నారులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే చిత్రంగా రూపొందించారని ఇది కుటుంబాలు కుటుంబాలు కలిసి చూడాల్సిన సినిమా అని, ప్రధానంగా పిల్లలకు ఈ మహావతార్ నరసింహ సినిమా ఎంతో నేర్పిస్తుందని అంటున్నారు.

## శాంతను కాంతను చేసి..



మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ కొత్త ప్రాజెక్ట్ కాంత నుంచి అప్డేట్ వచ్చింది. సోమవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా మూవీ టీజర్ విడుదల చేశారు. 1950 కాలం నాటి బ్యాక్ డ్రాప్ ఒక హీరో, డైరెక్టర్ మధ్య జరిగే ఘర్షణ ఇతివృత్తంగా సాగిన ఈ టీజర్ ఆకట్టుకుంటోంది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన ఈ తమిళ తెలుగు ద్విభాషా చిత్రంలో ప్రముఖ నటుడు సముద్రఖని కీలక పాత్ర పోషిస్తుండగా, దుల్కర్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. వెర్సటైల్ యాక్టర్ చంద్రన్‌కు వెటరన్ డైరెక్టర్‌గా మారిని రైటర్ డైరెక్టర్‌కు కెరీర్ ఆరంభంలో ఇద్దరి మధ్య ఆత్మీయత ఉండేది. క్రమంగా పేరు, ప్రఖ్యాతి వచ్చేకొద్దీ చీలిపోయింది. డైరెక్టర్ తన మొదటి హర్రర్ చిత్రం శాంతను శక్తివంతమైన కథానాయిక చుట్టూ రూపొందిస్తారు. స్టార్ అయిన చంద్రన్ క్రమంగా ఆ ప్రాజెక్ట్‌ను తన చేతుల్లోకి తీసుకుంటాడు. అతను తన ఇమేజ్‌కు అనుగుణంగా స్క్రిప్ట్‌ను మార్చి.. అలాగే టైటిల్‌ను కూడా కాంతగా మార్చేస్తాడు. 1950ల మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ థ్రిల్లర్ ఎమోషనల్ ఇంటెన్సిటీతో కట్టిపడేసింది. సెట్స్, కాస్ట్యూమ్స్ అన్నీ అప్పటి కాలంను గుర్తు తెస్తాయి. డైరెక్టర్ సెల్వమణి సెల్వరాజ్ కథను అద్భుతంగా డిజైన్ చేశాడు. దుల్కర్ సల్మాన్ తన కమాండింగ్ స్క్రీన్ ప్రజెన్స్‌తో ఆకట్టుకున్నారు. సముద్రఖని ఒక వెటరన్ ఫిల్మ్ మేకర్‌గా ఒదిగిపోయారు. భాగ్యశ్రీ బోర్సే తనదైన ముద్ర వేసింది. డాని సాంచెజ్ లోపెజ్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, తమిళ్ ప్రభ అదనపు స్క్రీన్‌ప్లే అందించారు. లెవెలిన్ ఆంథోనీ గోన్సాల్వ్స్ ఎడిటింగ్ ఎంగేజింగ్‌గా వుంది. టీజర్ హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 12న రాబోతున్న కాంతపై అంచనాలను పెంచింది.

## ఓటీటీలో రికార్డ్..




స్టార్ హీరోలు, భారీ బడ్జెట్, హీరోకు ఎలివేషన్స్ ఉన్న సినిమాలు మాత్రమే రికార్డులు సృష్టిస్తాయనుకుంటే అనుకుంటే పొరపాటే! ఇది ఒక్కప్పటి ట్రెండ్.. ఇప్పుడు ప్రేక్షకులు సినిమా చూసే విధానం పూర్తిగా మారింది. పెద్ద సినిమా అయినా, చిన్న సినిమా అయినా కంటెంట్ ఉంటేనే ఆదరిస్తున్నారు! అలాంటి సినిమానే చౌర్య పాఠం. చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం థియేటర్స్ పెద్దగా సందడి చేయకపోయినా.. ఓటీటీలో మాత్రం బ్రహ్మరథం పడుతున్నారు ప్రేక్షకులు. ఇటీవలే అమెజాన్ ప్రైమ్‌లోకి వచ్చిన ఈ సినిమా రికార్డు వ్యూస్ తో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా 200 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ మైలురాయిని దాటి సరికొత్త రికార్డును సృష్టించింది. కేవలం తెలుగులోనే కాకుండా హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ, హిందీ అన్ని భాషల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కామెడీ, క్రైమ్ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని కథను అందించగా.. నిఖిల్ గొల్లమారి డైరెక్ట్ చేశారు. ఇంద్రరామ్, పాయల్ రాధాకృష్ణ హీరో హీరోయిన్లుగా నటించారు. ఇందులో కొత్త నటుడు హీరో ఇంద్ర రామ్ తన నటనతో ప్రేక్షకులను మెప్పించాడు. తన పాత్రలో ఒదిగిపోయి విమర్శకుల ప్రశంసలు పొందాడు.

## ఎంత అడిగితే అంత!



రామ్ చరణ్, జాన్వీ జంటగా వస్తున్న పెద్ది మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. జాన్వీ కపూర్ పాపులారిటీ రోజురోజుకూ పెరుగుతోంది. ఆమెకు పాన్‌ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు ఉంది. జాన్వీని దక్షిణాది సినిమాలో తీసుకుంటే నార్త్ ఆడియెన్స్‌ను సైతం ఆకట్టుకోవచ్చని దక్షిణాది నిర్మాతలు భావిస్తున్నారు. అందుకే దర్శక నిర్మాతలు జాన్వీ ఎంత అడిగినా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇక సోషల్ మీడియాలోనూ జాన్వీ కపూర్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 2.6 కోట్లకు పైగా మంది అనుసరిస్తున్నారు. ఉప్పెన మూవీతో జాతీయ అవార్డు అందుకున్న దర్శకుడు సనా బుచ్చిబాబు.. పెద్ది మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతిబాబు, మీర్జాపూర్ వెబ్ సిరీస్ ఫేమ్ దివ్యేందు తదితరులు ఇందులో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్ డేట్స్ రానున్నాయి.

## పౌర్ణమి మళ్లీ వస్తోంది




టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల ట్రెండ్ రోజు రోజుకి బాగా పెరిగిపోతోంది. స్టార్ హీరోల క్లాసిక్ సినిమాలు మళ్లీ థియేటర్లకు వస్తూ, అభిమానులకు నాస్టాల్జిక్ ఫీలింగ్ కలిగిస్తున్నాయి. అయితే తాజాగా యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన ఓల్డ్ క్లాసిక్ మూవీ పౌర్ణమి మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సెప్టెంబర్ 19, 2025న ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. 2006లో విడుదలైన ఈ సినిమా, అప్పట్లో భారీ అంచనాల మధ్య విడుదలై, మిక్స్‌డ్ టాక్ దక్కించుకుంది. అయినప్పటికీ, దాంట్లోని విజువల్స్, సంగీతం, కథనం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ప్రభాస్ ఎనర్జిటిక్ డాన్సులు, రొమాంటిక్ పెర్ఫార్మెన్స్, ట్రెడిషనల్ కాన్సెప్ట్, మాస్ క్లాస్ ఎలెమెంట్స్ ఇవన్నీ సినిమాకు హైలైట్స్‌గా నిలిచాయి. డాన్స్ మాస్టర్ ప్రభుదేవా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం, దేవి శ్రీ ప్రసాద్ సంగీతం, చంద్రబోస్ లిరిక్స్‌తో ప్రేక్షకులను అలరించింది. పూజా (త్రిష) శివశంకర్ (ప్రభాస్) మధ్య సాగిన కథలో మన సంప్రదాయ నృత్యానికి, కుటుంబ విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన సినిమా ఇది.

## వెండి తెరపై దిగజారుతున్న తెలుగుతనం

ఒకప్పుడు తెలుగు సినిమా భాషాభివృద్ధికి తోడ్పడింది, కానీ ఇప్పుడు పాన్ ఇండియా మోజులో పడి తెలుగు టైటిల్స్‌ను నిరక్ష్యం చేస్తున్నారు. తెలుగులో విడుదల చేసే డబ్బింగ్ సినిమాలకు వాటి మాతృక పేర్లనే పెడుతుండటం విమర్శలకు దారితీస్తోంది. ఈ ధోరణి తెలుగు భాషను అవమానించడమేనని, మన మాతృభాషను అగౌరవపరచడమేనని భాషాభిమానులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి నుంచైనా డబ్బింగ్ చిత్రాలకు తెలుగు పేర్లు పెట్టాలని కోరుకుంటున్నారు. సూర్య నటిస్తున్న కొత్త సినిమాకి తెలుగులో కరుప్పు అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో మరోసారి ఈ అంశం చర్చకు వచ్చింది. తెలుగు భాష తియ్యదనం తెలుగు జాతి గొప్పతనం.. తెలుసుకున్నవాళ్లకి తెలుగే ఒక మూలధనం.. తల్లిదండ్రి నేర్పినట్టి మాతృభాషరా.. తెలుగు మరచిపోతే వాళ్లని నువ్వు మరచినట్టురా.. ఇది మరువబోకురా అంటూ మన మాతృభాష గురించి మనం గొప్పగా పాడుకుంటాం. నిజానికి తెలుగు భాషాభివృద్ధిలో ఖతెలుగు సినిమా గణనీయమైన పాత్ర పోషించింది. ఒకప్పుడు తెలుగు సినిమాలు కేవలం వినోదాన్ని మాత్రమే కాదు.. తెలుగు సంస్కృతిని, సాహిత్యాన్ని, భాషా వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పాయి. కానీ ఆధునిక పోకడల వెనుక పరుగులు తీయడం ప్రారంభించిన తర్వాత, తెలుగు సినిమాల్లో తెలుగు భాషను నిరక్ష్యం చేస్తూ వచ్చారు. తెలుగు సినిమాలకు కనీసం తెలుగు పేర్లు పెట్టడం లేదు. మరీ విడ్డూరంగా ఈ మధ్య కాలంలో డబ్బింగ్ చిత్రాలను ఒరిజినల్ వెర్షన్ టైటిల్స్‌తోనే తెలుగులో రిలీజ్ చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. తెలుగు సినిమా ప్రారంభం నుంచీ భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేసింది. పద్య నాటకాలు, సాంఘిక చిత్రాలు, జానపద కథలు – ఇలా ఏది వచ్చినా తెలుగుదనం ఉట్టిపడేది. తెలుగు సినిమా కేవలం వినోదాన్ని అందించడమే కాకుండా, ఒక విద్యా సాధనంగా, తెలుగు భాషాభివృద్ధికి ఒక వాహకంగా నిలిచింది. పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాల ద్వారా పద్యాలు, సామెతలు, జాతీయాలు ప్రజల్లోకి వెళ్లాయి. సినీ గేయ రచయితలు అందించిన అనేక పాటలు తెలుగు సాహిత్యానికి కొత్త సొబగులు అద్దాయి. ఇక అలనాటి తెలుగు సినిమా టైటిల్లు అచ్చమైన తెలుగు పదాలతో, భాషా సౌందర్యాన్ని ప్రతిబింబించేలా ఉండేవి. అద్భుతమైన కథాంశాలతోనే కాకుండా, వాటి టైటిల్స్‌తోనూ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాయి. కాలం మారుతున్న కొద్దీ, సినిమా ట్రెండ్స్ కూడా మారాయి. ఒకప్పుడు ఆయా హీరోలను బట్టి, కథకు సరిపోయే అచ్చ తెలుగు టైటిల్స్ పెట్టడానికి ప్రాధాన్యత ఇచ్చిన ఫిలిం మేకర్స్.. ఇప్పుడు నేటి తరాన్ని ఆకర్షించడం కోసం వింత వింత పేర్లను పెడుతున్నారు. తెలుగు ఇంగ్లీష్ మిక్స్ చేసిన టింగ్లీష్ పదాలు.. తెలుగుహిందీ పదాల కలయికతో.. అర్థం పర్థం లేని ఇతర భాషా పదాలతో టైటిల్స్ పెట్టడం మొదలుపెట్టారు. ఇది కేవలం స్ట్రెయిట్ తెలుగు చిత్రాల విషయంలోనే కాదు, ఇతర భాషల నుంచి తెలుగులోకి అనువాదం చేయబడే డబ్బింగ్ సినిమాలలోనూ ఈ పోకడ విపరీతంగా పెరిగిపోయింది.

## రాక్షసులందరికీ రాజుగా...



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ లేటెస్ట్ చిత్రం కింగ్డమ్. ఈ నెల 31న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయింది. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్‌గా నిలవడం ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ కూడా ఈ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేశాయి. ఇక తాజాగా ఈ సినిమా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమా రన్‌టైమ్ 2 గంటల 40 నిమిషాలుగా లాక్ అయింది. అయితే, ఈ సినిమాలోని కొన్ని అభ్యంతరకర సీన్స్, డైలాగులు తొలగించాలని సెన్సార్ బోర్డు ఆదేశించడంతో 2 నిమిషాల 31 సెకన్ల సన్నివేశాలను రీప్లేస్ చేశారు. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పవర్ ప్యాక్డ్ యాక్షన్‌తో ఇరగదీశాడని.. ఆయన పర్ఫార్మెన్స్ ప్రేక్షకులను థ్రిల్ చేస్తుందని మేకర్స్ చెబుతున్నారు. అందాల భామ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో సత్యదేవ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు. విజయ్ ఈ సినిమాలో రాయలసీమ యాసలో మాట్లాడటం సినిమాకే హైలైట్‌గా మారింది. రాక్షసులందరికీ రాజుగా అన్న డైలాగ్ ఇప్పటికే వైరల్ అవుతుండగా.. ఈ డైలాగ్‌కి ఫుల్ విజిల్ ఫెస్ట్ అని థియేటర్స్ తగలబడతాయని అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, డైలాగ్స్, మ్యూజిక్ అన్నీ ఫ్యాన్స్‌కు గూస్బమ్స్ తెప్పించాయి. ట్రైలర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. అనిరుధ్ మ్యూజిక్ కిల్లర్.. ట్రైలర్ సినిమా రేంజ్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లిందని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఇప్పటివరకు ఫీల్‌గుడ్, ఎమోషనల్ సినిమాలు తీసి అపజయం ఎరుగని డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి టేకింగ్ అదిరిపోయిందని, అతని నుంచి ఈ తరహా సినిమా ఊహించలేదని, సితార ఎంటర్ టైన్ మెంట్స్ పెట్టిన ప్రతీ రూపాయి కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి క్రిటిక్, ట్రేడ్ ఎనలిస్ట్ తరన్ ఆదర్శ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. బాలీవుడ్‌లో టైటిల్ గురించి తెలిపారు.

## కబడ్డీ ఆటగాడి సాహసం



విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా అర్జున్ చక్రవర్తి. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హను రాఘవపూడి సినిమా టీజర్‌ని లాంచ్ చేశారు. ఓ కబడ్డీ ఆటగాడి నిజజీవితాన్ని ఆధారంగా తీసుకొని రూపొందిన ఈ మూవీ టీజర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. సినిమాని బిగ్ స్క్రీన్‌పై చూడాలనే క్యూరియాసిటీని టీజర్ మరింతగా పెంచింది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర మాట్లాడుతూ.. ఒక తల్లి బిడ్డకు జన్మనివ్వడానికి తొమ్మిది నెలలు మోస్తుంది. నేను కూడా ఈ సినిమాని మీకు చూపించడానికి తొమ్మిదేళ్లుగా మోశాను. నేను 12 ఏళ్ల పిల్లాడిగా ఉన్నప్పుడు ఒక పర్సన్‌ని కలిసాను. ఆ పర్సన్ పేరు అర్జున్ చక్రవర్తి. ఆయన దగ్గర నేను కబడ్డీ ట్రైనింగ్ కోసం వెళ్లినప్పుడు ఆయన ఒక కథ చెప్పారు. అది నా మనసులో అలాగా నాటుపోయింది. ఆ కథని ఎలాగైనా ప్రపంచానికి చెప్పాలి భావించను. అలా ఈ కథ నేను డైరెక్టర్ కావడానికి డ్రైవ్ చేసింది. ఈ సినిమాని 120 లొకేషన్స్‌లో షూట్ చేశాం. హీరో విజయ్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. మైనస్ డిగ్రీల్లో షూట్ చేసాం. డిఓపి జగదీష్ ఈ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేసాడు. మేము అనుకున్నది తీయడానికి ఎంతకైనా సాహసించారు అన్నారు. హీరో విజయ రామరాజు మాట్లాడుతూ.. నేను ఏడాదిన్నర పాటు ప్రో కబడ్డీ టీమ్స్‌తో ట్రావెల్ అయ్యి రియల్‌గా గేమ్ నేర్చుకుని ఈ సినిమా చేశాను. బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం సిక్స్ ప్యాక్ చేయాల్సి వచ్చింది అన్నారు. ప్రొడ్యూసర్ శ్రీని గుబ్బల మాట్లాడుతూ డైరెక్టర్ ఈ సినిమా కథ చెప్పినప్పుడు గానీ తీస్తున్నప్పుడు గానీ ఎక్కడ కూడా డ్రాప్ అయినట్లు అనిపించలేదు. హీరోయిన్ సిజ్జా రోజ్‌ను అందరూ కూడా మీ ఇంట్లో ఒక అమ్మాయిగానే భావిస్తారు అన్నారు. హీరోయిన్ సిజ్జా రోజ్ మాట్లాడుతూ... ఇది నా ఫస్ట్ తెలుగు సినిమా. చాలా ప్యాషన్‌తో పనిచేశాం అన్నారు. యాక్టర్ దుర్గేష్, మ్యూజిక్ డైరెక్టర్ విగ్నేష్ భాస్కరన్, డిఓపి జగదీష్ మాట్లాడారు.

## మాతృభూమి రక్షణ కోసం

వార్ 2 ట్రైలర్‌లో పాన్ ఇండియన్ స్టార్స్ హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ఫెరోషియస్ లుక్‌లో అదరగొట్టారు. నువ్వా నేనా అన్నట్లుగా పోటీపడుతూ హృతిక్, ఎన్టీఆర్ మధ్య సాగే యాక్షన్ సీక్వెన్స్ ఈ ట్రైలర్‌కు హైలైట్‌గా నిలిచాయి. టాప్ నాచ్ విజువల్స్, బీజీఎమ్‌తో పాటు ఐ ఫీస్ట్‌గా సాగుతూ ఆడియెన్స్‌కు గూస్ బంప్స్‌ను కలిగించింది. ట్రైలర్ ఈ సినిమాపై ఉన్న అంచనాల్ని రెట్టింపు చేసింది. ఇద్దరు మెగాస్టార్స్ విశ్వరూపాన్ని సిల్వర్ స్క్రీన్‌పై చూసేందుకు ఫ్యాన్స్ ఎగ్జైటింగ్‌గా ఎదురుచూస్తున్నారు. యశ్ రాజ్ ఫిల్మ్స్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న వార్ 2 చిత్రాన్ని అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. నాలుగు వందల కోట్ల బడ్జెట్‌తో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ యశ్ రాజ్ పిల్మ్స్ పతాకంపై ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. వార్ 2 సినిమాకు శ్రీధర్ రాఘవన్ కథను అందిస్తున్నారు.
వార్ 2 ట్రైలర్‌లో దేశ రక్షణే తమ ప్రథమ కర్తవ్యం అంటూ హృతిక్ రోషన్, ఎన్టీఆర్ చేసిన ప్రమాణం ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ ఛాలెంజ్‌తోనే సినిమాలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ క్యారెక్టర్స్ ఎంత ఇంటెన్స్‌గా, పవర్‌ఫుల్‌గా ఉంటాయన్నది మేకర్స్ చూపించారు. ట్రైలర్‌లో సినిమా కథేమిటి, అసలు ఏజెంట్ ఎవరు అన్నది రివీల్ చేయకుండా ఆడియెన్స్‌లో సస్పెన్స్ క్రియేట్ చేశారు మేకర్స్. ట్రైలర్‌లో స్టోరీకి సంబంధించి ఎలాంటి హింట్ ఇవ్వకుడదనే ఐడియా ప్రొడ్యూసర్‌దేనని రైటర్ శ్రీధర్ రాఘవన్ అన్నారు. శ్రీధర్ రాఘవన్ మాట్లాడుతూ...మాతృభూమి రక్షణ కోసం డేంజరస్ కోవర్ట్ ఆపరేషన్‌లోకి ఇద్దరు ఏజెంట్స్ అడుగుపెడతారు. దేశం కోసం అవసరమైతే ప్రాణ త్యాగానికి వెనుకాడని వారి ధైర్యసాహసాలను, పోరాటాన్ని చాటిచెబుతూ స్పై యూనివర్స్ ప్రమాణం ఉంటుంది. ఈ ప్రమాణం సినిమా కథను, హీరోయిజాన్ని ఎలివేట్ చేస్తూ ఆడియెన్స్‌కు థియేటర్లలో హై ఫీల్ ఇస్తుంది. దేశం కోసం పోరాడే ఇద్దరు ఏజెంట్లు ఒకరితో మరొకరు ఎందుకు తలపడాల్సి వచ్చింది అన్నది సినివాలో క్యూరియాసిటీని కలిగిస్తుంది. అసలు ఈ ఇద్దరిలో నిజమైన ఏజెంట్ ఎవరు? వారిద్దరి మధ్య ఉన్న లింక్ ఏమిటన్నది థ్రిల్లింగ్‌ను పంచుతుంది అని శ్రీధర్ రాఘవన్ చెప్పారు. వార్ 2 మూవీ తెలుగు హిందీ, భాషల్లో వరల్డ్ వైడ్‌గా ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుంది. ఈ స్పై యాక్షన్ మూవీలో కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ఐకానిక్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్ 25 ఏళ్ల నట ప్రస్థానాన్ని ఘనంగా సెలబ్రేట్ చేసేలా వార్ 2 ఉండబోతున్నట్లు మేకర్స్ పేర్కొన్నారు.



29-7Pg5.qxd:29-7Pg5.qxd 01/01/01 8:05 AM Page 1



# పహల్గాం బాధితులకు 'సిందూర్'తో న్యాయం



## మన సైనికుల సత్తా పరీక్షించడం సబబు కాదు..

## లోక్‌సభలో రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్

**న్యూఢిల్లీ,జూలై 28:** పహల్గాం దాడిలో ప్రియమైన వారిని కోల్పోయిన బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించినట్లు రక్షణమమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. పాక్ పీచమణిచి కాళ్లబేరానికి వచ్చేట్లు చేశామని లోక్‌సభలో జరిగిన చర్చలో తేల్చిచెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా రాజకీయ, సైనిక లక్ష్యాలు నెరవేరాయని వివరించారు. యుద్ధం ప్రారంభించడం తమ లక్ష్యం కాదని తేల్చిచెప్పారు. మన దేశానికి చెందిన ఎన్ని విమానాలు కూలాయనే ప్రశ్నల నేపథ్యంలో దేశ భద్రత విషయంలో చిన్న చిన్న విషయాలకు అంత ప్రాధాన్యత ఉండదని స్పష్టంచేశారు. మన సైనికుల సత్తాను ప్రశ్నించడం విపక్షాలకు సరికాదు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నా. ఈ ఆపరేషన్ తర్వాత పాక్ సైన్యం మనపై దాడికి దిగింది. పాక్ దాడులను మనం సమర్థంగా తిప్పికొట్టాం. పాక్‌పై మనసైనికులు మిసైళ్లతో విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో పాకిస్థాన్‌లోని మిసైల్ లాంచింగ్ స్టేషన్ ధ్వంసమైంది. అనంతరం పాక్ మనపై జరిపిన దాడులను భారత రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది.

**దాయాది దేశం దాడులను మనం సమర్థంగా అడ్డుకున్నాం: రాజ్‌నాథ్ సింగ్**

రక్షణ శాఖ మంత్రి ఈ సందర్భంగా భారత వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసిందని భారత సైన్యాన్ని అభినందించారు. "మన త్రివిధ దళాలు కలిసి పాక్ దాడులను తిప్పికొట్టాయి. ఆపరేషన్ సిందూర్‌లో ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మన సైనికులు పాక్‌పై దాడులు జరిపారు. అత్యంత కచ్చితత్వంతో ఉగ్ర శిబిరాల్లోకి చొచ్చుకెళ్లి మరీ ఉగ్రవాదులను హతమార్చాం. ఉగ్రవాదులపై మనం చేసిన దాడులను అనేక దేశాలు సమర్థించాయి. సరిహద్దులు దాటి వెళ్లడం ఆపరేషన్ సిందూర్ లక్ష్యం కాదు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే సంస్థలను ధ్వంసం చేయడం, ఉగ్రవాదులకు బుద్ధి చెప్పడమే మా లక్ష్యం. భారత దాడులతో ఉక్కిరిబిక్కిరైన దాయాది దేశం దాడులను వెంటనే ఆపాలని పాక్ అధికారులు విజ్ఞప్తి చేశారుచి" అని మంత్రి పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సైన్యానికి మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందనలు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి బదులుగా ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనిక ఆపరేషన్ చేపట్టామన్నారు. దేశ ప్రజలను రక్షించడం మా ప్రభుత్వ బాధ్యత ఆయన అన్నారు. పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య అని అభివర్ణించారు. ఉగ్రవాదులు పర్యాటకుల్ని మతం పేరు అడిగి మరీ కాల్చి చంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఆపరేషన్ సిందూర్‌కు ముందు సైనికులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సైన్యం దాడులు జరిపిందని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో వందకు పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టామని తెలిపారు. మే 7 రాత్రి భారత బలగాలు తమ శక్తి, సామర్థ్యాలు చాటిచెప్పాయన్నారు. పీవోకే, పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందన్నారు. మన సైనికులు ఏడు ఉగ్ర శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశాయని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ కేవలం 22 నిమిషాల్లో పూర్తి చేశారని తెలిపారు.



# సరిహద్దు భద్రతకోసం బిఎస్‌ఎఫ్ దళాలకు బాడీ కెమేరాలు

**న్యూఢిల్లీ,జూలై 28:** భారత సరిహద్దుల భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా భారత సరిహద్దు భద్రతా దళం బిఎస్‌ఎఫ్ ఒక కీలకమైన ముందడుగు వేసింది. దేశంలోని అత్యంత సున్నితమైన భారత్–బంగ్లాదేశ్ అంతర్జాతీయ సరిహద్దులో విధులు నిర్వహిస్తున్న సైనికులకు 5,000కు పైగా అత్యాధునిక బాడీవోర్న్ కెమెరాలు, బయోమెట్రిక్ డేటాను సేకరించే పరికరాలను అందజేసింది. ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానం సరి హద్దుల్లో అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడంలో, మరింత పారదర్శకతతో కూడిన నిఘాను నిర్వహించడంలో బిఎస్‌ఎఫ్‌కు గణనీయంగా తోడ్పడుతుంది. ఈ బాడీ కెమెరాల ప్రధాన ఉద్దేశ్యం సరిహద్దుల్లో జరిగే ప్రతి సంఘటనను వీడియో రూపంలో రికార్డు చేయడం. ఈమధ్య కాలంలో బంగ్లాదేశీయుల దేశంలోకి అక్రమంగా చొరబడుతున్నారు. అంతేకాకుండా భారత సైన్యంపైనే దాడులు చేస్తున్నారు. వీటిని అందరి కళ్లకు కట్టినట్లు చూపించాలనే ఉద్దేశంతోనే బిఎస్‌ఎఫ్ ఈనిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా చొరబాటును గుర్తించినప్పుడు వారిని వెనక్కి పంపే ప్రక్రియకు సంబంధించి దృశ్య ఆధారాలను సేకరించడంలో ఇవి కీలక పాత్ర పోషించబోతన్నాయి. అంతేకాకుండా అక్రమ రవాణా, మానవ అక్రమరవాణా వంటి సరిహద్దు నేరాలకు సంబంధిం చిన సాక్ష్యాలను నమోదు చేయడంలో, నేరగాళ్ల భద్రతా సిబ్బం దిపై దాడి చేసిన సందర్భాలను డాక్యుమెంట్ చేయడంలో ఈకెమెరాలు ఎంతగానో ఉపయోగ పడనున్నాయి. అయితే ఈ బాడీ కెమెరాలు రాత్రిపూట కూడా స్పష్టంగా రికార్డుచేసే నైట్‌విజన్‌సామర్థ్యాన్ని కల్గిఉన్నాయి. 12 నుండి 14 గంటల పాటు నిరంతరంగా వీడియోలను రికార్డు చేసే బ్యాటరీసామర్థ్యంకూడా ఉన్నట్లు అధికారులు వివరిస్తున్నారు. బీఎస్‌ఎఫ్ అతిగా బలప్రయోగం చేసిందన్న ఆరోపణలువచ్చినప్పుడు వాటిని ఎదుర్కో వడానికికూడా ఈ వీడియో ఆధారాలు ఉపయోగపడనున్నాయి. బాడీకెమెరాలతో పాటు బయోమెట్రిక్ డేటాను సేకరించే పరికరా లను కూడాకొన్ని సరిహద్దుపోస్టులలో ఏర్పాటుచేశారు.

## బ్యాంకాక్‌లో కాల్పుల కలకలం

### ఆరుగురి మృతి



**బ్యాంకాక్, జూలై 28:** థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఓ దుండగుడు కాల్పులకు తెగపడ్డాడు. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. అనంతరం దుండగుడు తననుతాను కాల్చుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. స్థానిక మీడియా సంస్థలు వెల్లడించిన వివరాల ప్రకారం.. బ్యాంకాక్‌లోని ఓర్ టు కో మార్కెట్‌లోకి చొరబడిన సాయుధుడు జరిపిన కాల్పుల్లో నలుగురు సెక్యూరిటీ గార్డులు, ఓ మహిళ మృతి చెందారు. ప్రసిద్ధ పర్యాటక ప్రదేశమైన చతుచక్ మార్కెట్ సమీపంలో ఈ ఘటన జరగడంతో స్థానిక ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కాల్పులకు థాయ్‌లాండ్–కంబోడియా సరిహద్దుల వద్ద జరుగుతున్న ఘర్షణలతో ఏమైనా సంబంధంఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా బ్యాంకాక్‌లో దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. ఇటీవల మే నెలలో కూడా థాంగ్ జిల్లాలోని ఓ పాఠశాల సమీపంలో దుండగుడు జరిపిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.

# ఔట్‌హౌస్‌లో నగదు లభిస్తే అది జడ్జిదేనని ఎలా భావిస్తారు?

## సుప్రీంలో విచారణజరుగుతుంటే

## అభిశంసన చర్చను ఎలా ప్రవేశపెడతారు?

## జస్టిస్ వర్మ కేసులో కపిల్ సిబాల్ వాదనలు





**న్యూఢిల్లీ,జూలై 28:** జడ్జి ఇంటి ఆవరణలోని ఔట్‌హౌస్‌లో నగదు లభిస్తే అది జడ్జికే చెందినదని ఎలా భావిస్తారని జస్టిస్ వర్మ కేసులో న్యాయవాది కపిల్‌సిబాల్‌ప్రశ్నించారు. ఒకవ్యక్తి తప్పుచేసినట్లు నిరూపితం కాకుండానే ఆయనపై పార్లమెంటులో ఎలాచర్చకు ప్రవేశపెడతారని కపిల్ తన వాదనలు వినిపించడంతో జస్టిస్ వర్మ కేసులో కొత్త ట్విస్ట్ చోటుచేసుకుంది. దేశంలో న్యాయవ్యవస్థ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తుందని అందరూ భావిస్తారు. కానీ, ఢిల్లీలోని ఓ హైకోర్టు జడ్జి నివాసంలో భారీ మొత్తంలో నగదు లభ్యమైన ఘటన కేసు తీర్పు మాత్రం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఈ కేసులో జస్టిస్ యశ్వంత్ వర్మా సుప్రీంకోర్టు చర్యలను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ యశ్వంత్‌వర్మ ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్న సమయంలో, ఆయన నివాసంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈసందర్భంగా ఆయన ఇంటిలో భారీమొత్తంలో నగదు లభ్యమైంది. ఈ ఘటన అనేక అనుమానాలకు, అవినీతి ఆరోపణలకు దారితీసింది. దీని పర్యవసానంగా, జస్టిస్‌వర్మనుఢిల్లీ హైకోర్టునుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఈ ఆరోపణలను పరిశీలించడానికి ముగ్గురు న్యాయమూర్తులతో ఒకప్యానెల్‌ను ఏర్పాటుచేశారు. ఈ ప్యానెల్ నివేదిక ఆధారంగా జస్టిస్ వర్మాను తొలగించాలని సిఫార్సు చేశారు. జస్టిస్ వర్మ ఈ సిఫార్సును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో భారతదేశ సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. అయితే, సుప్రీంకోర్టు ఈ పిటిషన్ దాఖలు చేసిన తీరును తప్పుబట్టింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన బెంచ్ ఈ పిటిషన్ దాఖలు చేయకూడదని తెలిపింది. మీ ప్రధాన సమస్య సుప్రీంకోర్టుతోనే ఉందని తెలిపింది. అలాగే, ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నివేదికను పిటిషన్‌తో జతచేయకపోవడంపై కూడా జస్టిస్ దత్తా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కేసులో జస్టిస్ వర్మా తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. రాజ్యాంగంలో న్యాయమూర్తిని తొలగించేందుకు స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని, ఆ నిబంధనల ప్రకారం న్యాయమూర్తి తప్పిదం నిరూపితం కాకముందే ఆయనపై చర్చ జరపడం సరికాదని వాదించారు. రాజ్యాంగం ప్రకారం, న్యాయమూర్తి తప్పిదం నిరూపితం కాకుండా పార్లమెంటులో కూడా చర్చించడం నిషేధమన్నారు. రాజ్యాంగ విరుద్ధమని అలాంటప్పుడు, ఈ విధంగా బహిరంగంగా చర్చలు, మీడియా ఆరోపణలు, న్యాయమూర్తులపై విమర్శలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని సిబల్ పేర్కొన్నారు. అలాగే, నగదు జస్టిస్ వర్మ ఇంటిలోని అవుట్ హౌస్‌లో లభ్యమైందని, అది జడ్జికి చెందినదని ఎలా నిర్ధారించగలమనిప్రశ్నించారు. దీనికి జస్టిస్ దత్తా, పోలీసులు, ఎఫ్ఐఆర్, సిబ్బంది అంతా అక్కడఉన్నారు, నగదు లభ్యమైందని సమాధాన మిచ్చారు. సిబల్ మాత్రం, జడ్జి సిబ్బంది అక్కడ లేరని, ప్యానెల్ నివేదిక విశ్వసనీయం కాదని వాదించారు. జస్టిస్ వర్మ తన పిటిషన్‌లో సుప్రీంకోర్టు ప్యానెల్ తన వాదనను సరిగ్గా వినలేదని పేర్కొన్నారు. న్యాయమూర్తిని తొలగించే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉందని, సుప్రీంకోర్టు ఈ విషయంలో సిఫార్సు చేయడం రాజ్యాంగంలోని అధికార విభజన సూత్రాన్ని ఉల్లంఘించడమేనని ఆయన వాదించారు. న్యాయవ్యవస్థ పార్లమెంటు అధికారాలను స్వాధీనం చేసుకోవడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని ఆయన తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. ఈ కేసు తదుపరివిచారణ బుధవారంజరగనుంది. ఈ వ్యవహారం భవిష్యత్తులో న్యాయవ్యవస్థపై ప్రజలవిశ్వాసాన్ని, రాజ్యాంగ సమతుల్యతను ఎలా ప్రభావితం చేస్తుందో చూడాలి మరి.

# గబ్బిలాల మాంసంతో చిల్లీచికెన్ అంటూ విక్రయాలు!

**చెన్నై,జూలై 28:** గబ్బిలాలతో తయారు చేసిన చిల్లీ చికెన్‌ను అమ్ముతున్న వైనం తమిళనాడులో వెలుగులోకి వచ్చింది. సేలంజిల్లా ఓమలూరు సమీపంలోని డానిష్‌పేట అటవీ ప్రాంతంలో గబ్బిలాలను చంపి ఆ తర్వాత వాటిని వండి చిల్లీ చికెన్‌గా అమ్ముతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పాపం ఇది నిజమైన చికెన్ అనుకుని అక్కడి స్థానిక ప్రజలు తింటున్నారని పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చింది. డానిష్‌పేట పరిధిలోని తోప్పూర్ రామస్వామి కొండ ప్రాంతంలో తరచుగా తుపాకీకాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయని డానిష్‌పేట అటవీ కార్యాలయానికి సమాచారం అందింది. దీంతో ఫారెస్ట్ రేంజర్ విమల్‌కుమార్ నేతృత్వంలోని అటవీ శాఖ అధికారులు ఆ ప్రాంతంలో గస్తీనిర్వహించారు.. నిజంగానే అక్కడ తుపాకీ కాల్పుల శబ్దాలు వారికి వినిపించాయి. దీంతో ఏంటనివారు అటవీ ప్రాంతాన్ని మొత్తంగాలించారు. ఈ క్రమంలోనే వారికి కమల్,సెల్వం అనే ఇద్దరు వ్యక్తులు కన్పించారు.వెంటనే అటవీశాఖ అధికారులు వారి ఇద్దరిని పట్టుకుని తుపాకీ స్వాధీనంచేసుకున్నారు. ఆ తర్వాత వారిని విచారించగా వారు ఎలాంటి విషయాలు చెప్పలేదు. కాకపోతే వారిద్దరూ ఓహోటల్ నిర్వహిస్తూ చికెన్‌అమ్ముతున్నారు. దీంతో వారు గబ్బిలాల మాంసంతోనే చికెన్ చేస్తున్నట్లు అనుమానించిన స్థానికులు అదే నిజమై ఉంటుందని పోలీసులకు చెప్పారు. ఇలా పెద్ద ఎత్తున ఆరోపణలు రాగా పోలీసులు వారిద్దరినీ అరెస్ట్ చేశారు. అయితే ప్రస్తుతం వారు నోరు మెదపడం లేదని, తాముఎలాంటి తప్పు చేయడంలేదనిమాత్రమే చెబుతున్నారని పోలీసులు వివరించారు. ఈకేసును మరింతలోతుగా దర్యాప్తుచేసినతర్వాతే అసలువిషయాలు తెలుస్తాయని అంటున్నారు.



## ఏప్రిల్ 22నుంచి జూన్17వరకూ ట్రంప్, మోడీలమధ్య ఎలాంటి చర్చల్లేవ్!

### పార్లమెంటులో విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, జూలై 28:** పహల్గాంవ్ దాడి తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన తరుణంలో కాల్పులు తానే విరమింపచేసానన్న ట్రంప్ వ్యాఖ్యలపై పార్లమెంటులో విదేశాంగ మంత్రి జైశంకర్ సమాధానం ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధానిమోడీలమధ్య ఏప్రిల్ 22వ తేదీనుంచి జూన్ 17వ తేదీ మధ్యలో ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని ఆయన ప్రకటించారు. జూన్17వ తేదీ కాల్పుల విరమణ రోజువరకూ కూడా ఎలాంటి సంభాషణలు లేవని, పార్లమెంటులో విదేశాంగ మంత్రి ప్రకటించారు. వివాదాన్ని ముగించాలని, కాల్పులు నిలిపి వేయాలని తాను స్వయంగా పాకిస్తాన్, భారత్‌లను కోరానని అందువల్లనే అతి పెద్ద అణుయుద్ధం నిలిచిపోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.ట్రంప్ మొదటిసారిగా ప్రకటించినప్పటినుంచి కూడా భారత్ పదేపదే ఖండిస్తూవచ్చింది. ఎలాంటి మధ్యవర్తిత్వ సంప్రదింపులను కూడా తాము కోరుకోవడం లేదని తెగేసి చెప్పిందని జైశంకర్‌స్పష్టంచేసారు. వాస్తవానికి ప్రధాన మంత్రి మోడీ స్వయంగా ఈ సందేశం అమెరికా అధ్యక్షుడితో జూన్ మధ్యకాలంలో చెప్పారని కూడా అన్నారు.కాల్పుల విరమణకు, అమెరికా వాణిజ్య ఒప్పందానికి ట్రంప్ లింకుపెట్టడాన్ని కూడా భారత్ తీవ్రంగావ్యతిరేకించింది. అణు క్షిపణుల క్రయవిక్రయాలు మానేద్దామని కూడా చెప్పానని యుద్ధంనిలిపివేస్తేనే వాణిజ్యచర్చలుంటాయని చెప్పడంతో కాల్పులునిలిచిపోయాయన్నారు.

## చైనా రేడియో వ్యవస్థను వాడుకున్న ఉగ్రవాదులు

### పక్షంరోజులనుంచి అనుమానాస్పద సంభాషణల గుర్తింపు

**శ్రీనగర్,జూలై 28:**పహల్గాం దాడిలోపాల్గొని అప్పటినుంచి పాకిస్థాన్‌కు పోకుండా మరింతగా ఉగ్రకార్యకలాపాలు కొనసాగించేందుకు పథక రచనలుచేస్తున్న ఉగ్రవాదులకాలం మూడింది. వారి పాపం పండింది. యుద్ధంలో ఆరితేరిన యోధులుగా పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాల్లో శిక్షణపొంది మరీ వచ్చి మన అమాయక పర్యాటకులను కాల్చివేసారు. దట్టమైన అటవీప్రాంతంలో చైనా రేడియో తరంగాలు యాక్టివ్‌గా ఉన్నట్లు భారత సైన్యం గుర్తించింది. దట్టమైన అటవీప్రాంతంలో ఈ సంకేతాలను తర్జుమాచేసుకుంటూ అనుమానాస్పద సంభాషణలు కొనసాగుతున్నట్లుగుర్తించారు. అంతేకాకుండా ఆప్రాంతంలో తిరుగాడే సంచార జాతులను కూడా దారిలోకి తెచ్చుకుని వారినుంచి కూడా సమాచారంసేకరించిన సైన్యం జాయింట్‌ఆపరేషన్‌ను నిర్వహించింది. ఆపరేషన్‌మహదేవ్‌కుముందు ఉగ్రవాదులు స్థానికుల సాయంతో అన్ని వసతులు పొందుతున్నట్లుగుర్తించారు. నిఘా సంస్థ లన్నీ ఒక్కసారిగా పంజా విసిరాయి. వారికి సౌకర్యాలు, వసతులు కల్పిస్తున్న ఇద్దరిని అరెస్టుచేసి మొత్తం ఆరాతీసారు. 14రోజులనుంచి సందేహాస్పద చిట్‌చాట్‌జరుగుతున్నట్లుసైన్యం కనిపెట్టింది.

# భద్రతాలోపాల నిందను ఎల్జీపై నెట్టేయడం సరికాదు:

## లోక్‌సభలో విపక్ష నాయకుడు గౌరవ్ గగోయ్

**న్యూఢిల్లీ,జూలై 28:** పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. తొలుత కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేక చర్యలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ చర్చలో పాల్గొంటూ, జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో భద్రతా లోపాలకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బాధ్యత తీసుకోవాలన్నారు. భత్రలా లోపాల నిందను లెఫ్టినెంట్ గవర్నర్‌పై నెట్టేయడం సరికాదని పేర్కొన్నారు.

టెర్రరిస్టులను ఇంతవరకూ ఎందుకు పట్టుకోలేదు పహల్గాం ఉగ్రదాడి జరిగి 100 రోజులైన తర్వాత కూడా ఆ దాడిలో పాల్గొన్న ఐదుగురు ఉగ్రవాదులను పట్టుకోవడంలో కేంద్ర వైఫల్యాన్ని గౌరవ్ గొగోయ్ ప్రశ్నించారు. మీ దగ్గర డ్రోన్లు, పెగాసస్‌లు, శాటిలైట్లు ఉన్నాయి. కానీ ఉగ్రవాదులను పట్టుకోలేకపోయరు అని నిలదీశారు. పాక్‌నుంచి ఎలా పహల్గాం చేరారు ఆపరేషన్ సిందూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ప్రకటనలో జమ్మూకశ్మీర్‌లో ఇటీవలజరిగిన పహల్గాం ఉగ్ర దాడికి సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంలో విఫలమయ్యారని గొగోయ్ విమర్శించారు.

# ఆపరేషన్ తందూర్ కోరుకున్నాం.. సిందూర్ కాదు!

## లోక్‌సభలో సమాజ్‌వాదీ పార్టీ ఎంపి రామశంకర్ రాజ్‌భర్



**న్యూఢిల్లీ, జూలై 28:** ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం లోక్‌సభలో చర్చ జరిగింది. ఆ చర్చలో సమాజ్‌వాదీ పార్టీ నేత, ఎంపి రామశంకర్ రాజ్‌భర్ మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశం ఆపరేషన్ తందూర్ కోరుకుందన్నారు. ఆ దాడికి కారణమైన ఉగ్రవాదులను రోస్ట్ చేయాలని దేశ ప్రజలు కోరుకున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆశించలేదన్నారు. ప్రభుత్వం సరైన రీతిలో చర్యలు తీసుకునేందుకు విఫలం అయిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో జరిగిన జాప్యాన్ని ఆయన ప్రశ్నించారు. మూడు రోజుల్లో చేపట్టాల్సిన మిషన్‌ను ఎందుకు 17 రోజులు ఆలస్యంగా చేపట్టినట్లు అని ఆయన నిలదీశారు. పహల్గామ్ అటాక్ పట్ల దేశ ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, ఆపరేషన్ సిందూర్ కాదు.. ఆపరేషన్ తందూర్ కోసం ప్రజలు ఎదురుచూశారన్నారు. సిందూర్ సమయంలో చనిపోయిన వంద మంది ఉగ్రవాదుల్లో.. పహల్గామ్ ఉగ్రదాడి నిందితులు ఉన్నారా అని ఆయన పశ్నించారు.

శివసేన (యుబిటి) ఎంపి అరవింద్ సావంత్ మాట్లాడుతూ.. ఎన్నికలు జరగనున్న బీహార్‌కు వెళ్లారని, కానీ పహల్గామ్‌కు ఎందుకు వెళ్లలేదని ప్రధాని మోడీని ఆయన ప్రశ్నించారు. మణిపూర్‌కు కూడా ఇంతవరకు ఎందుకు వెళ్లలేదన్నారు. దీని పట్ల మీరేమైనా సిగ్గుపడుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ పట్ల అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని ఎందుకు ఎక్స్‌లో పోస్టు చేయడం లేదని ప్రధాని మోడీని అడిగారు. అమెరికా అధ్యక్షుడి ముందు మీరు నిలబడినప్పుడు మీ ఎత్తు 5 అడుగులకు తగ్గుతుందని, మీ ఛాతి 56 ఇంచుల నుంచి 36 ఇంచులకు కుంచించుకుపోతుందని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడంటే మీరెందుకు అంత భయపడుతున్నారని కల్యాణ్ బెనర్జీ అడిగారు.స్వతంత్ర ఎంపి పప్పూయాదవ్ మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి కారణమైన ఉగ్రవాదులను ప్రభుత్వం ఇంతవరకు ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. నెల రోజులు దాటినా వాళ్లను పట్టుకోలేదంటే, అప్పుడు దేశం సురక్షితమైన చేతుల్లోలేదని అర్థంఅవుతోందన్నారు. కాంగ్రెస్ ఎంపి మనీశ్‌తివారీ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌ప్రేరేపిత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ ఐక్యంగా ఉందని, మే 7 నుంచి 10వ తేదీ మధ్య జరి గిన ఆపరేషన్‌తో పాక్ ఉగ్రవాదాన్ని ఎంతవరకు కట్టడి చేయగలిగామని ఆయన ప్రశ్నించారు.

ఆపరేషన్ సిందూర్‌తో ఏం సాధించామో ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేకపోయిందని కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ మసూద్ అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులు బతికున్నారా లేక హతమయ్యారా అని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఏంసాధించామో ప్రధానిమోడీ స్వయంగాపార్లమెంట్‌లో వెల్లడించాలన్నారు.

# సంక్షిప్తంగా..

## గాజాలో పాక్షిక కాల్పుల విరమణ



**డెయిర్ అల్-బలా, జూలై 28:** గాజాలో ఆకలి మరణాలతో ఇజ్రాయెల్ కొంత దిగివచ్చింది. జనాభా అధికంగా ఉన్న మూడు ప్రాంతాల్లో రోజుకు 10 గంటలపాటు కాల్పుల విరమణను అమలు చేయాలని నిర్ణయించింది. దీనిని ఆదివారం నుంచే అమలులోకి తెచ్చింది. గాజా సిటీ, డెయిర్ అల్–బలా, మువాసీ ప్రాంతాల్లో ఈ కాల్పుల విరమణను స్థానిక కాలమానం ప్రకారం.. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ అమలు చేస్తున్నామని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. దీని వల్ల ఆహారం అందడానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొంది. ఇజ్రాయెల్ పాక్షిక కాల్పుల విరమణను ఐక్యరాజ్య సమితి ఆహార సంస్థ స్వాగతించింది. కానీ అవసరమైన వారందరికీ ఆహారం అందాలంటే విస్తృత కాల్పుల విరమణ అవసరమరి అభిప్రాయపడింది. హమాస్‌కు వ్యతిరేకంగా గాజాలోని మిగిలిన ప్రాంతాల్లో దాడులు కొనసాగుతున్నాయని ఇజ్రాయెల్ వెల్లడించింది.

## విమానం గాల్లో ఉండగా.. పేల్చేస్తానంటూ కేకలు

**స్కాట్లాండ్, జూలై 28:** విమానం గాల్లో ఉండగా ఓ ప్రయాణికుడు అందరినీ భయభ్రాంతులకు గురిచేశాడు. తన వద్ద బాంబు ఉందని, దాన్ని పేల్చేస్తానంటూ కేకలు వేశాడు. యుకెలోని స్కాట్లాండ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. లుటన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఈజీజెట్ విమానం ఆదివారం సాయంత్రం గ్లాస్గోకు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటి తరువాత ప్రయాణికుడు తన సీట్లో నుంచి లేచి గట్టిగట్టిగా కేకలు వేయడం మొదలుపెట్టాడు. 'నా దగ్గర బాంబు ఉంది. ఈ విమానాన్ని పేల్చేస్తా. అమెరికాకు చావు.. ట్రంప్‌నకు మరణం' అంటూ అరిచాడు. దీంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన సిబ్బంది అతడిని పట్టుకొని బంధించారు. సమీపంలోని ఎయిర్‌పోర్టులో విమానాన్ని అత్యవసరంగా దించేశారు. ల్యాండ్ అవగానే నిందితుడిని పోలీసులకు అప్పగించారు.

## అత్యధిక కాలం యుపి సిఎంగా యోగి ఆదిత్యనాథ్

**లక్నో,జూలై 28:** ఉత్తరప్రదేశ్‌కు వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా యోగి ఆదిత్యనాథ్ గుర్తింపు పొందారు. యుపికి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఇప్పటివరకు మాజీ సిఎం గోవింద్ వల్లభ్ పంత్ ఉన్నారు. ఇప్పుడు ఆయన రికార్డును యోగి ఆదిత్యనాథ్ బద్దలుకొట్టారు. గోవింద్ వల్లభ్ పంత్ వరుసగా 8 సంవత్సరాల 127 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగి, రాష్ట్రానికి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. సోమవారంతో కలిపి యోగి ఆదిత్యనాథ్ వరుసగా 8 సంవత్సరాల 4 నెలల 10 రోజులు యూపి సిఎంగా కొనసాగారు. దాంతో గోవింద్ వల్లభ్ పంత్ రికార్డు బద్దలైంది. ఈ విషయాన్ని యుపి సిఎంవో వెల్లడించింది.

## అందుకే మీరు మరో 20 యేళ్లు ప్రతిపక్షంలోనే ఉంటారు!



**న్యూఢిల్లీ,జూలై 28:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో కోపంతో ఊగిపోయారు. విదే శాంగ మంత్రి ఎస్ జైశంకర్ లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్ గురించి వివరణాత్మక సమాచారం ఇస్తున్న సమయంలో ప్రతిపక్షాలు ఆయన ప్రసంగానికి అడ్డుతగులుతున్న తరుణంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా లేచి నిలబడి ప్రతిపక్ష సభ్యులపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. అమిత్ షా మాట్లాడుతూ ప్రతిపక్షాలు భారత విదేశాంగ మంత్రిని నమ్మకుండా వేరే దేశాన్ని నమ్ముతా యనే వాస్తవాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. వారి (కాంగ్రెస్) పార్టీలో విదేశీయుల ప్రాముఖ్యతను నేను అర్థం చేసుకోగలను కానీ వారి పార్టీకి సంబంధించిన అన్ని విషయాలను ఇక్కడ సభలో రుద్దకూడదు. అందుకే మీరు మరో 20 ఏళ్లు ప్రతిపక్షంలోనే ఉంటారు. వారు మాట్లాడుతున్నప్పుడు, మేం ఓపికగా వింటున్నాం. నిన్న ఎన్ని అబద్ధాలు చెప్పారో నేను మీకు చెబుతాను. అయినప్పటికీ, విషం అనుకుని మేం అబద్ధాలు తాగాము. ఇప్పుడు మనం నిజం వినలేకపోతున్నాం. ఇంత తీవ్రమైన అంశం చర్చిస్తున్నప్పుడు, విదేశాంగ మంత్రి మాట్లాడుతున్నప్పుడు, ప్రతిపక్షం అంతరాయం కలిగించడం సముచితమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

29-7Pg6exHMNWJQE.qxd:29-7Pg6exHMNWJQE.qxd 01/01/01 9:26 AM Page 1





సోమవారం తూర్పు కంభంపాడు గ్రామంలో జరిగిన సుపరిపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

## ప్రతి హామీని నెరవేరుస్తున్నాం: మంత్రి ఆనం

**చేజర్ల (నెల్లూరు), జూలై 28, ప్రభాతవార్త :** గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తున్నామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం తూర్పు కంభంపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు పలు అభివృద్ధికార్యక్రమాలు పాల్గోని ప్రారంబోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతు గత 5 సంవత్సరాలు వైసిపి పాలనలో ఆనాటి ప్రభుత్వం 10.5 లక్షల కోట్లు రూపాయాల అప్పులను ప్రజలపై రుద్దిందని తెలిపారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం వీటన్నింటిని అధికమించి ఇచ్చిన ప్రతి హామిని అంచలంచలుగా అమలు చేస్తు ప్రజా సంక్షేమమే పరమావాధిగా రాష్ట్ర అభివృద్దే ద్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఇంత ఆర్దిక ఇబ్బందులలోను ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు కల్పిస్తు సంక్షేమ పథకాలు సైతం అదే తరహాలో కొనసాగిస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కార్యదక్షత అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని పేర్కున్నారు. **మెట్ట ప్రాంత యువత ఉజ్వల భవిష్యత్తుకోసమే మెగా జాబ్ మేళా:** ఎన్‌డిఎ కూటమి నాయకులంతా సమిష్ట జాబ్ మేళా విజయవంతం కోసమే పనిచేస్తున్నామని మంత్రి ఆనం తెలిపారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆద్వర్యంలో మంత్రి నారాలోకేష్ సహకారంతో ఆత్మకూరులో మెగా జాబ్ మేళాను ఆగష్టు 1,2 వ తేదిలలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడు కూడా ఆత్మకూరులో ఇంత పెద్దఎత్తున జాబ్ మేళా జరగ లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సలహా దారుడు జి. సతీష్‌రెడ్డి , మంత్రి నారాయణ ,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ జాబ్ మేళాకు హాజరౌతారని తెలిపారు. ఆత్మకూరులో ప్రభుత్వ ఐటిఐ,పాలిటెక్నిక్,ప్రవేటు ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక విద్యనభ్యసించి ఖాళీగా ఉన్న ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధీ అవకాశాలు కల్పించడమే జాబ్ మేళా లక్ష్యమని పేర్కొన్నారు. కాగా రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి తూర్పు కంభం పాడు గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీనాయకులు, మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు, మాజీ సర్పంచ్ కొమ్మి రమేష్‌నాయుడు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలలతో అభిమానులు, తెలుగుదేశం పార్టీనాయకులు మంత్రిని ఘనంగా సత్కరించారు.

## డ్రైవరు పోస్టులకు ధరఖాస్తులు: కందుకూరు డీఎం

**వలేటివారిపాలెం (నెల్లూరు), జూలై 28, ప్రభాతవార్త:** ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న దృష్ట్యా తాత్కాలిక డ్రైవరు పోస్టులకు అర్హులైన అభ్యర్దులు ధరఖాస్తు చేసుకోవాలని కందుకూరు డిపో మేనేజర్ శ్రీనివాసరావు ప్రభాతవార్తతో తెలిపారు. రోజుకు రూ.800లకి పైగా వేతనం చెల్లించే అవకాశం ఉందన్నారు.అర్హతలతో కూడిన నిర్ణీత ధరఖాస్తును కందుకూరు డిపో కార్యాలయంలో అందచేయాలన్నారు. పూర్తి వివరాలకు డీపోలో సంప్రదించాలని సూచించారు.

## ప్రజాసంక్షేమమే కూటమి ధ్యేయం : ఎమ్మెల్యే ఇంటూరి



సోమవారం వలేటివారిపాలంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

**వలేటివారిపాలెం (నెల్లూరు), జూలై 28, ప్రభాతవార్త:** ఆగస్టు 15నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తున్నట్లు స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వ రరావు అన్నారు. ఇందుకు అవస రమైన అన్ని చర్యలపై ఆర్టీసీ కస రత్తు చేస్తుందన్నారు. ప్రజా సంక్షే మమే కూటమి ప్రభుత్వ ధ్యేయమ న్నారు. సోమవారం వలేటివారిపాలెంలో సుపరిపాలనలో తొలి ఎడాది పాలన కార్యక్రమం నిర్వహించారు.స్దానిక ఎస్సీకాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నేతలు ఇంటి ంటికి తిరుగుతూ ఏడాది పాలనను విశదీ కరించారు. కరపత్రాలను పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో సర ్పంచ్ శ్రీలత,తెదేపా అధ్య క్షుడు మాదాల లక్ష్మినరసింహం,సొసైటీమాజీ అధ్యక్షులు వలేటి నరసింహం, గుత్తా మహేశ్వరరావు, తెదేపా నేతలు వలేటి మధు,కొంకా రమేష్,మన్నం మాదవరావు,కాకుమాని మాల్యాద్రి, వీరమాసు ఆంజనేయులు, మాలకొండ మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి,కూనిపాలెం సర్పంచ్ రాజారమేష్, మాజీ డీలరు కాకుమాని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌బిఐలో భారీ దోపిడి

## రూ. 37.92 లక్షలు నగదు, కేజీకి పైగా బంగారం చోరీ



సేఫ్ లాకర్ పగలగొట్టిన దృశ్యం, మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ మహేష్

**హిందూపురం జులై 28 ప్రభాతవార్త:** హిందూపురంలో దొంగలు చెలరేగిపోతున్నారు. తాజాగా హిందూపురం అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తూముకుంట చెక్పోస్ట్ లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో భారీ దోపిడీ జరిగింది. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో బ్యాంక్ అధికారులు వచ్చి బ్యాంకు తలుపులు తెరువగా దోపిడీ జరిగిన విషయం బయటపడింది. పోలీసులకు సమాచారం అందడంతో డిఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో సిఐ కరీం, ఎస్ఐ ముని ప్రతాప్ సిబ్బంది అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బ్యాంకు డైనింగ్ హాల్ కు ఉన్న ఐరన్ గ్రిల్ కిటికీ ని కట్ చేసి లోపలికి ప్రవేశించిన దొంగలు ఏకంగా బ్యాంకు సేఫ్ లాకర్ ను టార్గెట్ చేశారు. గ్యాస్ కట్టర్ తో సేఫ్ లాకర్ డోర్ ను కట్ చేసి లాక్ ను పగలగొట్టారు. నగదు రూ. 37.92 లక్షలు చోరీ అయినట్టు గుర్తించారు. అదేవిధంగా ఒక కేజీకి పైగా బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయని పోలీసు వర్గాలు తెలిపాయి. హిందూపురం నుంచి బెంగళూరు వెళ్లే ప్రధాన రహదారికి సమీపంలో పారిశ్రామిక వాడలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో యదేచ్ఛగా దొంగలు దోపిడీకి పాల్పడడం ప్రజల్లో తీవ్ర కలకలం, ఆందోళన రేకెత్తించింది. ఈ ఘటనపై మీడియాతో డిఎస్పి మాట్లాడుతూ బ్యాంకు వెలుపల లోపల సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నామని చెప్పారు. అయితే కొన్నిచోట్ల సీసీ కెమెరా వైర్లను కట్ చేసినట్లు చెప్పారు. దోపిడీకి ముగ్గురు, నలుగురు పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని పూర్తి విచారణ చేశాక వివరాలు వెల్లడిస్తామన్నారు. క్లూస్ టీం రంగంలోకి దిగి వివరాలు సేకరించింది. కాగాఎస్బిఐ లాంటి ప్రధాన బ్యాంకు కూడా సెక్యూరిటీగార్డు నియమించక పోవడం వల్లే దొంగలకు తమ పని సులువుగా చేసుకునే అవకాశం దక్కిందని విమర్శలు వస్తున్నాయి.

## ఫిర్యాదుల కోసం 104ను వినియోగించాలి: ఎం.టి.కృష్ణబాబు

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణనిర్వహణ, పర్యవేక్షణ కోసం థర్డ్ పార్టీ ఏజెన్సీని ఏర్పాటు చేయాలి వైద్య,ఆరోగ్య. కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణబాబు ఆదేశించారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద సైనేజీ బోర్డులు పెట్టాలి జిల్లా స్థాయిల్లో సమావేశాలు నిర్వహించేలా కలెక్టర్లకు లేఖలు రాస్తాం ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ఫిర్యాదుల కోసం 104 కాల్‌సెంటర్‌ను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని వైద్య,ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ రాష్ట్ర స్థాయి సలహా కమిటీ ఛైర్మన్ ఎం.టి.కృష్ణబాబు ఆదేశించారు.ఎంత పరిమాణం సంబంధిత సెంటర్‌కు చేరుతోంది అనే విషయాల్ని పరిశీలించేందుకు స్వతంత్ర థర్డ్ పార్టీ ఏజెన్సీని నియమించాలని సూచించారు.

# పెట్టుబడులు పెట్టండి..పేదలకూ సాయం చేయండి

## ఏపీసింగపూర్ స్టార్టప్ ఫెస్టివల్ నిర్వహిస్తాం: సిఎం చంద్రబాబు నాయుడు



విజయవాడ జులై 28,ప్రభాతవార్తప్రతినిధి: పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ఎంపిక అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆ పెట్టుబడులు కూడా అత్యంత భద్రంగా ఉంటాయని పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చారు. ఈ ఏడాది నవంబర్‌లో విశాఖలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు సన్నాహకంగా ఏపీ సింగపూర్ బిజినెస్ ఫోరమ్ తరపున రోడ్ షో కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఈ సమావేశానికి సింగపూర్ కంపెనీల ప్రతినిధులతో పాటు ఏపీ నుంచి కూడా పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరయ్యారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో ఏపీలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీలు, ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అవకాశాలతో పాటు ఏపీ అభివృద్ధి కోసం రూపొందించిన 2047 స్వర్ణాంధ్ర ప్రణాళికలపై ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవంబర్ 14,15వ తేదీల్లో విశాఖలో నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సుకు రావాల్సిందిగా సింగపూర్ కంపెనీలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.."అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ కోసం 2014లో సింగపూర్ దేశానికి వచ్చాను. ఉచితంగా మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన పరిణామాలతో సింగపూర్ ప్రభుత్వంతో ఏపీ సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుత పర్యటన ద్వారా వాటి పునరుద్దరణకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నాను. సింగపూర్ నుంచి స్ఫూర్తితో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చాం. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ కంపోనెంట్స్, డేటా సెంటర్, ఇన్నోవేషన్, స్టార్టప్ పాలసీలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాం. ఆరు ఆపరేషనల్ పోర్టులు ప్రస్తుతం ఏపీలో అందుబాటులో ఉన్నాయి. త్వరలోనే మరో 4 పోర్టులు కూడా త్వరలో అందుబాటులోకి వస్తాయి. దేశంలోని మారిటైమ్ కార్గోలో 30 శాతం ఏపీ నుంచే జరుగుతోంది. మారిటైమ్ కార్గో రంగంలో ఏపీకి ఎంతమేర అవకాశాలు ఉన్నాయో మీరే ఊహించుకోవచ్చు. ఏపీకి అనుబంధంగా ఉన్న రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున పోర్టు కార్గో హ్యాండ్లింగ్ కు అవకాశం ఉంది. ఏపీలో 7 ఆపరేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్నాయి. అలాగే మరో 9 ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల నిర్మాణం కూడా చేయాలని భావిస్తున్నాం. ఇన్నోవేషన్ సహా విమానాల మరమ్మత్తులు, నిర్వహణ, ఓవర్ హాలింగ్ రంగాల్లోనూ పెట్టుబడులను ఆకర్షించేలా విధానాలు రూపొందించాం. ఇన్ ల్యాండ్ వాటర్ వేస్, రైల్ కార్గో లాంటి సదుపాయాలు కూడా ఏపీలో ఉన్నాయి. తక్కువ వ్యయంతో రవాణా అన్నదే మా లక్ష్యం. తద్వారా ఎగుమతులు, దిగుమతులకు పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయి."అని చంద్రబాబు వివరించారు.

**స్టార్టప్ ఎకోసిస్టం కోసం ప్రత్యేక హాబ్‌లు**

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నాం. తిరుపతి, అనంతపురం, విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖ నగరాల్లో ఈ కేంద్రాల ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేలా వివిధ పారిశ్రామికవేత్తలకు అప్పగించాం. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రతీ కుటుంబం నుంచి ఓ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంతో వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే విధానం తీసుకువచ్చాం. సింగపూర్ ప్రభుత్వంతో పాటు వివిధ కంపెనీల ప్రతినిధుల్ని కలిశాను. మీ పెట్టుబడులకు బెస్ట్ అండ్ సేఫ్ ప్లేస్ గా ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. భారత తూర్పుతీరానికి ఏపీ పెట్టుబడుల గేట్ వేగా ఉంటుంది." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఆంధ్రా సింగపూర్ స్టార్టప్ ఫెస్టివల్:** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం తర్వాత జరిగిన ముఖాముఖిలో కొన్ని కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. సింగపూర్ఏపీ స్టార్టప్ ఫెస్టివల్ నిర్వహిస్తే.. యువ పారిశ్రామిక వేత్తలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందనే ప్రతిపాదన వచ్చింది. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ రోడ్ షోలో మంత్రులు లోకేష్, నారాయణ, టీజీ భరత్, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**నేడు సీఎం చంద్రబాబు కీలక సమావేశాలు..**

సింగపూర్ పర్యటనలో మూడో రోజూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీకి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆ దేశ ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలతో సమావేశం కానున్నారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫిన్‌టెక్, ఆరోగ్య, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు వివిధ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరపనున్నారు. సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగ రత్నం, మాజీ ప్రధాని లీ హ్సియన్ లూంగ్ తోనూ భేటీ అవుతారు. అలాగే సింగపూర్ లోని వివిధ ప్రాంతాలను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం సందర్శించనుంది.

**గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో సమావేశం..**

ఉదయం 7.30 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ఆధారిత, క్లౌడ్ ఆధారిత సేవలు, డిజిటల్ ఇండియా లక్ష్యాలపై గూగుల్ క్లౌడ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నారు. ఉదయం 8 గంటలకు మైక్రో ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచశ్రేణి కంపెనీ మురాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై తయారీ, రీసెర్చ్ యూనిట్లను ఏపీలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుపుతారు. ఉదయం 8.30 గంటలకు ఎయిర్ కండిషనింగ్, కూలింగ్ టెక్నాలజీలో మేటి సంస్థ అయిన క్యారియర్ ప్రతినిధులతో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనపై సంప్రదింపులు జరుపుతారు. ఉదయం 9 గంటలకు ప్రపంచంలోని అతిపెద్ద అగ్రిగల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలలో ఒకటైన విల్మర్ ఇంటర్నేషనల్ సీఈఓ క్వాక్ కూన్ హాంగ్‌తో సమావేశం కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతుల అవకాశాలపై సీఎం చర్చించనున్నారు.

**బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం..**

మరోవైపు ఉదయం 9.30 గంటలకు షాంగ్రీలాలో జరిగే బిజినెస్ రౌండ్‌టేబుల్, నెట్‌వర్కింగ్ లంచ్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు

# నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి

### రాష్ట్రఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్

### పెదతాడివాడ వద్ద సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన



**డెంకాడ (విజయనగరం జిల్లా), జూలై 28 ప్రభాతవార్త :** ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. దీనికోసం పెద్ద ఎత్తున మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. డెంకాడ మండలం పెద తాడివాడ వద్ద రూ.2.8కోట్లతో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి, రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలను పెంచకుండానే పెద్ద ఎత్తున మౌళిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచడమే కాకుండా, విద్యుత్ రంగ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలోనే సుమారు 78,000 విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేసినట్టు తెలిపారు. ఈ ఏడాదిలోనే జిల్లాలో ఇప్పటికే 6 సబ్ స్టేషన్లను ప్రారంభించామని, మరో 3 నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం క్రింద దేశవ్యాప్తంగా కోటి ఇళ్లకు సోలార్ విద్యుత్ కనక్షన్ ఇవ్వాలనే లక్ష్యం కాగా, వాటిలో 20 లక్షలను మన రాష్ట్రానికే కేటాయించడం గర్వకారణమని పేర్కొన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని, నియోజకవర్గానికి కనీసం పదివేలకు తక్కువ కాకుండా ఏర్పాటు చేయాలని కోరారు. దీనికోసం బ్యాంకర్లు, వెండార్స్, లబ్దిదారులతో సంయుక్త సమావేశా లను నిర్వహించి, అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ నియోజకవర్గానికి కొత్తగా 5, తీరప్రాంతానికొక విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కోరామని చెప్పారు. పెదతాడివాడ వద్ద సబ్ స్టేషన్‌ను మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల జీవన విధానాన్ని మార్చడానికి ఎన్‌డిఏ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని, దీనిలో భాగంగా పెద్ద ఎత్తున మౌళిక సదుపాయాలను కల్పిస్తోందని చెప్పారు. తమ ప్రాంతంలో లోవోల్టేజీ సమస్య వల్ల తరచూ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయని, వీటిని నివారించేందుకు కొత్తగా సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించామని తెలిపారు. తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ సిఎండి పృధ్వీతేజ్ మాట్లాడుతూ దాసన్నపేట, డెంకాడ సబ్‌స్టేషన్లపై వత్తిడి తగ్గించి, నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఈ సబ్‌స్టేషన్ ఉపయోగపడుతుందని చెప్పారు. లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించడమే కాకుండా, అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు, భవిష్యత్ అవసరాలను తీర్చడానికి ఇది దోహదం చేస్తుందని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టిల ఇళ్లకు సూర్యఘర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.



## 6 నుంచి బీసీ హాస్టళ్లలో ఫ్రెషర్స్ డే వేడుకలు: మంత్రి సవిత

విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి: బీసీ హాస్టళ్లలో విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేయడంతో పాటు వారి మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో మూడ్రోజుల పాటు బీసీ హాస్టళ్లలో ఫ్రెషర్స్ డే నిర్వహించనున్నట్లు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇప్పటికే బీసీ హాస్టళ్లలో అడ్మిషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు ముగించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను ఆదేశించామన్నారు. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే 6,7,8 తేదీల్లో ఫ్రెషర్స్ డే నిర్వహించాలని నిర్ణయించామన్నారు.అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే 6,7,8 తేదీల్లో ఫ్రెషర్స్ డే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఈ వేడుకలు నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని తరగతుల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, విద్యా కమిటీల సభ్యులు, ప్రజాప్రతినిధులు ఈ ఫ్రెషర్స్ డే వేడుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారితో పాటు జిల్లా కలెక్టర్లు, జేసీలు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎమ్డీవోలు ఇలా అన్ని స్థాయి అధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొనబోతున్నారన్నారు. కొత్త ప్రాంతం, కొత్త మనుషుల కావడం వల్ల సహజంగానే విద్యార్థులు బిడియం, భయానికి లోనవుతారన్నారు. ఫ్రెషర్స్ డే నిర్వహణ వల్ల విద్యార్థుల మధ్య సుహృద్భావ, స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. కొత్త స్నేహితులతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దూరం చేసి,నూతనోత్సాహం కలిగించడమే ఫ్రెషర్స్ డే లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు.

# 2029నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం: మంత్రి లోకేష్



తెలుగు డయాస్పోరా సమావేశంలో నారా లోకేష్

**విజయవాడ,జూలై28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 2029నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం కలిగి ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ సైమన్ టాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు.ఆయనకు వివరించారు. ఇందుకనుగుణంగా ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ - 2024ను ప్రకటించామన్నారు. రెన్యూ, సుజలాన్ వంటి బడా సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయని తెలిపారు. ఏపీలో పెద్దఎత్తున సోలార్ సెల్, మాడ్యూల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని లోకేశ్ సైమన్ టాన్ ని కోరారు. అదేవిధంగా అధునాతన సౌరశక్తి నిల్వ ఆవిష్కరణల కోసం ఎవర్‌వోల్ట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. ఐటీఐలో రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై సైమన్ టాన్ సానుకూలంగా స్పందించారు.ఏపీలో ఎంపిక చేసిన ఒక ఐటీఐలో రెన్యువబుల్ ఎనర్జీపై ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ సైమన్ టాన్ అంగీకారం తెలిపారు. తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్‌లో యూనిట్ ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తామని ఆయన వెల్లడించారు. **ఆనంద్ స్టాన్లీతో లోకేశ్ సమావేశం** దక్షిణాసి యాలో ఎయిర్‌బస్‌కు డెడికేటెడ్ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ హబ్‌గా ఏపీ మారే అవకాశ ముందని మంత్రి లోకేశ్ అభిప్రాయ పడ్డారు. ఎయిర్‌బస్ సంస్థ ఆసియా పసిఫిక్ ప్రెసిడెంట్ ఆనంద్ స్టాన్లీతో ఆయన సమావేశమయ్యారు. విమానయాన భాగస్వాములకు సమర్థవంతమైన సర్వీసింగ్ సేవల కోసం ఆంధ్రప్రదేశ్ తో కలిసి పని చేయాల్సిందిగా కోరారు. సమగ్ర ఎంఆర్‌ఓ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ కోసం సింగపూర్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి సౌకర్యా లను కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు లోకేశ్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాది స్తున్న ఎంఆర్‌ఓ హబ్ భారతీయ విమానయాన సంస్థలకు ఫెర్రీ సమయం, ఖర్చులను తగ్గించడ మేగాక, విమాన లభ్యతను మెరుగుపరుస్తుందని లోకేశ్ తెలిపారు. దీనివల్ల పొరుగు దేశాలలోని విమాన సేవలకు ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ ఎంఆర్‌ఓ హబ్‌గా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న సౌకర్యాలను చూసేందుకు ఒకసారి రాష్ట్రాన్ని సందర్శించాల్సిందిగా లోకేశ్ ఆనంద్ స్టాన్లీని ఆహ్వానించారు.

**తెలుగుప్రజలు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి:** లోకేశ్ తెలుగు డయాస్పోరా సమావేశాన్ని విజయవంతం చేసిన వాలంటీర్లతో సమావేశమయ్యారు. సింగపూర్ అభివృద్ధి చెందిన తీరును స్ఫూర్తిగా తీసుకుని తెలుగుప్రజలు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. గత ఐదేళ్ల విధ్వంస పాలన చూశాక ఏపీని కాపాడుకునేందుకు విదేశాల్లో ఉన్న తెలుగువారంతా స్వచ్ఛందంగా ముందుకొచ్చారని గుర్తు చేశారు. అందుకే ఏ దేశం వెళ్లినా తాను, ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత తెలుగువాళ్లను కలవాలని నిర్ణయించుకున్నామని వెల్లడించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ప్రవాసాంధ్రులు కృషి చేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు కావడం వల్ల ఏపీ ఊపిరి తీసుకుంటోందన్నారు. ప్రధాని మోదీ త్వరలోనే సింగపూర్ లో పర్యటిస్తారని చెప్పారు. ఆ పర్యటనలో పెద్ద ఎత్తున తెలుగువారు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కి సహకరిస్తున్న ప్రధానికి కృతజ్ఞతలు తెలపాలన్నారు. అనంతరం వాలంటీర్లను అభినందించిన లోకేశ్ వారితో ఫొటోలు దిగారు.

## రైల్వే భద్రత నిర్ధారణకై ప్రత్యేక విధానం: సమీక్షా సమావేశంలో జిఎం శ్రీవాత్సవ

**గుంతకల్లు రైల్వే, జూలై 28,ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షాకాలంలో రైలు భద్రతను నిర్ధారించేందుకు ప్రతి రైల్వే ఉద్యోగి అప్రమత్తంగా ఉండాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ రైల్వే యంత్రాంగానికి ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే కీలక విభాగాల ప్రధాన అధికారులు, జోన్ పరిధిలోని గుంతకల్లు, గుంటూరు, విజయవాడ,హైదరాబాద్, సికింద్రాబాద్, నాందేడ్ డివిజన్‌లో డిఆర్ఎంలతో సోమవారం ఆయన వర్చువల్‌గా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు కార్యకలాపాల్లో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ప్రత్యేకంగా అప్రమత్తమైన విధానం యొక్క అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు.




ఈ సమావేశంలో జోన్‌వ్యాప్తంగా కీలకమైన భద్రతా అంశాలపై దృష్టి సారించారు. వర్షాకాలం ఆర్‌యూబిల వద్ద నీరు నిల్వ ఉండకుండా నిరోధించి చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తగినంత పంపింగ్ వ్యవస్థలు, నీటి గేజ్‌లను ఏర్పాటు చేయాలని ఆయన నొక్కి చెప్పారు. లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద భద్రతా చర్యలను కూడా సమీక్షించారు. సున్నిత ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, సిబ్బందికి సలహా ఇవ్వాలని, అన్ని భద్రతా విధానాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో సురక్షితమైన, అంతరాయం లేని రైలు కార్యకలాపాలను నిర్ధారించడానికి, సురక్షితం కాని ట్రాక్‌లు,వంతెనలు, భారీ వర్షాలు కురిసే ప్రదేశాలలో పెట్రోలింగ్‌ను తప్పనిసరిగా ముమ్మరం చేయాలని తెలిపారు. అగ్నిమాపక యంత్రాలు వంటి అగ్ని భద్రతా వస్తువుల లభ్యతను వివరంగా సమీక్షించారు. అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి తగినంత నిల్వలను ఉంచడానికి చురుకైన కార్యాచరణ ప్రణాళికలను కలిగి ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు.



# బిఆర్ఎస్ ప్రభుత్వ తప్పలను సరిచేస్తున్నాం

## గిరిజన సంక్షేమ సలహా మండలి సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దు తున్నామని పంచాయతీరాజ్, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమ వారం మాసబ్ ట్యాంక్‌లోని దామోదర సంజీ వయ్య సంక్షేమ భవన్‌లో 7వ గిరిజన సంక్షేమ సలహా మండలి సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో మంత్రి సీతక్క మాట్లా డుతూ..గత ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ఆరోపించారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, వంతెనలు అవసం మని అన్నారు. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో చాలామంది గర్భిణులు ప్రసవ వేదనను అనుభవించారన్నారు. ఏ ప్రభుత్వ మైనా నిధులను పక్కదారి పట్టించవద్దని అన్నారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికి మాత్రమే ఖర్చు చేయాలన్నారు. సబ్‌ప్లాన్ నిధులను పక్కదారిపట్టిస్తే ఏజెన్సీ ఏరియాలు వెనకబాటుతో మగ్గిపోతాయని, అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారి అభివృద్ధికే ఖర్చు చేయాలన్నారు. గిరిజనుల్లో అనేక మందికి ఉండేందుకు ఇళ్లు కూడా లేవని అందుకే వారి ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్‌లో నిధులు పెంచే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లా డుతూ.. రాష్ట్రంలో గిరిజన సంక్షేమం విష యంలో లోపాలు ఉన్నాయని, ఐదేళ్ల తర్వాత గిరిజన సలహా మండలి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వం చెప్పి ఈ సమావేశాన్ని పూరిగా విస్మరిం చిందన్నారు. ఎస్టీల కష్టసుఖాలన చర్చించడానికి ఈ సమావేశాన్ని నిర్వహిసు ్తన్నామన్నారు. గిరిజనుల సంక్షేమానికి అందరూ తమ సలహాలు,సూచనలు ఇవ్వాలని కోరారు. అన్నింటిని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసు కెళతామన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను వారికి మాత్రమే ఖర్చు చేయాలని, గిరిజన ప్రాంతాలో అభివృది కోసం చేసే పనులకు బిల్లులను సకాలంలో చెల్లిస్తామన్నారు. గత ప్రభుత్వ తప్పి దాలను ఎట్టి పరిస్థితుల్లో పునరావృతం కాని వ్వమని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రామ చంద్రూనాయక్, ఎంపీ గోడెం నగేష్, ఆదివాసి గిరిజన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్,స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, గిరిజన శాఖ కార్యదర్శి శరత్, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 29, 30న ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పర్యటన

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఈనెల 29, 30 తేదీల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ (మానుకోట) జిల్లాల్లో పర్యటించనున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. జూలై 29వ తేది (మంగళ వారం) ఉదయం ఖమ్మం జిల్లా నుంచిపర్యటన ప్రారంభించనున్నారని తెలి పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, హామీల అమలులో తీవ్ర వైఫల్యం, పాలనలో కనపడుతున్న అసమర్థత వల్ల ప్రజల్లో తీవ్రనిరాశ, ఆగ్రహం పెరిగి పోయిం దని, ఈ పరిస్థితుల్లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ప్రజలకు భరోసా కల్పించేలా నేరుగా ముఖాముఖీగా భేటీ అయ్యి, వారి సమస్యలు, జీవన స్థితిగతులను అడిగి తెలుసుకోనున్నారని ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు. ఇదే సమయంలో పార్టీ కార్యకర్తల సమ్మేళనాలు, స్థానిక ప్రముఖులతో సమావేశాలు నిర్వహించనున్న ఆయన, బూత్ స్థాయిలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేలా దిశానిర్దేశం చేయనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బిజెపి శ్రేణులను సమాయత్తం చేయనున్నారు. ఈ సందర్భంగా బిజెపి రథసారధి ఎన్.రాంచందర్‌రావు పర్యటనను దిగ్విజయం చేయాలని కోరుతున్నామని ఆయన అన్నారు.

# తెలుగుజాతి కీర్తిపతాక బాలమురళీకృష్ణ



సంగీత విద్వాంసులను ఘనంగా సత్కరిస్తున్న ఎంపి ఈటల రాజేందర్, రమణాచారి, జస్టిస్ రాధారాణి, చెన్నారావు తదితరులు

## 95వ జయంతి ఉత్సవంలో శ్లాఘించిన ఎంపి ఈటల

## బాలమురళి వ్యక్తి కాదు దివ్యశక్తి : డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 28, ప్రభాతవార్త :** బాల మురళీకృష్ణ తెలుగుబిడ్డగా ఇక్కడ పుట్టి మన ఖ్యాతిని, భారతదేశ, తెలుగుజాతి కీర్తిని తన కీర్తనలు, పాటలు, సంగీత కచేరిల ద్వారా ఆకాశానికి ఎగురవేసి విశ్వవ్యాప్తం కావించిన బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాషా కోవిదుడు, బహురంగాల్లో నిష్ణాతుడని పార్లమెంటు సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా దేశవిదేశాల్లో 25వేలకుపైగా కచేరీలుచేసి భారతదేశం, తెలుగుజాతి వైశిష్ట్యాన్ని దశదిశలా చాటిచెప్పారని కొనియాడారు. అలనాటి సినిమాలు మానవ సమాజానికి గొప్ప సందేశాత్మకంగా, కుటుంబ బంధాలకు సందేశం అందిస్తూ కుటుంబ సమేతంగా కలసి చూసేవిధంగా ఉండేవని, నేడు ఆపరిస్థితేలేదని వాపోయారు. ఈనాటి పిల్లలకు సెల్‌ఫోన్లతో మరేవిటితో సంబంధం లేకుండా పోయిందన్నారు. సాంకేతికత పెరిగిందని సంతోషపడే సమయంలో ఎంతగా మానవ సంబంధాలు, జీవితంలో ఎంతో విధ్వంసంచేసి అసలు మనం మనుషులమేనా అనే ఆలోచన రేకెత్తిస్తుందని చెప్పారు. ఏదో కలియుగమంటే ఇట్లవుంటరి అనుకోలే... పరాకాష్టగా ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. చివరిగా ఓల్డ్ ఈజ్ గోల్డ్ అంటూ చరిత్ర లేకుండా వర్తమానంలేదు, వర్తమానం లేకుండా భవిష్యత్తులేదని, దాచేస్తే దాగని సత్యాలను వెలికితీసే పనిలో నిమగ్నం బతికించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ జాతీయ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం కళావేదికలో సంస్థ అధ్యక్షుడు ఎల్.వి.చెన్నారావు నిర్వహణలో, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన పద్మవిభూషణ్ డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ 95వ జయంతి మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్లమెంటు సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి ఈటల రాజేందర్ విశిష్ట అతిథి తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి తదితరులు పాల్గొని ప్రఖ్యాత సంగీత గురువులు కళారత్న డి.వి.మోహనకృష్ణ, మైథిలి కిడాంబి, జి.తిరుపతిరావు, హైదరాబాద్ బ్రదర్స్ దరూరి రాఘవాచారి, హైదరాబాద్ సిస్టర్స్ హరిప్రియలను తదితరులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. డా. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో బాలమురళీకృష్ణ ఒక వ్యక్తికాదు దివ్యశకినఅన్నారు. ఆయన సంగీతఝరి అనంతం, అద్భుతం, అనితరసాధ్యమన్నారు. కళ భగవత్‌దత్తం... గాంధర్వ అంశముంటేతప్ప కళ అబ్బదు... బాలమురళీకృష్ణతోపాటు నేటి సంగీత విద్యాంసులంతా ఆ కళామతల్లి ముద్దుబిడ్డలేనని, బాలమురళీకృష్ణ శిష్యుడైన మోహనకృష్ణ అపర బాలమురళీకృష్ణ అంటూ ప్రశంసించారు. చివరిగా బాలమురళీకృష్ణతో తనకున్న అనుబంధాన్ని సవివరపరిచారు.

జస్టిస్ రాధారాణి బాలమురళీకృష్ణ ఆలపించిన కీర్తనలు, పాటలు, కొత్తరాగాల సృష్టి, చేసిన సంగీత కచేరీలు ఎన్నటికీ మరువలేనివన్నారు. సభకుముందు, సభానంతరం డి.వి.మోహనకృష్ణ, బృందంచే కచేరి; మైథిలీ కిడాంబి, మహతి వీణా విద్యాలయ శిష్యబృందంతో వీణావాయిద్య కచేరీ, జి.తిరుపతిరావు, బృందంచే నాదస్వర కచేరీలు ఆహుతులకు వీనులవిందుతో తన్మయుల్నిచేసి సంగీతలోకంలో విహరింపజేశాయి.

## కులగణనతో దేశానికి ఐకాన్‌గా తెలంగాణ

### రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** కులగణనతో దేశానికి తెలంగాణ ఐకాన్‌గా మారిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం విలేఖరులతో మాట్లడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించే మంచి కార్యక్రమం పాదయాత్ర శ్రమదానం అని ఆయన తెలిపారు. .పాదయాత్ర, రాత్రులు బస, శ్రమదానం, ముఖ్య నేతల సమావేశాలు నిర్వహించాలని టిపిసిసి నిర్ణయం తీసుకుంది.ఈ యాత్రలో మీనాక్షి నటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొంటారు..గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా,ఇచ్చిన హామీ లు అమలు చేస్తున్నామని అన్నారు. మీనాక్షి నటరాజన్ వెంట పాదయాత్రశ్రమదానంలో తొలి ఆరు రోజులు అవకాశం కల్పించడం నాకు గొప్ప అదృష్టమని ఆయన అన్నారు.



సమావేశంలో ఆర్టీసీ ఇడి మునిశేఖర్, బిఐఎస్ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు తదితరులు

## తెలంగాణ ఆర్టీసీ బస్సు సేవల్లో 'భారతీయ ప్రమాణాల'పై చర్చ

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్ల నిర్వహణ, నిబంధనలపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ రూపొందించిన భారతీయ ప్రమాణాలపై 'మానక్ మంథన్' పేరిట టీజీఎస్ఆర్టీసీ, బీఐఎస్ (హైదరాబాద్) శాఖలు సంయుక్తంగా చర్చ చేపట్టింది. సోమవారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఇడి మునిశేఖర్, బీఐఎస్ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరుతో పాటు బృందం పాల్గొన్నారు. ముఖ్యంగా ఫీడర్ సర్వీసులు, టెర్మినల్స్ వద్ద పార్కింగ్ ఏర్పాట్లు, ఇంటెలిజెంట్ ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్స్, వినియోగం, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్ విధానాల సమీకరణ, ఈబస్సుల నిర్వహణ, స్థిరమైన పట్టణ రవాణాను ప్రోత్సహించే అంశాలు ప్రస్తావించారు. ఇక ఈబస్సుల నిర్వహణకు ప్రత్యేక ప్రమాణాలు డ్రైవర్లు, సిబ్బంది శిక్షణలను వివరించారు.ఈ క్రమంలో భారతీయ ప్రమాణాల అమలులో మెరుగు, లోపాలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు పలు సలహ,సూచనలు చేశారు. మెంబర్ సెక్రటరీ శివం సోని, ఎస్పీఇ అభిసాయి, టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రూ.1,200 కోట్ల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులను తక్షణమే విడుదల చేయాలి

### మాజీ సర్పంచ్‌ల జెఏసి అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఎంజిఎన్ఆర్ ఈజిఎస్(మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమ్) నిధులు రూ, 1200 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా నెలరోజుల నుంచి ఆపిందని, వాటిని వెంటనే విడుదల చేయాలని మాజీ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ డిమాం డ్ చేశారు. సోమవారం ఆయన ఈ మేరకు రాష్ట్ర ఉపాధిహామీ జాయింట్ కమిషనర్ ఎం. శేష కుమార్,రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించిన నిధులను నెల రోజుల క్రితమే విడుదల చేసిందని,వీటిని రెండు, మూడు రోజుల్లో గ్రామ పంచాయతీలకు జమ చేసేలా చూడాలన్నారు. అంతే కాకుండా సోమవారం జరగనున్న క్యాబినెట్ మీటింగ్‌లో సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల అంశాన్ని కూడా చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటై 21 నెలలు అవుతున్నా, సర్పంచులు పదవి కాలం అయిపోయి 19 నెలలు అవుతున్నా పెండింగ్ బిల్లులు మాత్రం అంతే ఉన్నాయనన్నారు.స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించే ముందు పెండింగ్ బిల్లులు చెల్లించి,సర్పంచ్‌ల ఆత్మహత్యలు నివారించాలన్నారు. వెంటనే తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి న్యాయం చేయాలన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జేఏసీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# పాలిసెట్ ఫైనల్ ఫేజ్‌లో 18,267 సీట్ల కేటాయింపు

## 115 కాలేజీల్లో 62 శాతం కేటాయింపు..

## 30లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజి నీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలీసెట్-2025 ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు సోమవారం చేశారు. ఫైనల్ ఫేజ్‌లో 18,267 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకట నలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 29 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి.. 30లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచిం చారు. అయితే ఫైనల్ ఫేజ్‌లో మొదటి విడతలో కంటే తక్కువ సీట్ల కేటాయింపు చేశారు. మొదటి విడతలో 18,984 సీట్ల కేటాయింపు చేయగా.. ఫైనల్ ఫేజ్‌లో 18,267 సీట్లను కేటాయించారు. మొదటి విడత కంటే 717 సీట్ల తక్కువ కేటాయింపు చేశారు. మొత్తం సీట్లలో కేవలం 62 శాతం సీట్లు మాత్రమే కేటాయిం చారు. ఈ నెల 23 నుంచి ఫైనల్ ఫేజ్ కౌన్సె లింగ్‌ను చేపట్టగా.. 23న స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

ఈ నెల 24న సర్టిఫికెట్ వెరిఫి కేషన్‌ను నిర్వహించగా.. 24, 25 తేదీల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. సోమవారం సీట్ల కేటాయింపు చేశారు. పాలిసెట్-2025 కౌన్సెలింగ్ ఫైనల్ ఫేజ్‌లో 18,267 మందికి సీట్ల కేటా యింపు చేశారు. పాలీ సెట్-2025లో 80,949 మంది అర్హత సాధించగా వారిలో మొదటి విడతలో 20,811 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు.. ఫైనల్ ఫేజ్‌లో 9828 ఆప్షన్లు ఇచ్చారు. 18,267 మంది (62శాతం)కి సీట్లను కేటాయించగా మరో 11,182 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో 115 ప్రభుత్వ, ప్రైవేట్ డిప్లమా కాలేజీల్లో 29,449 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం సీట్లలో మొదటి విడతలో 62 శాతం సీట్లు కేటాయించారు.

59 ప్రభుత్వ కాలేజీల్లో 14,209 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 11,455 సీట్లను (82శాతం) కేటాయిం చారు. 56 ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో 15,240 సీట్లు అందు బాటులో ఉంటే .. వాటిలో 7188 సీట్లను(47.1 శాతం) కేటాయిం చారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 728 సీట్లను కేటాయించారు. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సీటు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ ఇవ్వడానికి ఈ నెల 30వరకు అవకాశం కల్పించారు.



రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాబిషేకం నిర్వహిస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు

## రాష్ట్రంలో వందేళ్ల విధ్వంసం పదేళ్లకే!

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పదేళ్లలో చేయని అరాచకాలు లేవు, అనేకమంది జీవితాలతో ఆడుకున్నారు. వందేళ్ల విధ్వంసాన్ని కేవలం పదేళ్లలోనే సృష్టించారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆరోపిం చారు. సోమవారం సిఎల్‌పిలో మాట్లాడుతూ బిఆర్ఎస్‌తోనే బిసిలకు న్యా యం జరుగుతుందని కెసిఆర్ బొంకుతున్నారని విమర్శించారు. 10 యేళ్ల పాటు అధికారంలో ఉన్న కెసిఆర్ ఏనాడైనా బిసిల గురించి మాట్లాడాడా చేపలు, గొర్రెల గురించి తప్ప బిసి రిజర్వేషన్ల గురించి నోరువిప్పాడా? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకువస్తుంటే కెటిఆర్ తట్టుకోలేకపోతున్నాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి వెంట బిసిలు నడుస్తారన్న భయంతో కెటిఆర్ నోటికొచ్చిన అబద్ధాలు చెబుతున్నాడని విమర్శించారు. బిసి ల గురించి అంత చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పైన ఎందుకు పోరాటం చేయడం లేదు?కేంద్రాన్ని నిలదీయడానికి మాతో కలిసి ఎందుకు రావడం లేదు? అని నిలదీశారు. సంక్షేమ హాస్టళ్లపైన బిఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు, కెటిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.డైట్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు.

## బిసిల సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** ప్రపంచ చరిత్రలో సాంస్కృతిక ఉద్యమం లేకుండా ఏఉద్యమం విజయవంతం కాలేదని, నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం వరకు కవులు కళాకారులు రచయితలు సాంస్కృతిక సేనగా ఏర్పడి ఉద్యమిస్తేనే ఉద్యమాలు విజయం సాధించాయని, ఇప్పుడు తెలంగాణలో జరిగే బీసీల రాజకీయ పోరాటానికి సాంస్కృతిక ఉద్యమం తోడు అయితే ఇక వచ్చేది బీసీల రాజ్యమేనని ఇది ఎవరు ఆపలేరని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో "బీసీ కళాకారుల ఆత్మీయ కలయిక "పేరుతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు, ఈ ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కవులు కళాకారులు తరలివచ్చి ..బిసి కల్చరల్ ఫోరం.. వేదికను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ఈరావత్ అనిల్, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల కమిటీ ఛైర్మన్ చిన్న శ్రీశైలం యాదవులు పాల్గొన్నారు. సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలోని బిసి కళాకారులు కవులు సామాజిక దోపిడీ అసమాన తలపై, అలాగే ప్రాంతీయ వివక్ష పై తమ కలం ద్వారా, గలం ద్వారా పోరాడారని దీనితో తెలంగాణలో సామాజిక రాజకీయ చైతన్యంతో పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కూడా జరిగిందని, ఇప్పుడు తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై, అలాగే బీసీలకు రాజకీయ అధికారంకి కవులు కళాకారులు తమ కళాలను గలాలను ఓటు ఓటు చైతన్యంతో బీసీలను రాజకీయ చైతన్యంగా మార్చి రేపటి బీసీల రాజకీయ అధికారానికి బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్పొరేషన్ ఛైర్మన్ ఈరావత్ అనిల్ కుమార్ మాట్లాడుతూ బీసీ కళాకారులు ఏకం కావడం చాలా అభినందనీ య మని, దేశ వ్యాప్తంగా కూడా బీసీల వాణి బలంగా వినపడుతున్న ఈ క్రమంలో దీనికి తోడు బీసీ కళాకారులు ఒక్కటే తమ రచనల ద్వారా పాటల ద్వారా ధూంధాంల ద్వారా బీసీల రాజకీయ చైత న్యాన్ని రగిలించాలని పిలుపునిచ్చారు.

## గిరిజనుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నాలు మానుకోవాలి

### మాజీ ఎంపి సీతారాంనాయక్

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజన తెగల సంఖ్య 34 కాగా, అందులో 32 తెగలు తెలంగాణలో ఉన్నాయని, కెసిఆర్ ప్రభుత్వం చేసిన ఇంటింటి కుటుంబ సర్వేలో గిరిజనుల జనాభా 10శాతంగా గుర్తించబడిందని కానీ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల జనాభాను 11శాతంగా ప్రకటించడం ఒక ఆస్కార్ స్థాయి రాజకీయ డ్రామా అని మాజీ ఎంపి సీతారాం నాయక్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాల యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలోని గిరిజన తెగల జనాభాను రాజ్యాంగ ప్రాతిపదికన గుర్తించి, వారికి రావలసిన హక్కులు పూర్తిగా కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం మేము చెప్పే అంశాలపై స్పందిస్తుందన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలన్న మా డిమాండ్‌పై కేంద్రం సానుకూలంగా స్పందించిందని, తాజాగా రాజకీయ కుట్రల్లో భాగంగా లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్న దుష్ప్రచారం ప్రారంభమైందన్నారు.

## బిసిల సంక్షేమానికి ఆరాటపడుతున్న రాహుల్‌గాంధీ అభినవ పూలే

### మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** బిసిల సంక్షేమం కోసం ఆరాటపడే రాహుల్ గాంధీ అభినవ పూలే అని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు పేర్కొన్నారు. జ్యోతిరావు బాపూలే అడుగుజాడల్లో నడుస్తున్న రాహుల్ గాంధీ 21 శతాబ్దపు అభినవ పూలే అని కొనియాడుతూ సోమవారం హైదరాబాద్ అంబర్‌పేట ఆలీకేఫ్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహం ప్రాంగణంలో రాహుల్ గాంధీ ఫ్లెక్సీకి 21 శతాబ్దపు అభినవ పూలే అంటూ 21 బిందెలతో పాలాభిషేకం చేశారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో సీఎం రేవంత్ రెడ్డి 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు కృషి చేశాడని, రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## కుటుంబ వివాదాలతో అత్తను హత్యచేసిన అల్లుడు, అతని తమ్ముడు

### మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయిన నిందితులు

**చేర్యాల (మద్దూరు),జూలై 28,ప్రభాతవార్త:** కుటుంబవివాదాల కారణంగా అత్తను అల్లుడు అతని తమ్ముడు కత్తులతో పొడిచి చంపిన దారుణమైన సం ఘటన మర్మాముల శివారులోని బంజరలో చోటుచేసుకుంది. స్థానికుల వివ రాల ప్రకారం.. మద్దూరు మండలం మర్మాముల గ్రామ శివారు బంజరకు చెందిన జంగిలి వజ్రమ్మ(55) కూతురు భవానిని ఇదే మండలం ధర్మారం గ్రామానికి చెందిన జక్కుల మహేష్‌కు పది సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం చేయగా వారు బతుకుదెరువు కొరకు హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్నారు.అయితే గత కొద్ది రోజులుగా కూతురు అల్లుడి మధ్య గొడవలు జరుగుతుండటంతో సుమారు ఐదు రోజుల క్రితం మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో అల్లుడిపై ఫిర్యాదు చేసి పెద్ద మనుష్యుల సమక్షంలో మాట్లాడి రాజీ కుదిర్చుకుని ఆదివారం తన అత్తగారింటికి పంపింది. సోమవారం అల్లుడు జక్కుల మహేష్ తన తమ్ముడు హరీష్‌లు ఇద్దరు బంజరులోని తన అత్తగారింటికి వచ్చి అత్త వజ్రమ్మతో గొడవపడటంతో మాటా మాట పెరిగి విషయం పెద్దదిగా దారితీసింది.దీంతో ఆవేశానికి గురైన అల్లుడు అతని తమ్ముడు కత్తులతో దాడి చేసి హత్య చేసి మద్దూరు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్లు సమాచారం.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పాలన నిజస్వరూపాలుగా అవినీతి, డ్రగ్స్, కల్తీపదార్థాలు

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

**హైదరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** తెలంగాణలో అవినీతి, డ్రగ్స్, కల్తీ పదార్థాలు కాంగ్రెస్ పాలన నిజ స్వరూపాలుగా మారాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న పాలనా తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతి వారం రాష్ట్రంలో ఏదో ఒక ఆశ్రమ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రుల పాలవుతున్న దుస్థితి దారుణమన్నారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు పదేపదే జరుగు తున్నా యని, విద్యాశాఖ తీవ్రనిరక్ష ్యం వహిస్తుంద న్నారు. అసలు రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉన్నాడా? విద్యాశాఖ మంత్రిగా బాధ్యత వహించే వారు ఉన్నారా? అనే సందేహం ప్రజల్లో పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఔషధాల నుంచి నూనెల వరకు, ఆహార పదార్థాల నుంచి విద్యా కేంద్రాల వరకు, ప్రతి దాంట్లోనూ కల్తీ రాజ్యమేలుతుందని అన్నారు. విజిలెన్స్ శాఖ ఏం చేస్తోంది? దాని స్థితిగతులు ఎవరికీ అర్థం కావడం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఏ మాత్రం ఆసక్తి లేకుండా, ప్రభుత్వం మౌనం వహించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్యపానమే ఆదాయ వనరుగా మలు చుకుంటుందని ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బెల్ట్ షాపులను తొలగిస్తామని ప్రకటిం చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం శాసనసభలో బెల్ట్ షాపులే లేవని ఘనంగా ప్రకటించడం విడ్డూరమని మండిపడ్డారు. కానీ ప్రతి వైన్‌షాప్ చుట్టూ పదికి పది బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. గత ఆరు నెలల్లో ఒక వైన్ షాప్‌కు వచ్చిన ఆదాయం రెట్టింపైన విషయాన్ని ప్రస్తావిస్తూ, మద్యం అమ్మకాలే ఇందుకు కారణమని చెప్పారు. భూములు అమ్మడం, మద్యం అమ్మడం, ప్రజల జీవన విలువలను తాకట్టుపెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని తీవ్రంగా విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు, వాగ్దానాలు అమలు కావడం లేదన్నారు. ప్రజల ఆరోగ్యం తీవ్రంగా ప్రమాదంలో పడుతుండగా, విద్యార్థుల ప్రాణాలకు కూడా రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో మత్తు వ్యాపారానికి, కల్తీ పాలనకు ఒకే ఒక పరిష్కారం ఉందని, అందుకు బిజెపియే విశ్వసనీయ ప్రత్యామ్నాయంగా ప్రజల ముందుకు వస్తుందని స్పష్టంగా తెలిపారు. తెలంగాణలో ఇటీవల ఫుడ్ పాయిజనింగ్ ఘటనల నేపథ్యంలో రాష్ట్రంలో పర్యవేక్షణ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో పాలనా వ్యవస్థ నియంత్రణ కోల్పోయిందని, విజిలెన్స్ శాఖ నామమాత్రంగా మాత్రమే మిగిలిందని మండిపడ్డారు. పరిపాలన మొత్తం అవినీతిమయం అయిందని విమర్శించారు. అధికార పార్టీ నేతలతో పిచ్చాపాటి మాట్లాడినా ఢిల్లీకి కూడా కట్టాలి కద బ్బా అనే మాటలు వినిపిస్తున్నాయంటే.. పరిపాలన ఎంత కలుషితమైందో అర్థం చేసుకోవచ్చునన్నారు.

## రోస్టర్ పాయింట్లు సవరించే వరకు నోటిఫికేషన్లు నిలిపివేయాలి

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జూలై 28, ప్రభాతవార్త:** ఎస్సీ కులాల రోస్టర్ పాయిం ట్లు సవరించేంతవరకు ఉద్యోగ నోటిఫికేషన్‌లు నిలిపివేయాలని మాల మహా నాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సూచనలను పాటించకుండా ప్రభుత్వం చేసిన వర్గీకరణ వల్ల మాలలు విద్యా, ఉద్యోగ రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆయన ఆరోపిం చారు. గ్రూప్-3లో మాలలతో మరో 25 కులాలకు అన్యాయం చేసేలా ప్రభుత్వం రూపొందించిన రోస్టర్ విధానాన్ని సవరించి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రోస్టర్ పాయింట్ల కేటాయింపులో మాలలకు జరుగు తున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళేందుకు అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమానికి మాల మహానాడు జాతీయ కమిటీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా జి.చెన్నయ్య సోమ వారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసి మీడియాతో మాట్లాడుతూ మాల, మాల అనుబంధ కులాలకు 5 శాతం అవకాశాలు దక్కేలా రోస్టర్ పాయింట్లు సవరించేంతవరకు నోటిఫికేషన్‌లను విడుదల చేయరాదని డిమాండ్ చేశారు.

# డ్రాతో ఇంగ్లండ్‌కు షాక్

## టాప్ 2పై ఆశలు ఆవిరి

### పాయింట్లలో 4 ప్లేస్‌లో భారత్




**న్యూఢిల్లీ:** భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ నాలుగో టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఒక దశలో ఇంగ్లాండ్ ఈ మ్యాచ్‌ను సులభంగా గెలుస్తుందనిపించినా, టీమిండియా బ్యాట్స్‌మెన్ల పోరాటం వల్ల ఈ టెస్ట్ డ్రా అయ్యింది. భారత్ నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవడం ద్వారా ఇంగ్లాండ్‌కు పెద్ద షాక్ ఇచ్చింది. దీన్ని గెలిచి ఉంటే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2025-27 పాయింట్ల పట్టికలో ఇంగ్లాండ్ టాప్ 2లోకి వచ్చి ఉండేది. కానీ ఇప్పుడు అది మూడో స్థానానికే పరిమితమైంది. భారత జట్టు గతంలో లాగే నాలుగో స్థానంలో ఉంది. భారత్ 4 మ్యాచ్‌లలో ఒక విజయం, ఒక డ్రా, రెండు ఓటములతో 16 పాయింట్లు ఉండగా, విజయశాతం 33.330గా ఉంది. నాలుగో టెస్ట్ డ్రా అయిన తర్వాత భారత్, ఇంగ్లాండ్ రెండూ చెరో 4 పాయింట్లు పొందాయి. టెస్ట్‌లో గెలిచిన జట్టుకు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో 12 పాయింట్లు లభిస్తాయి. టెస్ట్ టై అయితే చెరో 6 పాయింట్లు, టెస్ట్ డ్రా అయితే చెరో 4 పాయింట్లు చేరతాయి. అయితే, డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో జట్ల స్థానాలు పాయింట్లతో కాకుండా విన్నింగ్ పర్సంటేజీతో నిర్ణయించబడతాయి. మరోవైపు ఇంగ్లాండ్ స్థానంలోనూ మార్పు చోటు చేసుకోలేదు. ఇంగ్లాండ్ మూడో స్థానంలోనే ఉంది. ఈ సైకిల్‌లో ఇంగ్లాండ్ ఇప్పటి వరకు 4 నాలుగు మ్యాచ్‌లు ఆడింది. రెండు మ్యాచ్‌ల్లో గెలవగా, ఓ మ్యాచ్‌లో ఓడిపోయింది. మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో 26 పాయింట్లు ఉండగా విజయశాతం 54.170గా ఉంది. ఇక పట్టికలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన ఆసీస్ ఖాతాలో 36 పాయింట్లు ఉండగా, విజయశాతం 100గా ఉంది. ఈ జాబితాలో శ్రీలంక 2వ స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌లు ఆడిన లంక ఓ మ్యాచ్‌లో గెలవగా, మరో మ్యాచ్‌ను డ్రా చేసుకోవడంతో 16 పాయింట్లతో విజయశాతం 66.670గా ఉంది. ఇక ఐదోలో బంగ్లాదేశ్, ఆరో స్థానంలో వెస్టిండీస్ జట్లు ఉన్నాయి. న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా జట్లు ఇంకా డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో మ్యాచ్‌లను ఆడలేదు.




## టేబుల్ టెన్నిస్ డబుల్స్‌లో.. రెండు రజతాలతో ముగిసిన భారత్ పోరు

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి కాంటెండర్ బ్యూనస్ ఎయిర్స్-2025లో భారత్ టేబుల్‌టెన్నిస్ ప్లేయర్లు అంకుర్‌పయాస్, హర్మీత్ యశశ్విని రన్నరప్‌గా నిలిచారు. ఇక పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో మానవ్ థక్కర్ ఓడిపోవడంతో డబుల్స్ ఈవెంట్లలో రెండు రజత పతకాలతో ముగిసింది, చివరి రోజు సోమవారం భారత్ తృటిలో స్వర్ణాన్ని కోల్పోయింది. పురుషుల డబుల్స్ ఫైనల్లో భారత జోడీ పయాస్ జైన్-అంకుర్ భట్టాచార్జీ 1-3 తేడాతో జపాన్‌కు చెందిన కజుకి హమదా-హిరోము కొబయాషి చేతిలో ఓడిపోయారు. ఈ మ్యాచ్‌లో జపాన్ 11-5, 11-7 తేడాతో ఆధిపత్యం చెలాయించింది. మూడో గేమ్‌లో పయాస్-అంకుర్ జోడీ గట్టి పోటీని కనబరిచి, 3-6 తేడాతో ఆడి 11-9 తేడాతో ఆధిక్యాన్ని సాధించారు. అయితే, నాల్గవ మ్యాచ్‌లో ఆ ఊపును నిలబెట్టుకోలేకపోయారు. 9-9 వద్ద కీలకమైన సర్వీస్ ఫాల్ట్‌తో సహా అనవసర తప్పిదాలు జరిగాయి. దీంతో ఈ జపాన్ జంట మ్యాచ్‌ను ముగించి టైటిల్‌ను దక్కించుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లో హర్మీత్ దేశాయ్-యశస్విని ఘోర్పడేలతో కూడిన భారత జట్టు కూడా రెండవ సీడ్ బ్రెజిలియన్ జంట హ్యూగో కాల్డెరానో-బ్రూనా టకాహషి చేతిలో 0-3 తేడాతో ఓడి రజతంతో సంతృప్తి చెందింది. 15-17, 7-11, 11-13 వరుస గేమ్‌లతో ఓడిపోయినప్పటికీ దేశాయ్, ఘోర్పడే గట్టి పోటీ ఇచ్చారు. సెమీఫైనల్స్‌లో థక్కర్‌ను జపాన్‌కు చెందిన మిజుకి ఓయికావా 10-12, 5-11, 5-11 స్కోరుతో వరుస గేమ్‌లలో ఓడించాడు. ఇక మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో, ఐహికా ముఖర్జీ హాంకాంగ్‌కు చెందిన సుత్జ్ తుంగ్ చేతిలో 1-3 తేడాతో ఓటమి పాలైంది. ఐహికా తొలి గేమ్‌ను 11-7తో కైవసం చేసుకుంది కానీ జోరును కొనసాగించలేకపోయింది, చివరికి 11-7, 11-13, 7-11, 8-11 తేడాతో ఓడిపోయింది.

## 'లెజెండ్స్'లో దక్షిణాఫ్రికా గెలుపు

### 95 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి



**న్యూఢిల్లీ:** వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్-2025లో ఆస్ట్రేలియాను దక్షిణాఫ్రికా మట్టికరిపించింది. దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియాను 95 పరుగుల తేడాతో ఓడించింది. 360 డిగ్రీల స్ట్రోక్‌ప్లేకు పేరుగాంచిన దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్, వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసిఎల్) 2025 లో వరుసగా రెండవ సెంచరీని సాధించడం ద్వారా తన సత్తాను మరోసారి నిరూపించాడు. లీడ్స్‌లో టోర్నమెంట్ ప్రారంభంలో ఇంగ్లాండ్‌పై అద్భుతమైన సెంచరీ చేసిన తర్వాత, డివిలియర్స్ ఆసీస్ పై కేవలం 46 బంతుల్లోనే 123 పరుగులు చేసి తన సంచలనాత్మక ఫామ్ ను కొనసాగించాడు. అతని ఇన్నింగ్స్ లో 15 బౌండరీలు మరియు 8 అద్భుతమైన సిక్సర్లు ఉన్నాయి. డివిలియర్స్‌కు జెజె స్మట్స్ తో కలిసి 81 బంతుల్లోనే 187 పరుగుల భారీ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. స్మట్స్ 53 బంతుల్లో 85 పరుగులు చేసి, 10 ఫోర్లు, 3 సిక్సర్లు బాదాడు. మరోవైపు డివిలియర్స్ బాణసంచాతో రాణించాడు. ఈ జంట యొక్క విస్ఫోటన భాగస్వామ్యం దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 241/6 పరుగులు సాధించడంలో సహాయపడింది. ఆస్ట్రేలియన్ల బౌలర్లలో పీటర్ సిడిల్ 38 పరుగులకు 3 వికెట్లు పడగొట్టి బౌలింగ్ లో కీలక పాత్ర పోషించాడు. ఈ లక్ష్యాన్ని అధికమించేందుకు ఆస్ట్రేలియన్ జట్టు ఆరంభంలో తడబడి, కోలుకోలేదు, చివరికి 16.4 ఓవర్లలో కేవలం 146 పరుగులకే ఆలౌటైంది. బెన్ కటింగ్ ఒక్కడే అజేయంగా 59 పరుగులు చేశాడు, కాని మిగిలిన లైనప్ నుండి అతనికి మద్దతు లేదు. కెప్టెన్ ఆరోన్ ఫాంగిసో ముందు నుండి బంతిని నడిపించాడు, 3.4 ఓవర్లలో 4/13తో మ్యాచ్ గెలిచేలా చేశాడు. ఇమ్రాన్ తాహిర్ 3 వికెట్లు తీసి ఆసీస్ కష్టాలను మరింత పెంచాడు. ఫలితంగా దక్షిణాఫ్రికా 95 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సాధించింది.




## మహిళల కబడ్డీ వరల్డ్ కప్ మళ్లీ వాయిదా

### ప్రో కబడ్డీ లీగ్ తర్వాతే జరిగే అవకాశం

**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్-2025 రెండవ ఎడిషన్ నిరవధికంగా వాయిదా పడింది. ఆగస్టు 3 నుండి 10 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ ప్రపంచ కప్ జరగాల్సి ఉంది. మొదట బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరగాల్సిన ఈ టోర్నమెంట్, బీహార్ ఆతిథ్య బాధ్యతల నుండి వైదొలిగిన తర్వాత వేరే చోటికి మార్చబడింది. ఈ టోర్నమెంట్‌లో అర్జెంటీనా, బంగ్లాదేశ్, చైనీస్ తైపీ, జర్మనీ, నెదర్లాండ్స్, ఇరాన్, జపాన్, కెన్యా, నేపాల్, థాయిలాండ్, ఉగాండా, జాంజిబార్, పోలాండ్ మరియు ఆతిథ్య మరియు డిఫెండింగ్ ఛాంపియన్స్ భారతదేశంతో సహా మొత్తం 14 జట్లు పాల్గొంటాయి. ఆగస్టు 29న వైజాగ్‌లో ప్రారంభమయ్యే ప్రో కబడ్డీ లీగ్ ముగిసిన తర్వాత ఈ టోర్నమెంట్ హైదరాబాద్‌లో నిర్వహించే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు బంగ్లాదేశ్ జట్టు తమ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించిన గంట తర్వాత ఈ వాయిదా నిర్ణయం వచ్చింది. ఈ మేరకు దీనికి సంబంధించి అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, అంతర్జాతీయ కబడ్డీ ఫెడరేషన్‌కి రాసిన లేఖలో జట్టు కంటింజెంట్ అడ్మినిస్ట్రేటివ్ వివరాలను సకాలంలో సమర్పించకపోవడం వల్ల సంబంధిత మంత్రిత్వ శాఖల నుండి అనుమతులు పొందడంలో సమస్య తలెత్తిందని పేర్కొంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే దేశాల జాబితాలో ఎటువంటి మార్పులు అనుమతించబడవని కబడ్డీ ఫెడరేషన్ స్పష్టం చేసిందని, ఇది సకాలంలో అనుమతుల కోసం పరిపాలనా ప్రక్రియను దెబ్బతీస్తుందని పేర్కొంది. సవరించిన తేదీలను త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. టోర్నమెంట్ నిర్వహణకు పరిమిత సమయం అందుబాటులో ఉన్నందున, క్రీడ యొక్క ఉత్తమ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, 2వ మహిళల కబడ్డీ ప్రపంచ కప్ 2025ను వాయిదా వేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. సవరించిన తేదీలను త్వరలో ప్రకటిస్తారని అ లేఖలో పేర్కొంది.

## కృత్రిమ మేధను తేలిగ్గా తీసుకోవద్దు: ఏఐ పితామహుడు

**న్యూఢిల్లీ, జూలై 28:** టెక్ దిగ్గజాలు కృత్రిమమేధ ముప్పును తక్కువ అంచనా వేస్తున్నాయని ఏఐ పితామహుడు జెఫ్రీ హింటన్ వ్యాఖ్యలు చేశారు. ఏఐతో తలెత్తే ప్రమాదాలను టెక్నాలజీ కంపెనీలు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఒక పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారు. కీలక శాస్త్రవేత్తలు ఏఐ ముప్పును తక్కువ చేసి చెప్తున్నారని నా అభిప్రాయం. డెమిస్ హస్సాబిస్ (డీప్‌మైండ్ సంస్థ సీఈఓ) వంటివారు ఈ ముప్పును అర్థం చేసుకొని, దానిని ఎదుర్కొనేందుకు పని చేయాలనుకుంటున్నారు. తొలినాళ్లలో ఈ ప్రమాదాన్ని గుర్తించనందుకు చింతిస్తున్నాను అని అన్నారు. దశాబ్దం పాటు సేవలు అందించి 2023లో హింటన్ గూగుల్‌ను వీడారు. ఏఐని విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావడానికి గూగుల్ చేస్తోన్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఆయన వెళ్లిపోయారని అప్పట్లో కథనాలు వెలువడ్డాయి. అయితే అందులో వాస్తవం లేదని తాజాగా ఆయన వెల్లడించారు. శామ్ ఆల్ట్‌మన్ వార్నింగ్ అప్పటికి తన వయసు 75 ఏళ్లని, ఆశించిన మేర పనిచేయలేక పోవడం వల్లే ఆ సంస్థను వీడినట్లు చెప్పారు. అయితే ఇప్పుడు



తాను ఏఐ ముప్పు గురించి స్వేచ్ఛగా మాట్లాడగలనని వ్యాఖ్యానించారు. ఆర్టిఫీషియల్ న్యూరల్ నెట్‌వర్క్‌లలో చేసిన కృషికిగానూ హింటన్‌కు 2024లో ఫిజిక్స్ విభాగంలో నోబెల్ వరించింది. ఆ రంగంలో దశాబ్దకాలం పాటు ఆయన చేసిన కృషి ఫలితమే ఇప్పుడు ఏఐ విప్లవానికి దోహదం చేసింది. కృత్రిమ మేధ ప్రతి రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. దానిపై గూగుల్ డీప్‌మైండ్ సీఈఓ డెమిస్ హస్సాబిస్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోవడం కంటే దాని దుర్వినియోగమే అత్యంత ప్రమాదకరమని అన్నారు. ఒకవేళ అలా జరిగితే వినాశకర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అలాంటి వ్యక్తులకు వీటి యాక్సెస్‌ను పరిమితం చేయాలని సూచించారు.

# బ్యాంకింగ్, రియాల్టీ షేర్ల అమ్మకాలు

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై 28:** దేశీయ మార్కెట్లు సోమవారం నష్టాలను మూటగట్టుకున్నాయి. భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి, కీలక రంగాల షేర్లలో అమ్మకాలను మార్కెట్లను కుదిపేశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, రియల్టీ రంగ సూచీలు నష్టపోవడం సూచీలను కిందకు పడేసింది. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 570 పాయింట్లకు పైగా నష్టపోయింది. నిఫ్టీ 24,700 మార్క్‌ను కోల్పోయింది. ఉదయం 81,299.97 వద్ద స్వల్ప నష్టంతో ప్రారంభమైన సెన్సెక్స్ తొలుత కాస్త కోలుకున్నట్లు కన్పించింది. కానీ, మధ్యాహ్నం తర్వాత మరింత పతనమైన సూచీ.. ఇంట్రాడేలో 80,776.44 వద్ద కనిష్ఠానికి పడిపోయింది. చివరకు 572.07 పాయింట్లు కిందకు వెళ్లి 80,891.02 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 156.10 పాయింట్లు నష్టపోయి 24,680.90 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 పైసలు తగ్గి 86.66గా ముగిసింది. ఫార్మా మినహా అన్ని రంగాల సూచీలు ఒత్తిడికి లోనయ్యాయి. రియల్టీ సూచీ ఏకంగా 4 శాతం పతనమైంది. మీడియా సూచీ దాదాపు 3శాతం, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్, లోహ, టెలికాం రంగ సూచీలు 1 1.5 శాతం మేర పడిపోయాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, సిప్లా, హీరో మోటార్స్, ఎస్‌బీఐ లైఫ్, హిందుస్థాన్ యునిలివర్ షేర్లు రాణించగా.. కొటక్ మహీంద్రా బ్యాంక్, విప్రో, బజాజ్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్‌బ్యాంక్ షేర్లు కుదేలయ్యాయి. త్రైమాసిక ఫలితాల ఎఫెక్ట్‌తో కొటక్ మహీంద్రా షేర్లు దాదాపు 7.34శాతం పతనమయ్యాయి. టీసీఎస్ షేర్లు 1.59శాతం కుంగాయి.




## 25శాతమే ఆన్‌లైన్‌లో షాపింగ్




**ముంబై, జూలై 28:** బయటకువెళ్లి వేచి చూసే పని లేకపోవడం, ఊరించే ఆఫర్లు.. ఇవన్నీ కలిసి ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అయితే అమెరికా, చైనాతో పోల్చుకుంటే ఈ విషయంలో భారత్ నాలుగు అడుగులు వెనకే ఉంది. భారత్‌లో 850 మిలియన్ల (85 కోట్లు) మంది ఇంటర్నెట్ వినియోగదారులున్నప్పటికీ వారిలో 2025 శాతం మాత్రమే ఆన్‌లైన్‌లో కొనుగోళ్లు చేస్తున్నారని గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ మెకెన్సీ వెల్లడించింది. రానున్న రోజుల్లో భారత ఇ-కామర్స్ రంగం గణనీయమైన వృద్ధి సాధించడానికి అవకాశం ఉందని పేర్కొంది. అమెరికా, చైనాల్లో ఇంటర్నెట్ వినియోగదారుల్లో 85 శాతం మంది ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారని పేర్కొంది. గత కొన్ని సంవత్సరాలుగా భారత్‌లో ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వారి సంఖ్య భారీగా పెరిగిందని వెల్లడించింది. భారతీయులు ఈ తరహా షాపింగ్ వైపు మొగ్గుచూపడమే గాకుండా కొత్త ఆలోచనలతో ఇ-కామర్స్ రంగం వృద్ధికి దోహదం చేస్తున్నారు. నిమిషాల వ్యవధిలో వస్తువులను ఇంటికి తెచ్చిచ్చే క్విక్ కామర్స్ వేదికలు అందుకు నిదర్శనమని తెలిపింది. కాగా, 2023 నాటికి దేశ రిటైల్ అమ్మకాల్లో ఈ కామర్స్ వాటా 7 నుంచి 9 శాతంగా ఉండగా, అది 2030 నాటికి రెట్టింపు అవుతుందని అంచనాలు ఉన్నాయి.

## రూ.46 వేల కోట్లు క్షీణించిన ఎల్‌ఐసి పోర్టుఫోలియో!

**న్యూఢిల్లీ, జూలై 28:** ఎల్‌ఐసిలో పెట్టుబడుల పోర్టుఫోలియో జూలై నెలలో ఇప్పటివరకూ 46వేల కోట్లు తగ్గినట్లు తేలింది. మార్కెట్‌లోనే ఉన్న హెచ్చుతగ్గులు ఇందుకు కారణం అవుతున్నాయి. అలాగే రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రభావం కూడా ఈ కంపెనీపై ఉన్నట్లు అంచనా. మొత్తంగా పోర్టుఫోలియో విలువలు 16.10 లక్షల కోట్ల రూపాయల నుంచి 15.64 లక్షల కోట్లకు తగ్గిపోయాయి. అంటే 2.6శాతం క్షీణత నమోదుచేసింది. మొత్తం మార్కెట్లలోనే నెలకొన్న హెచ్చుతగ్గులు ఎల్‌ఐసి పోర్టుఫోలియో క్షీణతకు కూడా కారణం అయింది. రిలయన్స్ షేర్లు ఎల్‌ఐసి పోర్టుఫోలియోపై ఎక్కువ ప్రభావం చూపించాయి. మార్కెట్‌ధరలు పడిపోవడంతో మొత్తంగా కంపెనీ పోర్టుఫోలియో విలువలు కూడా తగ్గాయి. ఇన్వెస్టర్లు విత్‌డ్రాకే మొగ్గుచూపించడం వల్ల పెట్టుబడుల పోర్టుఫోలియోలో 46వేల కోట్ల రూపాయలు క్షీణత నమోదుచేసింది. ఐటి రంగంలో నాలుగు ప్రధాన కంపెనీలు టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్‌మహీంద్ర కంపెనీలు కూడా ఎల్‌ఐసి క్షీణతకు కారణం అయ్యాయి. ఈ కంపెనీల షేర్లు పైపైకి వెళ్లడం ప్రభుత్వరంగంలోని ఎల్‌ఐసిపై ప్రభావం చూపించింది. వీటికితోడు స్టాక్ మార్కెట్లలో నెలకొన్న ఒడుదుడుకులు కూడా మరికొంత కారణం అయ్యాయి. ఎల్‌ఐసి మొత్తం 322 లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టింది. 16.10 లక్షల కోట్ల రూపాయలుగా ఉన్నాయి. అవికాస్తా 15.64 లక్షల కోట్లకు క్షీణించినట్లు మార్కెట్ నిపుణులు అంచనావేసారు. కొన్ని వారాల్లోనే 46 వేల కోట్ల తగ్గదల 0నమోదుచేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌నుంచి చూస్తే ఎల్‌ఐసి మార్కెట్ పోర్టుఫోలియో 52 వారాల కనిష్టంగా ఉంది. ఎల్‌ఐసి పోర్టుఫోలియో ఇప్పటికీ 1.94 లక్షల కోట్లుగా కొనసాగుతోంది. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కూడా ఇందుకు కొంతకారణం అయింది. జులైలో ఇప్పటి వరకూ విదేశీ ఇన్వెస్టర్లు 20,263 కోట్లు విత్‌డ్రాచేసారు. దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు 39,826 కోట్లవరకూ పెట్టుబడులుపెట్టారు.దీనివల్ల మార్కెట్లకు కొంత ఊరట లభించింది.

## ప్రైవేట్ బ్యాంకులపై ఆర్‌బిఐకి 'ఫాడా' ఫిర్యాదు

**ముంబై, జూలై 28:** వాహన కొనుగోలు దారులకు వడ్డీ రేట్ల కోతల ప్రయోజనాలను అందించడంలో ప్రైవేట్ బ్యాంకులు జాప్యం చేస్తున్నాయని ఆటో డీలర్ల సంఘం ఫాడా ఆర్‌బిఐకి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాకు లేఖ రాసింది. అందులో ఆటో-లోన్ పోర్ట్‌ఫోలియోలో ప్రైవేట్ బ్యాంకుల రెపో ఆధారిత వడ్డీ రేట్ల అమలును సమీక్షించాలని, ఆటో రుణగ్రహీలకు 100శాతం వడ్డీ రేటు ప్రయోజనాలను బదిలీ చేసేలా ఆదేశాలివ్వాలని పేర్కొంది. ఆర్థికవ్యవస్థకు పుష్ ఇచ్చేలా ఆర్‌బిఐ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా కీలక రేట్లలో కోత విధించింది. 'మీ నేతృత్వంలో ఎక్కువ సమయంలో వేగంగా రేట్ల తగ్గింపు అమలైంది. కానీ వాహన పరిశ్రమలో ఆ స్థాయి ప్రయోజనాలు



కనిపించడం లేదు. ప్రభుత్వ రంగ బ్యాంకులు వాహన కొనుగోలుదారులకు అనుగుణంగా వడ్డీ రేట్లు సవరించినప్పటికీ, ప్రైవేట్ బ్యాంకులు ఆ వైపుగా ఆలోచన కూడా చేయలేదు. అంతర్గత నిధుల వ్యయ అంచనాల సాకుతో వడ్డీ ప్రయోజనాలను బదిలీ చేయడంలో ఆలస్యం చేస్తున్నాయని ఫాడా వైస్-ప్రెసిడెంట్ సాయి గిరిధర్ లేఖలో పేర్కొన్నారు. ప్రైవేట్ బ్యాంకులు పాలసీ-రేటు మార్పులను అమలు చేసేలా, వడ్డీ ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# వాణిజ్యం

## పారిశ్రామిక ఉత్పత్తి సూచి 1.7% పెరుగుదల!

**న్యూఢిల్లీ, జూలై 28:** భారత్‌లోని ఎనిమిది కీలక రంగాల వృద్ధి జూన్‌నాటికి 1.7శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. వార్షిక పద్ధతిన బేరీజువేస్తే జూన్ నెలలో 1.7శాతం పెరిగిందని గడచిన మూడునెలలతో పోలిస్తే గణనీయంగా వృద్ధిని నమోదు చేస్తున్నట్లు తేలింది. మేనెలలో 1.2శాతంగా నమోదయిన పారిశ్రామిక ఉత్పత్తి సూచీ గతనెలలోనే 0.7శాతం అదనంగా వచ్చింది. గత ఏడాది జూన్‌లో ఐదుశాతంగా ఉంది. ఎనిమిది కీలక రంగాలు అయిన బొగ్గు, ముడిచమురు, సహజవాయువు, శుద్ధిచేసిన ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్‌రంగాల్లో సాధించిన వృద్ధితో దేశంలోని పారిశ్రామిక ఉత్పత్తికి ఈ ఎనిమిది రంగాల నుంచే 40శాతం నమోదయింది. అదే మే నెలలో 1.2శాతంగా అంచనా ఉంటే జూన్‌కు



మరింతగా పెరిగింది. మార్చి నెలలో మౌలిక వనరుల ఉత్పత్తి 4.5శాతంగా నమోదయింది. మౌలికవనరులపరంగా ముడిచమురు 1.2శాతంగా ఉంది. సహజవాయు ఉత్పత్తి జూన్‌లో పడిపోయింది. వార్షిక పద్ధతిలో చూస్తే 2.8శాతంగా ఉంది. మేనెలలో ఏకంగా 3.6శాతం క్షీణించింది. సిమెంట్ ఉత్పత్తి 9.2శాతంగా జూన్‌లో ఉంది. అదే మేనెలలో 9.7శాతం పెరిగింది. ఉక్కు ఉత్పత్తిపరంగా 9.3శాతం వార్షికపద్ధతిలో పెరిగింది. మే నెలలో 7.4శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. ఇక ఎరువుల ఉత్పత్తి 1.2శాతం క్షీణించింది. బొగ్గు ఉత్పత్తి కూడా వార్షిక పద్ధతిన బేరీజు వేస్తే 6.8శాతంగా ఉంది. గతనెలలో చూస్తే 2.8శాతం పెరిగింది. విద్యుత్ ఉత్పత్తి కూడా అంతంతమాత్రంగానే పెరిగింది. శుద్ధి చేసిన ఉత్పత్తుల తయారీ మాత్రం 3.4శాతం పెరిగింది. గతనెలలో కూడా 1.1శాతం వృద్ధిని నమోదు చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14